AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY

twitter aashithanews | akshithatelugudaily

మంగళవారం, సెప్టెంబర్ 02, 2025 | సంపుటి : 15 సంచిక : 295 | పేజీలు : 10+8, వెల: రూ.5.00 | Nalgonda, Ranga Reddy, Hyderabad, Khammam, Warangal, Mahabub Nagar, Karim Nagar, Amaravathi, Uttarandhra | చీఫ్ ఎడిటర్ : ఎం.దాస్

AKNR'S Technologies
Software Training with Placement
9493408587
# 109 1st Floor
Annapurna Block, Adithya Enclave, Ameerpet, Hyderabad.
Mulesoft | Python Fullstack
Power-Bi | SQL DBA
Service Now | SAP FI/CO
Devops/Aws/Azure



# మోడీ... ఆప్త మిత్రుడు

**భారత్, రష్యాలది బలమైన స్నేహం: ప్రధాని మోడీ**

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి : ఎప్పుడు కష్టకాలం ఎదురైనా భారత్,రష్యాలు పరస్పర స్నేహంతో ముందుకు సాగాయని ప్రధాని మోదీ పేర్కొన్నారు. తమబంధం ఇరుదేశాల ప్రజలకే కాకుండా.. ప్రపంచ శాంతి, స్థిరత్వం, సుసంపన్నతకు చాలా అవసరమన్నారు. ఇరుదేశాల మధ్య తరచూ జరుగుతున్న ఉన్నతస్థాయి భేటీలు తమ మధ్య ఉన్న ప్రత్యేక బంధాన్ని తెలియ జేస్తున్నాయన్నారు. భారత్–రష్యా సంబంధాలు కొన్ని సూత్రాల ఆధారంగా బలంగా ఉన్నాయని అభివర్ణించారు. బహుముఖ సహకారంతో తాము ముందుకు వెళు తున్నట్లు పేర్కొన్నారు. తమ బంధం రాజకీయాలకు అతీతంగా చాలా విశ్వాసపూర్వకమైందని ప్రధాని మిగతా 2లో..

# ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు



**పాట్నాలో ఓటర్ అధికార్ యాత్ర ముగింపు**

**మోడీపై మళ్ళీ రాహుల్ విమర్శలు**

పాట్నా, అక్షిత ప్రతినిధి : ఓట్ల చోరీ విషయంలో ఇటీవల అణు బాంబు పేల్చామని.. త్వరలోనే మరింత శక్తిమంతమైన హైడ్రోజన్ బాంబు పేలుస్తామని కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీ వ్యాఖ్యానించారు. దీని తర్వాత ప్రధాని మోదీ గడ్డు పరిస్థితులు ఎదుర్కొంటారన్నారు. 'ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా పాట్నాలో నిర్వహించిన కార్యక్రమంలో రాహుల్ ఈ మేరకు మిగతా 2లో..

# రాజ్యాంగ రక్షణకే బరిలోకి సుదర్శన్ రెడ్డి

**తెలుగువాడిగా చాన్స్**

**తెలుగువాడిగా జస్టిస్ సుదర్శన్ రెడ్డిని బలపర్చాలి**

**ఆత్మప్రబోధానుసారం ఓటేయండి**

**చంద్రబాబు, జగన్, పవన్‌లకు సీఎం రేవంత్ పిలుపు**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని పార్టీలు, రాజకీయాలకు అతీతంగా ప్రకటించామని తెలంగాణ సీఎం రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఆలోచనను ఆయన గౌరవించారని చెప్పారు. హైదరాబాద్‌లో జస్టిస్ సుదర్శన్‌రెడ్డితో కలిసి సీఎం మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా రేవంత్‌రెడ్డి మాట్లాడుతూ... ఇప్పుడు ఉపరాష్ట్రపతి ఎన్నికకు అంత్యంత ప్రాధాన్యత ఉంది. రాజ్యాంగాన్ని మార్చి రిజర్వేషన్‌ల్లు రద్దు చేయాలనే ఎజెండాతో ఎన్డీయే అభ్యర్థిని పెట్టింది. రాజ్యాంగాన్ని పరిరక్షించి ప్రజాస్వామ్యాన్ని మిగతా 2లో..



# మహిళల ప్రగతిలో తెలంగాణ రోల్ మోడల్

**మహిళా సంఘాలకే చేప పిల్లల పెంపకం బాధ్యతలు**

**మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ**

**డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : మహిళల ఆర్థిక, సామాజిక అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణను రోల్ మోడల్‌గా నిలిపేందుకు ప్రజా ప్రభుత్వం కృషి చేస్తుందని డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క మల్లు అన్నారు. సోమవారం ప్రజాభవన్ లో మహిళలకు సంచార చేపల విక్రయ వాహనాల పంపిణీ మిగతా 2లో..

# బీజేపీ కోర్టులో కాళేశ్వరం

**నిగ్గు తేల్చాల్సిన బాధ్యత బిజెపిదే**

**పీసీసీ చీఫ్, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్**

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి బీజేపీ కోర్టుకు చేరింది. నిగ్గు తేల్చాల్సిన బాధ్యత బీజేపీదేనని టీపీసీసీ అధ్యక్షుడు, ఎమ్మెల్సీ మహేశ్‌కుమార్ గౌడ్ అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అవినీతి జరిగిన మాట వాస్తవమన్నారు. తెలంగాణలో 90 శాతానికి పైగా ప్రజలు దీన్ని నమ్మినందుకే మిగతా 2లో..



# అప్రమత్తత అవసరం

**ఎగువన వర్షాలతో భారీగా వరద**

**అప్రమత్తంగా ఉండాలి**

02



# నాలుగేళ్ల స్థానికత

**9 నుంచి 12 తరగతులు చదివితేనే లోకల్**

**స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పు**



న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి : స్థానికత అంశంపై సుప్రీంకోర్టు సంచలన తీర్పునిచ్చింది. తెలంగాణలో వైద్య విద్య చదవాలనుకునే విద్యార్థులకు నాలుగేళ్ల స్థానికత తప్పనిసరి అని సుప్రీంకోర్టు తీర్పు ఇచ్చింది. ఇదే అంశంపై రాష్ట్ర ప్రభుత్వం విడుదల చేసిన జీవోను సమర్థించింది. గతంలో తెలంగాణ హైకోర్టు మిగతా 2లో..

# బిసి బిల్లుకు మండలి గ్రీన్ సిగ్నల్

**రాహుల్‌కు సీబీఐ వద్దు.. రేవంత్‌కు సీబీఐ ముద్దు**

**అంటూ నినాదాలు**

**బిఆర్ఎస్ సభ్యుల నిరసనల మధ్య ముగిసిన మండలి**

02




# ఆ ఇద్దరితోనే కేసీఆర్‌కు మచ్చ

**గోతులు తవ్వేది ఆ ఇద్దరే**

**అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు**

**కడిగిన ముత్యం... కేసీఆర్**

**హరీష్ రావు, సంతోష్‌లపై కవిత సంచలన వ్యాఖ్యలు**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి అంతా ఆ ఇద్దరిదేనని తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కవిత సంచలన వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ పక్కనున్న కొందరు చేసిన పని వల్లే ఆయనకు చెడ్డపేరు వచ్చిందని ఆవేదన వ్యక్తంచేశారు. కేసిఆర్‌ను బద్నాం చేసే పనిలో హరీష్ రావు, సంతోష్‌ల పాత్ర ఉందని, వారి వెనుక సీఎం రేవంత్ రెడ్డి ప్రోద్బలం ఉందని ఘాటు వ్యాఖ్యలు చేశారు. అందులో ఐదేళ్లపాటు ఇరిగేషన్ శాఖ మంత్రిగా ఉన్న హరీశ్‌రావు పాత్ర లేదా అని సూటిగా ప్రశ్నించారు. మాజీ ఎంపీ సంతోష్, హరీశ్‌రావు వల్లే కేసీఆర్‌కు చెడ్డపేరు వచ్చిందన్నారు.హైదరాబాద్‌లో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో కవిత మాట్లాడారు. కాళేశ్వరంలో చిన్నభాగం కుంగితే మొత్తం ప్రాజెక్టు పోయినట్లు రాద్ధాంతం చేస్తున్నారని మండిపడ్డారు. కేసీఆర్ మిగతా 2లో..

# అఫ్ఘానిస్థాన్‌లో భారీ భూకంపం

**622 మంది మృత్యువాత**

**మరో 1500 మంది క్షతగాత్రులు**

02



# కాళేశ్వరం అవినీతికి బిఆర్ఎస్‌దే బాధ్యత

**సిబిఐ విచారణకు బిజెపి ముందు నుంచే డిమాండ్**

**ఆలస్యంగా అయినా స్పందించిన సర్కార్**

**కేంద్రమంత్రి బండి సంజయ్**

**22 నెలల పాటు నిర్లక్ష్యం చేశారన్న లక్ష్మణ్**



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి : కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతికి బిఆర్ఎస్ బాధ్యత వహించాలని బిజెపి నేత, కేంద్రమంత్రి బండి సంజయ్ తెలిపారు. కాళేశ్వరంపై బిజెపి వైఖరే నిజమని మరోసారి రుజువైందని అన్నారు. బండి సంజయ్ మీడియాతో మాట్లాడుతూ.. కాళేశ్వరం అవినీతిపై బిజెపి సిబిఐ విచారణను కోరిందని, కాంగ్రెస్ మాత్రం మిగతా 2లో..

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY



## రాజ్యాంగ రక్షణకే బరిలోకి సుదర్శన్ రెడ్డి

(మొదటిపేజీ తరువాయి)

కాపాడాలనే ఉద్దేశంతో ఇండియా కూటమి జస్టిస్ సుదర్శన్‌రెడ్డిని బరిలోకి దింపింది. ఎన్నికలు, రాజకీయాలు, వివాదాలపై ఎప్పుడ్కెనా మాట్లాడుకోవచ్చు. కానీ.. తెలుగువాడికి ఇప్పుడొక అవకాశం వచ్చింది. ఏపీ సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మాజీ సీఎంలు కేసీఆర్, జగన్, ఎంఐఎం అధ్యక్షుడు అక్బరుద్దీన్ ఒవైసీలకు విజ్ఞప్తి చేస్తున్నా. రాజకీయంగా ఉన్న భిన్నాభిప్రాయాలను పక్కనపెట్టి సుదర్శన్‌రెడ్డికి మద్దతు ఇవ్వాలని రేవంత్‌రెడ్డి అన్నారు. ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి అభ్యర్థి తెలంగాణ బిడ్డ జస్టిస్ సుదర్శన్ రెడ్డికి పార్టీలకతీతంగా ఓటే య్యాలన్నారు. తాజ్ కృష్ణ హోటల్ లో జస్టిస్ సుదర్శన్ రెడ్డి, సీఎం రేవంత్, పీసీసీ చీఫ్ మహేశ్ కుమార్ గౌడ్, మంత్రి వివేక్ ,తుమ్మల, పలువురు ఎమ్మెల్యేలు, ఎంపీ గడ్డం వంశీతో పాటు పలువురు ఎంపీలు హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడిన రేవంత్... సుదర్శన్ రెడ్డి పోటీతో ఎన్డీయే కూటమిలో భయం మొదల్కెందన్నారు. రాజ్యాంగ రక్షణ కోసమే ఇండియా కూటమి ఉపరాష్ట్రపతి ఎన్నికల్లో పోటీచేస్తుందని చెప్పారు. రాజ్యాంగాన్ని మార్చడం కోసం..రద్దు కోసం ఎన్డీయే పోటీ చేస్తుందని విమర్శించారు. పీవీ, జ్కెపాల్ రెడ్డి జాతీయ రాజకీయాల్లో కీలకపాత్ర పోషించారని అన్నారు రేవంత్.. సుదర్శన్ రెడ్డి రాజ్యాంగ స్ఫూర్తితో పనిచేశారని చెప్పారు. చంద్రబాబు, కేసీఆర్, జగన్ ,పవన్, అసద్ ఆత్మ ప్రభోదానుసారం ఓటెయ్యాలన్నారు. రాజకీయాలను పక్కన పెట్టి..అందరం ఏకతాటిపై వచ్చి తెలుగు బిడ్డను గెలిపించాలని విజ్ఞప్తి చేశారు. సుదర్శన్ రెడ్డి గెలుపు దేశ రాజకీయాల్లో మలుపు తిప్పుతుందన్నారు. ఓట్ల చోరీకి వ్యతిరేకంగా, రాజ్యాంగ రక్షణ కోసమే సుదర్శన్ రెడ్డిని నిలబెట్టామన్నారు. రాజ్యాంగాన్ని కాపాడుకుంటేనే దేశాన్ని కాపాడుకోగలమని చెప్పారు.

## నాలుగేళ్ల స్థానికత

(మొదటిపేజీ తరువాయి)

సింగిల్ జడ్జి, డివిజన్ బెంచ్ ఇచ్చిన ఉత్తర్వులు పక్కన పెడుతూ సీజేఐ జస్టిస్ బీఆర్ గవాయ్ నేతృత్వంలోని సుప్రీంకోర్టు ధర్మాసనం తీర్పు వెలువరించింది. 9వ తరగతి నుంచి 12వ తరగతి వరకు తెలంగాణలో చదవాల్సిందేనన్న నిబంధనను అత్యున్నత న్యాయస్థానం సమర్థించింది. తెలంగాణలో వరుసగా 9 ,10, 11,12 తరగతులు చదివితేనే లోకల్ అంటూ స్పష్టం చేసింది. అయితే ఈ రూల్స్ లో ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఉంటుందనే షరతు పెట్టింది సుప్రీం కోర్ట్. లోకల్ రిజర్వేషన్ అంశంపై తెలంగాణకు ఊరట కలిగించేలా సుప్రీంకోర్టు కీలక తీర్పునిచ్చింది. వరుసగా నాలుగేళ్లు అంటే 9వ, 10వ, 11వ, 12వ తరగతులు తెలంగాణలో చదివితేనే స్థానికుడిగా పరిగణించాలని స్పష్టం చేసింది. అయితే, ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రం మినహాయింపు ఇచ్చింది. స్థానికత అంశంలో రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ నెంబర్ 33కి అత్యున్నత న్యాయస్థానం పూర్తి స్థాయి మద్దతు తెలిపింది. తెలంగాణలో స్థానిక రిజర్వేషన్ల అంశం ఎప్పటి నుంచో వివాదాస్పదంగా కొనసాగుతోంది. రాష్ట్ర ప్రభుత్వం జారీ చేసిన జీఓ 33 ప్రకారం ఇంటర్మీడియట్‌కు ముందు వరుసగా నాలుగేళ్లు చదివిన విద్యార్థులనే స్థానికులుగా పరిగణించాలని స్పష్టం చేసింది. కానీ, కొందరు విద్యార్థులు దీన్ని సవాల్ చేస్తూ కోర్టును ఆశ్రయించారు. ఈ కేసులో హైకోర్టు ఇచ్చిన ఆదేశాలను రద్దు చేస్తూ సుప్రీంకోర్టు సంచలన తీర్పు వెలువరించింది. ప్రతి రాష్ట్రం తన స్థానిక రిజర్వేషన్ల కోసం తగిన నిబంధనలు రూపొందించుకునే అధికారం ఉందని సుప్రీంకోర్టులో తెలంగాణ రాష్ట్రం వాదనలు వినిపించింది. అయితే రాష్ట్ర విభజన తర్వాత తమ పిల్లలు మరో రాష్ట్రంలో చదవాల్సి వచ్చిందని అభ్యర్థుల తరపున వాదనలు వినిపించారు పిటిషనర్లు. అయితే ఇప్పటికే రాష్ట్రంలో లోకల్ కోటా పై జీవో 33 ను అమలు చేస్తున్నామని తెలంగాణ ప్రభుత్వం సుప్రీం కోర్టుకు విన్నవించింది. అయితే ప్రభుత్వ ఉద్యోగులు తప్పని పరిస్థితుల్లో ఇతర రాష్ట్రాల్లో పని చేస్తున్నారని..దాంతో వాళ్ళ పిల్లలకు జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామని ప్రభుత్వం కోర్టుకు చెప్పింది. రాష్ట్ర ప్రభుత్వం చెప్పిన అంశాలను పరిగణలోకి తీసుకున్న సుప్రీం కోర్ట్ చీఫ్ జస్టిస్ బిఆర్ గవాయ్ ధర్మాసనం తీర్పు వెల్లడిరచింది. అయితే గతేడాది హైకోర్ట్ ఇచ్చిన తాత్కాలిక మినహాయింపుతో స్థానిక కోటా కింద ప్రయోజనం పొందిన విద్యార్థులు తమ ప్రయోజనాలను కొనసాగించవచ్చని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. ఇకపై ఎంబీబీఎస్, బీడీఎస్ యూజీ కోర్సులలో జీవో 33 ప్రకారమే స్థానిక కోటా రిజర్వేషన్లు అమలుకానున్నాయి. అయితే ప్రభుత్వ ఉద్యోగుల పిల్లలకు మాత్రమే జీవో 33 నుంచి మినహాయింపు ఇస్తామనడంపై ప్రైవేటు ఉద్యోగులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. తాము కూడా తప్పని పరిస్థితుల్లోనే రాష్ట్రాన్ని వదిలి ఇతర రాష్ట్రాల్లో ఉద్యోగాలు చేయాల్సి వస్తుందని తమ పిల్లల భవిష్యత్ గురించి ప్రభుత్వము కోర్టులు ఆలోచించాలని వేడుకుంటున్నారు.

## కాళేశ్వరం అవినీతికి బిఆర్‌ఎస్‌దే బాధ్యత

(మొదటిపేజీ తరువాయి)

బిఆర్‌ఎస్ ను కాపాడుతూ ఆలస్యం చేసిందని విమర్శించారు. నిజానికి తలవంచి సిబిఐకి ఫోన్ ట్యాపింగ్ కేసు అప్పగింతకు అంగీకరించారని, తెలంగాణ ప్రభుత్వం వెంటనే సిబిఐకి లేఖ ఇవ్వాలని బండి సూచించారు. గతంలో ఒఆర్‌ఆర్ టోల్ టెండర్లపై కాంగ్రెస్ సిట్ ను ప్రకటించిందని, అది నేటికి ఆచరణ రూపంలోకి రాలేదని మండిపడ్డారు. ఫోన్ ట్యాపింగ్ వ్యవహారం డ్కెలీ సీరియల్ లా కొనసాగుతోందని బండి సంజయ్ ఎద్దేవా చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై బీజేపీ వైఖరే నిజమని మరోసారి రుజువైందని కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్ ఉద్ఘాటించారు. కాళేశ్వరం అవినీతికి బీఆర్‌ఎస్ పూర్తి బాధ్యత వహించాలని కోరారు. కాళేశ్వరం అవినీతికి ముమ్మాటికీ బీఆర్‌ఎస్ కారణమని ఆరోపించారు. కాళేశ్వరం అవినీతిపై బీజేపీ సీబీఐ విచారణను తొలిసారిగా కోరిందని గుర్తుచేశారు బండి సంజయ్ కుమార్. కాంగ్రెస్ మాత్రం బీఆర్‌ఎస్‌ను కాపాడుతూ ఆలస్యం చేసిందని ఆరోపించారు. తెలంగాణ ప్రభుత్వం వెంటనే సీబీఐకి లేఖ ఇవ్వాలని డిమాండ్ చేశారు. కాళేశ్వరం ప్రాజెక్టుపై 22 నెలలు రేవంత్‌రెడ్డి సర్కార్ నిర్లక్ష్యం చేసిందని.. తీరా ఇప్పుడు సీబీఐకి ఇచ్చారని బీజేపీ ఎంపీ లక్ష్మణ్ విమర్శించారు. కాళేశ్వరం కేసు సీబీఐకి ఇవ్వాలని మొదటి నుంచి బీజేపీ డిమాండ్ చేస్తోందని తెలిపారు. హైదరాబాద్‌లోని బీజేపీ కార్యాలయంలో మీడియాతో ఎంపీ లక్ష్మణ్ మాట్లాడారు. కాంగ్రెస్ ప్రభుత్వం పూర్తి ఆధారాలతో సీబీఐకి సహకరించాలని సూచించారు. తెలంగాణ ప్రజల ధనాన్ని బీఆర్‌ఎస్ నేతలు మెక్కినదంతా కక్కించాలని హెచ్చరించారు. మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ కాళేశ్వరం అవినీతిలో లేరనే విషయాన్ని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. రాజ్యాంగబద్ధ సంస్థలపై గౌరవం లేకుండా ఏఐసీసీ అగ్రనేత రాహుల్ గాంధీ మాట్లాడతారని ధ్వజమెత్తారు. ఎన్నికల కమీషన్‌పై రాహుల్‌గాంధీ వ్యాఖ్యలు సరికాదని ఎంపీ లక్ష్మణ్ పేర్కొన్నారు. కేసీఆర్‌తో రేవంత్ కుమ్మక్కు వలనే సీబీఐ విచారణను ఆలస్యం చేశారని ఆరోపించారు. విధిలేని పరిస్థితుల్లోనే రేవంత్ రెడ్డి.. కాళేశ్వరాన్ని సీబీఐకు అప్పగించారని చెప్పుకొచ్చారు. 22 నెలలు ఎందుకు ఆలస్యం చేశారో ? రేవంత్ రెడ్డి సమాధానం చెప్పాలని నిలదీశారు. సీబీఐ విచారణపై మాజీ సీఎం కేసీఆర్ ఎందుకు స్పందించటం లేదు? అని ప్రశ్నించారు. గుమ్మడికాయల దొంగ అంటే.. కేటీఆర్ భుజాలు తడుముకుంటున్నారని ఎద్దేవా చేశారు. మాజీ మంత్రి కేటీఆర్‌కు అహం తగ్గలేదని.. ప్రజలు ఓడించినా బుద్ధి రావటం లేదని విమర్శించారు. కాళేశ్వరం అవినీతిపై అన్ని ఆధారాలున్నాయని పీసీసీ హోదాలో రేవంత్ అన్నారని గుర్తుచేశారు. అన్ని ఆధారాలను రేవంత్ రెడ్డి సీబీఐకు ఇవ్వాలని సూచించారు. తెలంగాణ సంపను దోచుకున్న వారిని ఖచ్చితంగా శిక్షించాలని హెచ్చరించారు. బీసీలకు 42శాతం రిజర్వేషన్లపై మాట్లాడే అర్హత కాంగ్రెస్, బీఆర్‌ఎస్‌కు లేదని తెలిపారు.

## ఆ ఇద్దరితోనే కేసీఆర్‌కు మచ్చ

(మొదటిపేజీ తరువాయి)

జనం కోసం పని చేస్తే.. వాళ్లు ఆస్తుల పెంపుకోసం పని చేశారు. హరీశ్‌రావు, సంతోష్ నాపై ఎన్నో సార్లు కుట్రలు చేశారు. అయినా నేను నోరు మెదపలేదు. ఈ రోజు కేసీఆర్ బిడ్డగా నేను ఎంతో బాధపడుతున్నా. హరీశ్‌రావు, సంతోష్ వెనుక రేవంత్‌రెడ్డి ఉన్నారు. వారి మధ్య లోపాయకారి ఒప్పందం కుదిరింది. హరీశ్‌రావు, సంతోష్‌ను రేవంత్ రెడ్డి ఏవిరీ అనరు. నా తండ్రిపైనే బాణం వేస్తారు. కేసీఆర్ మీద సీబీఐ దర్యాప్తు వేశాక పార్టీ ఉంటే ఏంటి? లేకపోతే ఏంటి? ఇది నా తండ్రి పరువునకు సంబంధించింది. నా లేఖ బయటకు వచ్చినా నేను ఎవరి పేర్లు బయటపెట్టలేదు. రేవంత్‌రెడ్డి ప్రీ ప్లాన్డ్‌గా సీబీఐ దర్యాప్తుకు ఆదేశించారని అన్నారు. కేసీఆర్ హిమాలయ పర్వతం లాంటి వారు. ఆయనకు అవినీతి మరక అంటితే బాధగా ఉంది. నాకు పెళ్లి చేసేందుకు కూడా మా నాన్న ఆర్థిక ఇబ్బంది పడ్డారు. దేవుడి లాంటి నా తండ్రిపై సీబీఐ దర్యాప్తుకు ఆదేశిస్తే నాకు బాధగా ఉండదా? కేసీఆర్‌ని నిన్న అన్ని మాటలు అంటుంటే, ఒక్కరు కూడా నోరు విప్పకపోవడం ఏంటి? రేవంత్.. మీకు దమ్ముంటే.. లోపాయకారీ ఒప్పందం లేకపోతే నేను పేర్లు కూడా చెప్పా.. చర్యలు తీసుకోండని సవాల్ చేశారు. ఆ ఇద్దరు, ముగ్గురు నేతలే కేసీఆర్‌పై కుట్రలకు పాల్పడుతున్నారని అన్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో హరీష్‌రావు, సంతోష్‌ది కీలకపాత్ర అని వెల్లడించారు. వీరిద్దరి వెనక సీఎం రేవంత్ రెడ్డి ఉన్నారని.. వారిని కాపాడుతున్నారని ఆరోపించారు. నేనిప్పుడు మాట్లాడితే నా వెనుక ఎవరో ఉన్నారంటారని.. కానీ, అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని తీవ్ర వ్యాఖ్యలు చేశారు. సోషల్ మీడియాలో నాపై తప్పుడు ప్రచారాలు చేస్తున్నారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవకతవకలకు బాధ్యుణ్ణి చేస్తూ రేవంత్ ప్రభుత్వం మా నాన్నపై సీబీఐ విచారణ వేసింది. నా కడుపు మండిపోతోంది. మా నాన్నకు డబ్బు, తిండిపై ఏనాడూ యావ లేదు. మా నాన్న పరువు పోతే మాకు బాధ.. వాళ్లకు ఏం లేదు. కాళేశ్వరం అవినీతిలో హరీష్‌రావుది మేజర్ పాత్ర. అందుకే హరీష్‌రావును ఇరిగేషన్ మంత్రిగా తొలగించారు. హరీష్‌రావు, సంతోష్‌రావు వల్లే కేసీఆర్‌కు ఈ పరిస్థితి దాపురించింది. కేసీఆర్‌ను అడ్డుపెట్టుకుని హరీష్, సంతోష్ భారీగా ఆస్తులు కూడబెట్టారు. హరీష్‌రావు, సంతోష్‌రావుకు డబ్బు మాత్రమే కావాలి. అవినీతి అనకొండల మధ్య కేసీఆర్ బలిపశువు అవుతున్నారని విరీడియాతో మాట్లాడుతూ ఎమ్మెల్సీ కవిత కంటతడి పెట్టుకున్నారు.

# అప్రమత్తత అవసరం

### ఎగువన వర్షాలతో భారీగా వరద

### అప్రమత్తంగా ఉండాలి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ రాష్ట్రవ్యాప్తంగా ఎడతెరపి లేకుండా భారీ వర్షాలు కురుస్తున్న నేపథ్యంలో సిఎం రేంవత్ రెడ్డి మరోమారు అధికారులను అప్రమత్తం చేశారు. బంగాళాఖాతంలో మరో అల్పపీడనం ఏర్పడే ఛాన్స్ ఉందన్న నేపథ్యంలో అప్రమత్తం చేశారు. అలాగే ఎగువ ప్రాంతాల నుంచి వస్తున్న భారీ వరద నీటితో నదులు ఉప్పొంగి ప్రవహిస్తున్నాయి. ఈ నేపథ్యంలో రాష్ట్రంలో వర్షాలు, వరదల నష్టంపై ఉన్నతాధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సోమవారం హైదరాబాద్‌లో సవిరీక్షించారు. వర్షాల కారణంగా 1,052 చోట్ల 1,023 కిలోవిరీటర్ల మేర రహదారులు దెబ్బతిన్నాయని సీఎం దృష్టికి ఉన్నతాధికారులు తీసుకువెళ్లారు. దీనిపై సమగ్ర నివేదిక అందజేయాలని వారిని ఆదేశించారు. అలాగే గతేడాది భారీ వర్షాలకు జరిగిన నష్టానికి సంబంధించి కేంద్రం నుంచి నిధులు రాక పోవడంపై సీఎం ఆరా తీశారు. ఈ అంశాన్ని వెంటనే కేంద్ర ప్రభుత్వ దృష్టికి తీసుకు వెళ్లాలని ఉన్నతాధికారులకు ఆయన సూచించారు. ఇక భారీ వర్షాల



సమయంలో చెరువులకు నష్టం జరగకుండా చర్యలు తీసుకోవాలన్నారు. రాష్ట్రంలోని చెరువుల పరిస్థితిపై సమగ్ర అధ్యయనం చేయాలని చెప్పారు. ఇప్పటి వరకు విపత్తు నిర్వహణ నిధుల కింద చేపట్టిన పనుల వివరాలతో కూడిన నివేదిక సమర్పించాలని జిల్లా కలెక్టర్లను ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి ఆదేశించారు. వర్షాలు, వరదల కారణంగా జరిగిన పంట నష్టం అంచనా వేసి తక్షణమే నివేదిక సైతం అందజేయాలని సూచించారు. గత ఏడాది ఏర్పాటు- చేసిన ఎస్డీఆర్‌ఎఫ్.. వరదల సమయంలో బాగా పని చేసిందని సీఎం రేవంత్ రెడ్డి గుర్తు చేసుకున్నారు. ఆ క్రమంలో ఎన్డీఆర్‌ఎఫ్‌తో పని లేకుండా ఎస్డీఆర్‌ఎఫ్ సిబ్బందిలో న్కెపుణ్యాలు పెంచాల్సిన ఆవశ్యకతను ఈ సందర్భంగా ఉన్నతాధి కారులకు సీఎం వివరించారు. హెచ్‌ఎండీఏ పరిదిలో చెరువులను వెంటనే నోటిఫై జరగాలని ఆదేశించారు. అయితే వరదల్లో చనిపోయిన వారి కుటుంబాలకు రూ. 5 లక్షల పరిహారం అందజేయాలని అధికారులకు సూచించారు. అలాగే చనిపోయిన జంతువులకు సైతం పరిహారం ఇవ్వాలని ఆదేశించారు. క్షేత్ర స్థాయిలో పర్యటించాల్సిందేనని ఈ సందర్భంగా కలెక్టర్లకు స్పష్టం చేశారు. కింద స్థాయి అధికారులు కూడా నిరంతరం అప్రమత్తంగా ఉండాలని సూచించారు. కలెక్టర్లు, ఎస్పీలు జిల్లాలోనే ఉండి నిరంతరం అప్రమత్తంగా ఉండి.. పరిస్థితులను పర్యవేక్షించాలని ఆదేశించారు. మరికొన్ని రోజులు వర్షాలు పడే అవకాశం ఉందన్నారు. డిజాస్టర్ మేనేజ్‌మెంట్‌పై సమగ్ర నివేదిక తయారు చేసి కేంద్రానికి అందజేయాల్సి ఉందని అధికారులకు తెలిపారు.

# మహిళల ప్రగతిలో తెలంగాణ రోల్ మోడల్

(మొదటిపేజీ తరువాయి)

కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా హాజరై ప్రసంగించారు. మహిళల అభివృద్ధి కోసం చేపట్టిన కార్యక్రమాలను చూసేందుకు దేశంలోని అన్ని రాష్ట్రాల వారు తెలంగాణ రాష్ట్రానికి వచ్చే పరిస్థితిని రాష్ట్రంలో ఏర్పాటు చేస్తున్నామని తెలిపారు. రాష్ట్రంలోని 46 వేల చెరువులు చేప పిల్లల పెంపకానికి 122 కోట్లు విడుదల చేశామని డిప్యూటీ సీఎం తెలిపారు. రాబోయే రోజుల్లో రాష్ట్రంలో చేప, రొయ్య పిల్లల పెంపకం బాధ్యతలను స్వయం సహాయక సంఘాల మహిళలకు అప్పగిస్తామని ప్రభుత్వం ఆ మేరకు కార్యాచరణ రూపొందిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. మహిళలను పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు వారి తో సోలార్ పవర్ ప్లాంట్ లు ఏర్పాటు చేయించి ప్రభుత్వమే వారి నుంచి విద్యుత్ కొనుగోలు చేసి ఆదాయం సమకూర్చే కార్యక్రమం చేపట్టిందని తెలిపారు. హైదరాబాద్ మహానగరంలో మహిళల చేత పెద్ద ఎత్తున వ్యాపారం చేయించే ఆలోచనలో ప్రభుత్వం ఉందని తెలిపారు. ఐదు సంవత్సరాల కాలంలో రాష్ట్రంలో కోటి మంది మహిళలను కోటీశ్వరులుగా తీర్చిదిద్దేందుకు మహిళా సంఘాలకు వడ్డీ లేని రుణాలు అందజేస్తున్నామని తెలిపారు. ప్రతి సంవత్సరం 20 వేల కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేయాలని ఇందిరమ్మ ప్రభుత్వం నిర్ణయించి మొదటి సంవత్సరంలో అందరి అంచనాలను తలకిందులు చేస్తూ 21,600 కోట్లు వడ్డీ లేని రుణాలు పంపిణీ చేసినట్టు తెలిపారు. హైటెక్ సిటీ పక్కన శిల్పారామం వద్ద విలువైన స్థలాన్ని రాష్ట్ర ప్రభుత్వం మహిళా సంఘాలకు ఇచ్చి ఆర్థికంగా వారిని ప్రోత్సహిస్తుందని డిప్యూటీ సీఎం తెలిపారు. అన్ని జిల్లాల్లో డ్వాక్రా బజార్లో ఏర్పాటు ఆలోచనలో రాష్ట్ర ప్రభుత్వం ఉందని తెలిపారు.

రాష్ట్ర మహిళలు ఆర్థికంగా నిలదొక్కుకొని ప్రపంచంతో పోటీ పడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం సంక్షేమ పథకాల రూపంలో ఇచ్చే ప్రతి రూపాయి రాష్ట్ర జిడిపి పెరుగుదలకు దోహదపడుతుందన్న నమ్మకంతో ఉన్నామని తెలిపారు. గత పది సంవత్సరాలు పరిపాలించిన వారు స్వయం సహాయ సంఘాల సభ్యులను గాలికి వదిలేశారు ప్రజా ప్రభుత్వం రాగానే వారిని ఆర్థికంగా నిలబెట్టేందుకు పెద్ద ఎత్తున సంక్షేమ కార్యక్రమాలు చేపట్టినట్టు తెలిపారు. బలమైన కుటుంబ వ్యవస్థ కేవలం మహిళల ద్వారానే సాధ్యమవుతుంది అన్నారు.

కార్యక్రమంలో క్రీడలు పశు సంవర్ధక శాఖ మంత్రి వాకిటి శ్రీహరి, ఫిషరీస్ కార్పొరేషన్ చైర్మన్ మెట్టు సాయికుమార్, సీఈఓ దివ్య తదితరులు పాల్గొన్నారు.

# బిసి బిల్లుకు మండలి గ్రీన్ సిగ్నల్

### రాహుల్ కు సీబీఐ వద్దు

### రేవంత్‌కు సీబీఐ ముద్దు

### అంటూ నినాదాలు

### బిఆర్‌ఎస్ సభ్యుల నిరసనల మధ్య ముగిసిన మండలి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :** తెలంగాణ శాసనమండలిలో సోమవారం బీఆర్‌ఎస్ సభ్యుల గందరగోళం నడుమ నాలుగు బిల్లులను మండలి ఆమోదించింది. ఆ తర్వాత నిరవధికంగా వాయిదా పడింది. మొదటగా బీసీ బిల్లుపై చర్చించి ఆమోదం తెలిపింది. ఆ తర్వాత పంచాయతీరాజ్ చట్టసవరణ, పురపాలక సంఘాల చట్టసవరణ, అల్లోపతిక్ ప్రైవేటు వైద్య సంరక్షణ సంస్థల చట్టం రద్దు బిల్లులకు శాసనమండలి ఆమోదం తెలిపింది. బీఆర్‌ఎస్ సభ్యుల నిరసనల మధ్యనే మండలిలో నాలుగు బిల్లులు ఆమోదం పొందాయి. అసెంబ్లీలో కాళేశ్వరం ప్రాజెక్టు విచారణను సీబీఐకి అప్పగిస్తూ అసెంబ్లీ నిర్ణయం తీసుకుంది. ఈ నిర్ణయాన్ని వ్యతిరేకిస్తూ శాసన మండలిలో బీఆర్‌ఎస్ సభ్యులు గందరగోళం సృష్టించారు. చ్కెర్మన్ పోడియం దగ్గర బీఆర్‌ఎస్ సభ్యులు ఆందోళన చేపట్టారు. దీంతో శాసనమండలిలో కొంత

గందరగోళ వాతావరణం నెలకొంది. కాళేశ్వరం కమీషన్ నివేదిక పేపర్లు చింపి మండలి చ్కెర్మన్‌పై బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలు విసిరారు. కాంగ్రెస్ ప్రభుత్వానికి వ్యతిరేకంగా బీఆర్‌ఎస్ సభ్యులు నినాదాలు చేశారు. ఏఐసీసీ అగ్రనేత రాహుల్‌గాంధీకి సీబీఐ వద్దు.. రేవంత్‌కు సీబీఐ ముద్దు అంటూ నినాదాలు చేశారు. ఈ క్రమంలో శాసనమండలి చ్కెర్మన్ గుత్తా సుఖేందర్‌రెడ్డి.. బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీలపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోడియం వద్ద నిరసన వ్యక్తం చేయొద్దని.. వారికి కేటాయించిన స్థానాల్లోనే నిరసన వ్యక్తం చేయాలని గుత్తా సుఖేందర్‌రెడ్డి సూచించారు. అయితే బీఆర్‌ఎస్ ఎమ్మెల్సీల నిరసనలతో శాసనమండలి నిరవధికంగా వాయిదా పడిరది. శాసనమండలిలో ఆందోళన చేస్తున్న బీఆర్‌ఎస్ సభ్యులపై మంత్రి సీతక్క తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. జ్కె తెలంగాణ నినాదాలు చేసే అర్హత బీఆర్‌ఎస్‌కు లేదని ధ్వజమెత్తారు. తెలంగాణ రాష్ట్ర సమితిని భారతీయ రాష్ట్ర సమితిగా మార్చినప్పుడే తెలంగాణతో టీఆర్‌ఎస్ బంధం తెగిపోయిందని చెప్పుకొచ్చారు. తెలంగాణ ప్రజలను అడుగడుగునా మోసం చేసిన టీఆర్‌ఎస్‌కు తెలంగాణ మాట పలికే అర్హత కోల్పోయిందని మంత్రి సీతక్క ఫైర్ అయ్యారు.

# ఓట్ చోరీపై హైడ్రోజన్ బాంబు

(మొదటిపేజీ తరువాయి)

వ్యాఖ్యానించారు. రాజ్యాంగాన్ని దెబ్బ తీసేందుకు భాజపాకు అనుమతించ బోం. అందుకే ఈ యాత్ర నిర్వహిం చాం. దీనికి ప్రజల నుంచి అద్భుతమైన స్పందన వచ్చింది. మహారాష్ట్ర, కర్ణాటకలో ఓట్ల చోరీ జరిగిందని ఆధారాలు సహా చూపించాం. ఓట్ల చోరీ అంటే.. హక్కుల చోరీ, ప్రజాస్వామ్య చోరీ, ఉపాధి చోరీ అన్నట్లే. ఈ వ్యవహారంలో త్వరలోనే హైడ్రోజన్ బాంబు పేల్చనున్నాం అని రాహుల్ గాంధీ పేర్కొన్నారు. ఓటరు అధికార్ యాత్ర' ముగింపు సందర్భంగా 'ఇండియా' కూటమి నేతలు పాట్నాలో నిర్వహించిన 'గాంధీ సే అంబేడ్కర్' మార్చ్‌ను పోలీసులు మార్గమధ్యంలో అడ్డుకున్నారు. దీంతో నేతలు అక్కడే ప్రసంగించారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో ప్రధాని మోదీ ఓట్ల చోరీ ద్వారా గెలవడానికి యత్నిస్తున్నారని కాంగ్రెస్ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ఆరోపించారు. ఎన్డీయే డబుల్ ఇంజిన్ ప్రభుత్వం ఓడిపోతుందన్నారు. బీహార్‌లో త్వరలో అసెంబ్లీ ఎన్నికల వేళ.. రాహుల్ గాంధీ 'ఓటరు అధికార్ యాత్ర' చేపట్టారు. ఆగస్టు 17న ససారాంలో మొదల్కెన ఈ యాత్ర.. 25 జిల్లాల్లోని 110 అసెంబ్లీ నియోజకవర్గాల విరీదుగా 1,300 కి.విరీ. మేర కొనసాగింది. బీహార్‌లో ఓటర్ల జాబితా 'ప్రత్యేక సమగ్ర సవరణ' ప్రక్రియ మొదలు మహిళా, రైతు సమస్యలు, నిరుద్యోగం, ద్రవ్యోల్బణం, పారిశ్రామికాభివృద్ధి వంటి అంశాలను లేవనెత్తుతూ స్థానికులకు చేరువయ్యే ప్రయత్నం చేశారు. ఓట్ల దొంగతనం ద్వారానే బీహార్ అసెంబ్లీ ఎన్నికల్లో గెలిచేందుకు ప్రధాని మోదీ ప్రయత్ని స్తున్నారు. ఓటర్ చోరీ చేసే మోడీ కేవలం భారత్‌కే పరిమితం కాలేదు. ఆయన బీజింగ్‌కు కూడా చేరుకున్నారు. కానీ చ్కెనాలో, అమెరికాలో కానీ.. మోడీని ఓటు దొంగ అని.. సింహాసనాన్ని వదిలేయండి అనే అక్కడి ప్రజలు అంటున్నారు అని రాహుల్ అన్నారు. బీహార్‌లో చేపట్టిన ఎస్ఐఆర్ ప్రక్రియపై తాను హైడ్రోజన్ బాంబు పేల్చబోతున్నట్లు హెచ్చరించారు. మహాత్మాగాంధీని హత్య చేసిన శక్తులే ఇప్పుడు రాజ్యాంగాన్ని హత్య చేయడానికి ప్రయత్నిస్తున్నాయి. ఏం జరిగినా.. రాజ్యాంగాన్ని హత్య చేయడానికి అనుమతించము. బీహార్ ఒక విప్లవాత్మక రాష్ట్రం. ఇది దేశం మొత్తానికే ఒక సందేశాన్ని పంపింది. మేము ఓటు దొంగతనం జరగనివ్వము అని రాహుల్ అన్నారు. బీహార్ ప్రజలు తమ ఓటు- హక్కును కాపాడుకోవడానికి అప్రమత్తంగా ఉండాలని లేకుంటే.. మోడీ, అమిత్‌షాలు మిమ్మల్ని ముంచేస్తారని ఖర్గే హితవు పలికారు. నేడు ఆయన ఓటర్ అధికార్ యాత్ర ముగింపు సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో ఆయన మాట్లాడుతూ.. 'ప్రధాని మోడీకి దొంగతనం చేసే అలవాటు ఉంది. ఆయన ఓట్లను, డబ్బును దొంగిలిస్తారు. అలాగే దేశంలోని బ్యాంకులను దోచుకున్న తర్వాత భారత్ నుంచి పారిపోయిన వారిని వారు జాగ్రత్తగా చూసుకుంటారని ఆయన అన్నారు.

## మోడీ... ఆప్త మిత్రుడు

(మొదటిపేజీ తరువాయి)

అభివర్ణించారు. భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తింజాయన్‌లోని రిట్జ్ కార్లటోన్ హోటల్‌లో మొదల్కెంది. ఇక రష్యా-ఉక్రెయిన్ యుద్ధం ముగియాలని మానవాళి కోరుకుంటోందని ప్రధాని మోదీ పేర్కొన్నారు. ఇరుపక్షాలు ఈ దిశగా అడుగులు వేస్తాయని ఆశిస్తున్నట్లు చెప్పారు. ఇటీవల జరిగిన శాంతి ప్రయత్నాలను స్వాగతిస్తున్నామన్నారు. డిసెంబర్‌లో జరగనున్న భారత్-రష్యా సదస్సుకు పుతిన్ రాక కోసం 140 కోట్ల మంది భారతీయులు ఎదురు చూస్తున్నారని ఈ సందర్భంగా ప్రధాని మోదీ చెప్పారు. ఇక ఈ భేటీలో పుతిన్ మాట్లాడుతూ.. ప్రధాని నరేంద్ర మోదీని ఆప్తమిత్రుడిగా అభివర్ణించారు. భారత పీఎంతో భేటీ కావడంపై ఆయన సంతోషం వ్యక్తంచేశారు. షాంఘై సహకార సదస్సు గ్లోబెల్ సౌత్, ఈస్ట్ దేశాలకు ఓ బలమైన వేదిక అని అభివర్ణించారు. రానున్న కాలంలో జరగనున్న భారత్-రష్యా ద్వైపాక్షిక సదస్సు తమ బహుముఖ బంధాన్ని మరింత బలోపేతం చేస్తుందని ఆశాభావం వ్యక్తంచేశారు.

## బీజేపీ కోర్టులో కాళేశ్వరం

(మొదటిపేజీ తరువాయి)

భారత రాష్ట్ర సమితి ప్రభుత్వాన్ని గద్దెదించారని చెప్పారు. శాసన మండలి మీడియా పాయింట్ వద్ద మంత్రులు పొన్నం ప్రభాకర్, సీతక్కతో కలిసి ఆయన మాట్లాడారు. కాళేశ్వరం ప్రాజెక్టులో అవినీతి జరిగినందునే విచారణను సీబీఐకి అప్పగించాం. కాళేశ్వరం అంశంపై మాట్లాడలేకే కేసీఆర్ మొహం చాటేశారు. బీసీ బిల్లు కోసం కాంగ్రెస్ చిత్తశుద్ధితో పోరాడుతోంది. భాజపా, భారత రాష్ట్ర సమితి పార్టీలు బీసీ రిజర్వేషన్లకు వ్యతిరేకం. మండలిలో బీసీ బిల్లు ఆమోదం పొందకుండా చేసేందుకు భారత రాష్ట్ర సమితి ఎమ్మెల్సీలు నానా హంగామా చేశారు. భాజపా తరహాలోనే ఆ పార్టీ కూడా బీసీలకు వ్యతిరేకంగా పనిచేస్తోందని మహేశ్‌కుమార్ గౌడ్ విమర్శించారు. మాజీ సీఎం కేసీఆర్ అసెంబ్లీకి రాకుండా ముఖం చాటేశారని మహేష్ కుమార్ గౌడ్ తెలిపారు. జస్టిస్ పిసి ఘోష్ కమీషన్ కేసిఆర్ కుటుంబ అవినీతిని బయట పెట్టిందని అన్నారు. బిజెపి డిమాండ్ చేసినట్టే కాళేశ్వరంపై విచారణ సిబిఐకి అప్పగించామని, కాళేశ్వరంపై సిబిఐ విచారణ పూర్తి చేసి బిజెపి నిబద్ధత చాటుకోవాలని సూచించారు. 42 శాతం బిసి రిజర్వేషన్లను బిఆర్‌ఎస్ అడ్డుకునే ప్రయత్నం చేసిందని మండిపడ్డారు. కాళేశ్వరంలో అవినీతి జరిగిన మాట వాస్తవం కాదా? అని మహేష్ గౌడ్ ప్రశ్నించారు. బిఆర్‌ఎస్ అవినీతిని ప్రజలు నమ్మారు కాబట్టే వారిని గద్దె దించారని మహేష్ కుమార్ గౌడ్ పేర్కొన్నారు.

## అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం



**కాబూల్, సెప్టెంబర్1:** అఫ్గానిస్థాన్‌లో భారీ భూకంపం సంభవించింది. పాకిస్థాన్ సరిహద్దులోని కునార్ ప్రావిన్స్‌లో రిక్టర్ స్కేల్‌పై 6.0 తీవ్రత నమోద్కెంది. ఈ ఘోర విపత్తు కారణంగా 622 మంది మరణించినట్లు ఆ దేశ అధికారిక మీడియా సంస్థ రేడియో టెలివిజన్ అఫ్గానిస్థాన్ వెల్లడించింది. మరో 1500 మంది వరకు గాయపడినట్లు తెలిపింది. యూఎస్ జియోలాజికల్ సర్వే వివరాల ప్రకారం.. నంగర్హార్ ప్రావిన్స్‌లోని జలాలాబాద్ సవిరీపంలో భూకంప కేంద్రం ఉన్నట్లు వెల్లడ్కెంది. 8 కిలోమీటర్ల లోతులో అది కేంద్రీకృతమై ఉంది. ఆదివారం అర్ధరాత్రి 11.47 గంటల ప్రాంతంలో భూకంపం సంభవించినట్లు అధికారులు తెలిపారు. ఘోర విపత్తు కారణంగా కునార్ ప్రావిన్స్ తీవ్రంగా ప్రభావితమైనట్లు సమాచారం. భూకంప తీవ్రతకు సంబంధించిన పలు వీడియోలు సామాజిక మాధ్యమాల్లో వైరల్ అవుతున్నాయి. బాధితులకు అత్యవసర సహాయం అవసరమని

పలువురు పోస్టులు పెడుతున్నారు. భూకంపం కారణంగా పలు గ్రామాల్లోని ఇళ్లు పూర్తిగా నేలమట్టమయ్యాయని వార్దక్ ప్రావిన్స్ మాజీ మేయర్ జరీఫా ఘఫ్పారీ పోస్టు పెట్టారు. ఈ విపత్తు ధాటికి పలు కుటుంబాలు కకావికలమైనట్లు పేర్కొన్నారు. 'అఫ్గానిస్థాన్‌లోని కునార్, నోరిస్థాన్, నంగర్హార్ ప్రావిన్స్‌లు భూకంపం కారణంగా తీవ్రంగా నష్టపోయాయి. ఇళ్లు కూలిపోవడంతో పలు కుటు-ంబాలు వీధిన పడ్డాయి. వారి జీవితం అగమ్యగోచరంగా మారింది. గ్రామాల్లోని మహిళలు, చిన్నారులు, వృద్ధులు తీవ్ర గాయాలపాల్కె ఇక్కట్లుఎదుర్కొంటు-న్నారు. బాధితుల పరిస్థితి దుర్భరంగా ఉంది. అసమర్థ తాలిబన్ ప్రభుత్వం ఈ విపత్తును ఎదుర్కొనేందుకు సన్నద్ధంగా లేదు. ఈ సమయంలో కునార్ ప్రజలకు సాయం అత్యవసరం. అంతర్జాతీయ సమాజం, మానవతా సంస్థలు సత్వరమే స్పందించి బాధితులను ఆదుకోవాలి. అవసరమైన ఆహారం అందించి.. ఆశ్రయం కల్పించాలి. ప్రాణాలు కాపాడే ప్రయత్నం చేయాలి' అని పోస్టులో పేర్కొన్నారు. భూకంపం కారణంగా పలువురు మరణించారనే వార్త విని తాను చలించిపోయానని క్రికెటర్ రహ్మనుల్లా గుర్బాజ్ పోస్టు పెట్టారు. బాధితుల కుటు-ంబం కోసం ప్రార్థిస్తున్నట్లు- చెప్పారు. గాయపడినవారు త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. క్షతగాత్రులు సవిరీపంలోని ఆస్పత్రుల్లో చికిత్స పొందుతున్నారని అంతకుముందు ఓ అధికారి తెలిపారు. 20 నిమిషాల వ్యవధి తర్వాత 4.5 తీవ్రతతో మరో భూకంపం వచ్చినట్లు- పేర్కొన్నారు.

# పటాన్‌చెరు అభివృద్ధికి కట్టుబడి
# పనుల్లో వేగం పెంచండి..

**నూతన మున్సిపాలిటీలకు శాశ్వత భవనాలు**

**అత్యవసర అభివృద్ధి పనులకు వెంటనే నిధులు**

**సెప్టెంబర్ 10న బంధం కొమ్ము, తెల్లాపూర్ రిజర్వాయర్ల ప్రారంభం**

**కానుకుంట రోడ్డుకు తాత్కాలిక మరమ్మత్తులు**

**ఇస్నాపూర్ డంపు యార్డు సమస్యకు శాశ్వత పరిష్కారం**

**వర్షాలకు దెబ్బతిన్న రహదారుల మరమ్మతులు వెంటనే చేపట్టండి**

**సమీక్ష సమావేశంలో ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి**





**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:**

పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని వివిధ గ్రామాలు, పట్టణాలు,డివిజన్ల పరిధిలో చేపడుతున్న అభివృద్ధి పనుల్లో వేగం పెంచాలని..నిర్దేశించిన గడువు లోగా పనులు పూర్తి చేసి ప్రజలకు అందుబాటులోకి తీసుకుని రావాలని పటాన్‌చెరు శాసన సభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి అధికారులను ఆదేశించారు.సోమవారం సాయంత్రం క్యాంపు కార్యాలయంలో నియోజకవర్గ పరిధిలోని మున్సిపల్ కమిషనర్లు, హెచ్ఎండబ్ల్యూఎస్,విద్యుత్ శాఖ,ఇంజనీరింగ్ విభాగాల అధికారులతో సమీక్ష సమావేశం నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..

నియోజకవర్గ పరిధిలో నూతనంగా ఏర్పాటైన ఇంద్రేశం, జిన్నారం,ఇస్నాపూర్, గడ్డపోతారం,గుమ్మడిదల మున్సిపాలిటీలకు శాశ్వత భవనాలు నిర్మించేందుకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపుతున్నట్లు తెలిపారు.నూతన మున్సిపాలిటీల పరిధిలోని గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారానికి ప్రథమ ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించారు.ఇస్నాపూర్ మున్సిపల్ పరిధిలో డంపింగ్ యార్డ్ లేకపోవడంతో ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని అధికారులు ఎమ్మెల్యే దృష్టికి తీసుకొని రాగా..జిహెచ్ఎంసి అధికారులతో చర్చించి రాంకీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న డంపింగ్ యార్డ్ ప్లాంటుకు చెత్తను తరలించేలా కృషి చేయనున్నట్లు తెలిపారు.ఇస్నాపూర్ చౌరస్తాలో ప్రజల అవసరాలకు అనుగుణంగా విశాలమైన ప్రాంగణంలో మున్సిపల్ కార్యాలయం నిర్మించేందుకు ప్రణాళిక పొందిస్తున్నట్లు తెలిపారు.అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని బంధం కొమ్ము,తెల్లాపూర్ మున్సిపల్ పరిధిలోని ఉస్మాన్ నగర్ పరిధిలో హైదరాబాద్ మెట్రో వాటర్ వర్క్స్ ఆధ్వర్యంలో నిర్మించిన నూతన రిజర్వాయర్లను సెప్టెంబర్ 10వ తేదీన ప్రారంభించనున్నట్లు ఆయన తెలిపారు.నూతన రిజర్వాయర్లు ద్వారా సమీప కాలనీల ప్రజలకు తాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని తెలిపారు.గుమ్మడిదల నుండి కానుకుంట రహదారి మరమ్మతు పనులు ప్రారంభించామని తెలిపారు.వర్షాకాలం ముగిసిన వెంటనే శాశ్వత ప్రాతిపదికన పనులు చేపట్టనున్నట్లు తెలిపారు.గత రెండు నెలలుగా కురుస్తున్న భారీ వర్షాలు మూలంగా నియోజకవర్గ పరిధిలో ధ్వంసమైన రహదారులను వెంటనే మరమ్మతులు చేయాలని సంబంధిత ఇంజనీరింగ్ అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో తాసిల్దార్లు, మున్సిపల్ కమిషనర్లు, తదితరులు పాల్గొన్నారు.

## గ్రామ అభివృద్ధికై నిధులు ఇవ్వండి

**చెరుకు శ్రీనివాస్ రెడ్డిని కోరిన కాంగ్రెస్ నాయకులు**

**దుబ్బాక అక్షిత ప్రతినిధి:**



కోనాపూర్ గ్రామ అభివృద్ధి కొరకు మరిన్ని నిధులు మంజూరు చేయాలని దుబ్బాక నియోజకవర్గ ఇంచార్జ్ చెరుకు శ్రీనివాస్ రెడ్డి ని కోరారు కాంగ్రెస్ నాయకులు. కొంపల్లిలోని ఆ నివాసంలో కలిసి గ్రామ పంచాయతీ భవనానికి 6 లక్షలు, బీసీ కమ్యూనిటీ హాల్ కు 4 లక్షలు నిధులు మంజూరు చేయాలన్నారు. శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన నాటి నుండి కోనాపూర్ గ్రామానికి 25 లక్షల నిధులు మంజూరు చేయడం జరిగిందన్నారు. ఇంకా అవసరమైన నిధులు మంజూరు పట్ల సానుకూలంగా స్పందించిన శ్రీనివాస్ రెడ్డి త్వరలో నిధులు మంజూరయ్యేలా చూస్తానని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో టీపీసీసీ సోషల్ మీడియా రాష్ట్ర కార్యదర్శి గణేష్ పంచమి, యూత్ కాంగ్రెస్ మండల అధ్యక్షుడు పంచమి వినోద్, యూత్ కాంగ్రెస్ మండల సోషల్ మీడియా కో ఆర్డినేటర్ పంచమి రామస్వామి, కోనాపూర్ గ్రామ అధ్యక్షుడు పంచమి కుమార్, యూత్ కాంగ్రెస్ మండల ప్రధాన కార్యదర్శి మిద్దె బాబు,యూత్ కాంగ్రెస్ మండల కార్యదర్శి ఎర్ర రాంబాబు తదితరులున్నారు.

## రాహుల్ గాంధీ వ్యాఖ్యలపై బిజెపి పార్టీ నేతల నిరసన దిష్టి బొమ్మ దగ్ధం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**



శేరిలింగంపల్లి నియోజకవర్గం మియాపూర్ బొల్లారం చౌరస్తా వద్ద శేరిలింగంపల్లి బీజేపీ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్రమోడీ తల్లి మీద చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా రాహుల్ గాంధీ దిష్టి బొమ్మ దహనం కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ శాంతియుతంగా కార్యక్రమం నిర్వహిస్తున్న బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవికుమార్ యాదవ్, నియోజకవర్గ ప్రధాన కార్యదర్శి మహిపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు బుచ్చిరెడ్డి, నాగుల గౌడ్, జిల్లా నాయకులకు కృష్ణంరాజు, దుర్గాప్రసాద్, మాణిక్ రావు, డివిజన్ అధ్యక్షులు లక్ష్మణ్, జితేందర్, మహేష్ యాదవ్, నర్సింగ్ యాదవ్, నరసింహచారి, సీతారామరాజు, గణేష్ ముదిరాజ్, పట్టాభిరామ్, జితేందర్లను పోలీసులను అడ్డుపెట్టుకుని అక్రమంగా అడ్డుకుని అరెస్ట్ చేసి నార్సింగి పోలీస్ స్టేషన్ కు తరలించడం కాంగ్రెస్ పార్టీ నిరంకుశ పాలనకు నిదర్శనమన్నారు. ఈ కార్యక్రమంలో శాంతి భూషణ్ రెడ్డి, ప్రసాద్, రాజు శెట్టి, రాజి రెడ్డి, శ్రీనివాస్, శివరాం, విష్ణువర్ధన్ రెడ్డి, సందీప్ గౌడ్, ఆంజనేయులు యాదవ్, శ్రీనివాస్ యాదవ్, రాము తదితరులు పాల్గొన్నారు.

## ముంపు సమస్యకు శాశ్వత పరిష్కారం కల్పించాలి

**సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా**





**భద్రాద్రి కొత్తగూడెం/ అక్షిత న్యూస్:**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా వ్యాప్తంగా ఇటీవల కురిసిన భారీ వర్షాలతో ముంపుకు గురైన ప్రాంతాలను గుర్తించి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపాలని సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్.కె. సాబీర్ పాషా డిమాండ్ చేశారు.సోమవారం సిపిఐ ప్రతినిధి బృందం కొత్తగూడెం కార్పొరేషన్ పరిధిలోని ఎస్.సి.బి.నగర్, విద్యానగర్ తదితర ముంపు ప్రభావిత ప్రాంతాలను పర్యటించింది. బాధితులను కలుసుకొని నష్టాలను అంచనా వేసి సంబంధిత శాఖాధికారులకు సమాచారం అందజేసింది. ఈ సందర్భంగా సాబీర్ పాషా మాట్లాడుతూ భారీవర్షాలతో అంతర్గత రహదారులు, డ్రైన్లు, విద్యుత్ స్తంభాలు, కల్వర్టులు ధ్వంసమయ్యాయని, దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని తెలిపారు. వర్షాలు కొనసాగితే ప్రమాదం మరింత పెరుగుతుందని హెచ్చరిస్తూ అధికారులు యుద్ధప్రాతిపదికన పునరుద్ధరణ చర్యలు చేపట్టాలని, ధ్వంసమైన రహదారులు, డ్రైన్ల పునర్నిర్మాణాన్ని వెంటనే ప్రారంభించాలని కోరారు.

ఇళ్ళు కోల్పోయిన పేదలకు పరిహారం అందించి పునరావాసం కల్పించాలని, సీజనల్ వ్యాధులు విస్తరే అవకాశం ఉండటంతో వైద్యశిబిరాలు ఏర్పాటు చేసి మందులు, చికిత్స అందుబాటులో ఉంచాలని డిమాండ్ చేశారు.

అదేవిధంగా పాతకొత్తగూడెం%-%పెనుబల్లి బ్రిడ్జి వద్ద ప్రమాదకర పరిస్థితులను పరిశీలించిన ఆయన, స్థానిక శాసనసభ సభ్యుడు కూనంనేని కృషితో రూ.6.50 కోట్ల సిఆర్ఆర్ నిధులు మంజూరయ్యాయని, అక్టోబర్‌లో బ్రిడ్జి నిర్మాణ పనులు ప్రారంభమవుతాయని, వచ్చే వర్షాకాలానికి పనులు పూర్తవుతాయని తెలిపారు. దీంతో పెనుబల్లి బ్రిడ్జి సమస్యకు శాశ్వత పరిష్కారం లభిస్తుందని పేర్కొన్నారు.

ఈ పర్యటనలో నాయకులు కంచర్ల జమలయ్య, వాసిరెడ్డి మురళి, మునిగడప వెంకటేశ్వర్లు, నిమ్మగడ్డ వెంకటేశ్వర్లు, సందెబోయిన శ్రీనివాస్, మల్లేష్, రాజు తదితరులు పాల్గొన్నారు.

## రిజర్వేషన్ల ఆమోదం బీసీల విజయం

**జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా**



**అక్షిత న్యూస్ మునగాల**

తెలంగాణలో చారిత్రాత్మకంగా బీసీ లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పించే బిల్లుకు అసెంబ్లీ ఆదివారం ఆమోదం తెలిపింది,ఇది రాజ్యసభ సభ్యులు ఆర్ కృష్ణయ్య పోరాట ఫలితంగా బీసీల సమిష్టి విజయమని జాతీయ బీసీ సంక్షేమ సంఘం సూర్యాపేట జిల్లా అధ్యక్షులు పొనుగోటి రంగా అన్నారు మునగాల మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఆయన మ ట్లాడుతూ. స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీలకు సముచిత ప్రాతినిధ్యం ఇవ్వడమే లక్ష్యంగా, పంచాయతీ రాజ్ చట్టం%-%2018పురపాలక చట్టం%-%2019లో ఉన్న 50 శాతం పరిమితిని తొలగిస్తూ సవరణ బిల్లులు ప్రవేశపెట్టడ%శ%, వాటిని అసెంబ్లీ ఆమోదించడం సంతో షకరమైన పరిణామమన్నారుబీసీ రిజర్వేషన్లపై అసెంబ్లీలో సుదీర్ఘ చర్చల అనంతరం అన్ని పార్టీలు ఏకగ్రీవంగా బిల్లులకు మద్దతు తెలిపిన విషయాన్ని గుర్తుచేశారుబీసీలకు 42 శాతం రిజర్వేషన్లు చట్ట బద్ధం కావడం తెలంగాణ రాజకీయ,సామాజిక చరిత్ర లో కీలక మలుపుగా నిలిచిందని, ఇది బలహీన వర్గాల సమగ్ర అభివృద్ధికి, సామాజిక న్యాయానికి పునాది వేస్తుందని అని అన్నారు

## మండల కేంద్రంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మ దగ్ధం



**చేర్యాల అక్షిత ప్రతినిధి:**

భారత ప్రధాని నరేంద్ర మోడీ మాతృమూర్తి పై కాంగ్రెస్ నాయకుడు రాహుల్ గాంధీ చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ, సోమవారం చేర్యాల మండల కేంద్రంలో బిజెపి మండల అధ్యక్షులు వడ్లకొండ సంజీవులు గౌడ్ మరియు పట్టణ అధ్యక్షులు కర్క తిరుపతి రెడ్డి ఆధ్వర్యంలో రాహుల్ గాంధీ దిష్టిబొమ్మను దహనం చేయడం జరిగింది. బీహార్లో జరిగిన ఒక ఎన్నికల ర్యాలీలో రాహుల్ గాంధీ చేసిన వ్యాఖ్యాలను అభ్యంతరకరంగా ఉన్నాయని వాటిని ఉపసరించుకోవాలని బిజెపి నాయకులు డిమాండ్ చేశారు. ఈ నిరసనలో బిజెపి రాష్ట్ర నాయకులు బూరుగు సురేష్ గౌడ్ , రాష్ట్ర కౌన్సిల్ మెంబర్ నర్ర మహేందర్ రెడ్డి, సీనియర్ నాయకులు పోతుగంటి రాందాస్, బిజెపి మండల ప్రధాన కార్యదర్శి తౌట బాలరాజు, పట్టణ ప్రధాన కార్యదర్శి పంగ సిద్ధి లింగం, మన్నె సత్య వర్ధన్, కాటం సురేందర్, కుర్రారం బాల నరసయ్య, ఈది రెడ్డి, మండల ఉపాధ్యక్షులు బయ్యారపు యాదగిరి, కేతోజు చంద్రశేఖర్ చారి, పట్టణ ప్రధాన కార్యదర్శి కాలకుంట్ల మనీష్, మండల కార్యదర్శి పోలోజు రవి చారి, గుడ్ల అంజయ్య, వెలుగల వినయ్ కుమార్, ఉట్లపల్లి సురేష్, రవీందర్ రెడ్డి, మహేష్, సాయికుమార్ చారి, రాజు, రాములు, వెంకటేష్ , నాగరాజు, నవీన్, సందీప్, శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## నిర్విరామ ప్రభుత్వ సేవల అనంతరం ఘన వీడ్కోలు

**స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**ప్రభుత్వ ఉద్యోగుల రిటైర్మెంట్ నేపథ్యంలో నిర్వహించిన పదవీ విరమణ వీడ్కోలు**

**సన్మాన కార్యక్రమంలో పాల్గొన్న అదనపు కలెక్టర్లు**





**ఖమ్మం/అక్షిత బ్యూరో :**

నిర్విరామ ప్రజలకు ప్రభుత్వ పరంగా సేవలు అందించిన ఉద్యోగులకు స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఆగస్టు నెలలో పదవి విరమణ పొందిన 10 మంది ఉద్యోగుల పదవీ విరమణ కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ అదనపు కలెక్టర్ పి శ్రీనివాస రెడ్డి లు ముఖ్య అతిథులుగా హాజరై ఉద్యోగుల సేవలను కొనియాడారు.సాంఘిక సంక్షేమ శాఖ డిప్యూటీ డైరెక్టర్ కస్తాల సత్య నారాయణ ఇంటర్మీడియట్ విద్యాశాఖకు చెందిన ముదిగొండ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ వి శ్రీనివాస్ శాంతి నగర్ కళాశాల సీనియర్ అసిస్టెంట్ చాంద్ పాషా హార్టికల్చర్ శాఖకు చెందిన ఆఫీస్ సబార్డినేట్ వెంకటేశ్వరరావు గిరిజన శాఖకు చెందిన హెడ్మాస్టర్ కొర్ర శివ వైద్య ఆరోగ్య శాఖకు చెందిన డిప్యూటీ డెమో సాంబశివరెడ్డి లంక సాగర్ పిహెచ్సి సిహెచ్ఓ పూలమ్మ వైరా పిహెచ్సి ఎంపిహెచ్ఎస్ పి రాజ్యలక్ష్మి కూసుమంచి తహసిల్దార్ కార్యాలయ సబార్డినేట్ నరసింహం ట్రెజరీ విభాగం నేలకొండపల్లి ఎస్టిఓ అబ్దుల్ హాఫీజ్ లు పదవీ విరమణ వేడుకలు ఘనంగా నిర్వహించారు.

ఈ సందర్భంగా స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి శ్రీజ మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాల పాటు ప్రజా సేవలో నిర్విరామంగా సేవలు అందించి నేడు పదవి విరమణ పొందుతున్న అధికారులకు,%శ్రీ% సిబ్బందికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. డిఎస్సిడిఓ జిల్లా అధికారులు చాలా చురుగ్గా పని చేశారని జిల్లా పాలన సాఫీగా కొనసాగడంలో ఉత్సాహంగా కీలకంగా పని చేశారని అదనపు కలెక్టర్ కొనియాడారు.

పదవి విరమణ తర్వాత కూడా అంతే ఉత్సాహంగా ప్రభుత్వ విద్యా సంస్థలను పరిశీలించి మెరుగ్గా సేవలు అందించేందుకు సలహాలు సూచనలు అందించాలని అదనపు కలెక్టర్ తెలిపారు. ఇంటర్మీడియట్ విద్యా శాఖ ప్రిన్సిపాల్ శ్రీనివాస అనేక మంది విద్యార్థులను జీవితంలో తీర్చిదిద్దారని అన్నారు. తాను విద్యార్థిగా ఉన్నప్పుడు ఇంగ్లీష్ టీచర్ చాలా ప్రభావం చూపించిందని అన్నారు. రాబోయే యువతకు విలువలు ఉండాలంటే ఉపాధ్యాయులు ప్రిన్సిపాల్ చాలా కీలకమని అన్నారు. పదవి విరమణ తర్వాత కూడా సేవలు అందించాలని విద్యార్థుల జీవితాలను మంచి మార్గం వైపు నడపాలని అదనపు కలెక్టర్ అన్నారు.పదవి విరమణ పొందిన డిఎస్సిడిఓ కస్తాల సత్యనారాయణ మాట్లాడుతూ వార్డెన్ గ్రేడ్ 2 గా ప్రభుత్వ రంగంలో కెరియర్ ప్రారంభించానని అన్నారు. కరోనా సమయంలో విధులు నిర్వహణ చాలా సంతృప్తి ఇచ్చిందని అన్నారు.పదవి విరమణ పొందిన వివిధ శాఖల ఉద్యోగులు వారి అభిప్రాయాలను తెలియజేశారు.అనంతరం అదనపు కలెక్టర్లు పదవి విరమణ పొందిన వారిని ఘనంగా సన్మానించారు.

ఈ కార్యక్రమంలో జిల్లా అధికారులు సంబంధిత శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.

# మమ్ములను పట్టించుకోండి సారు

**సామాన్య పౌరులను కలవనీయని ఎమ్మెల్యే అనుచరులు**

**వరంగల్, అక్షిత బ్యూరో:**

వరంగల్ జిల్లా వర్ధన్నపేటలో తాము ఎన్నుకున్న వ్యక్తి తమకోసం పనిచేస్తాడని నమ్మి ఓట్లు వేసి గెలిపించాం. గతంలో పనిచేసిన ఎమ్మెల్యే మీద నమ్మకం లేకనే కొత్త వ్యక్తిని ఆరోపణ లేనటువంటి వ్యక్తిని ఎమ్మెల్యేగా ఎన్నుకున్నామని వర్ధన్నపేట ప్రజలు గతంలో విసిగివేసారి రాజకీయాలతో సంబంధం లేని పోలీస్ శాఖకు ఉద్వాసన పలికి ఎమ్మెల్యేగా పోటీ చేసి గెలుపొందిన మాజీ ఐపీఎస్ అధికారి కె.ఆర్ నాగరాజు గురించి చెబుతూ తమ బాధను మరోసారి గతం మాదిరిగానే గుర్తు చేసుకుంటున్నారు.

గత 2023 శాసనసభ సాధారణ ఎన్నికల్లో సమీప సిట్టింగ్ ప్రత్యర్థి బిజెపి పార్టీకి చెందిన ఆరూరి రమేష్ పై విజయం సాధించిన విశ్రాంత ఐపీఎస్ అధికారి కేఆర్ నాగరాజు ఆరోపణలు లేని వ్యక్తిగా రాజకీయాల్లో గతంలో ఏమాత్రం ప్రమేయం లేకపోయినా కొన్ని సామాజిక వర్గాలుగా సమస్యలు వచ్చినప్పటికీ కాంగ్రెస్ అధిష్టానం పెద్దలతో తనకున్న వ్యక్తిగత సంబంధాలు క్లీన్ ఇమేజ్ కారణంగా నియోజకవర్గంలో సీటు కేటాయించడం తన మీద నమ్మకంతో వర్ధన్నపేట ప్రజలు తనను గెలిపించడం జరిగింది. ఈ క్రమంలో ఎన్నికలు జరిగి రెండు సంవత్సరాలుగా వస్తున్న వర్ధన్నపేట నియోజకవర్గం లో పలు మండలాల్లో గతంలో ఎమ్మెల్యేల దగ్గర అనుయాయులుగా ఉన్న పెద్దమనుషులమణి చెప్పుకునే కొంతమంది ప్రస్తుత ఎమ్మెల్యే పక్కన చేరి అలాంటి పంచాయతీలు, భూ దందాలు, బెదిరింపుల%ఎబ% పాల్పడుతున్నట్లు స్థానికంగా ఉండే ప్రజలను ఎమ్మెల్యేకు కలవకుండా దూరం పెంచుతున్నారని కొంతమంది స్థానిక






పోలీస్ స్టేషన్ అధికారులు కూడా తాము పోలీసులను కాబట్టి ఎమ్మెల్యే పోలీస్ శాఖకు సంబంధించి ఉండి కాబట్టి తాము ఏమి చేసినా చెల్లుతుందని ధోరణిలో అమాయకులపై పెత్తనం చెలాయిస్తున్నట్లు సమాచారం.

తాము అనుభవిస్తున్న బాధలు నాయకుల నుంచి తాము ఎదుర్కొంటున్న అవమానాలు ఎమ్మెల్యేకు చెబుదామంటే ఎమ్మెల్యే కూడా తాను నమ్ముకున్న కొంతమంది నాయకులను తీసుకుని రావలసిందిగా సామాన్యులకు చెప్పడం పట్ల ఓట్లు వేసి గెలిపించుకున్న సామాన్య ప్రజలు అసహనం వ్యక్తం చేస్తున్నారు. ఇందుకేనా తాము గతంలో పనిచేసిన వ్యక్తిని కాదని ఈ ఎమ్మెల్యేను గెలిపించుకున్నది అన్యాయం జరిగిందని చెబుదామనుకుంటే అన్యాయం చేసిన వ్యక్తినే తీసుకొని రమ్మనడం ఎంతవరకు సమంజసం అని తమకు జరిగిన అన్యాయాన్ని ఎమ్మెల్యేకు చెప్పుకోలేకపోతున్నా సామాన్య ప్రజలు ఆవేదన చెందుతున్నారు. ఇటీవల పలు మండలాలతో సహా విలీన గ్రామాల్లో ఉన్న నగర పౌరులు కూడా ఎమ్మెల్యే అనుచరుల తీరుపట్ల ఆవేదన చెందుతూ అందరూ ఇంతేనా అనే పరిస్థితి లో తమకు ఎవరు దిక్కులేరా అని ఎదురుచూస్తున్నారు. మంచి అధికారిగా పేరు తెచ్చుకున్న ఎమ్మెల్యే కె.ఆర్ నాగరాజు ప్రజా ఫిర్యాదులు నేరుగా స్వీకరించేందుకు ఒక ప్రణాళిక రూపొందించుకొని సామాన్య ప్రజలకు సైతం అందుబాటులో ఉండే విధంగా వ్యవస్థను ఏర్పాటు చేసుకొని తను నమ్ముకున్న నాయకులను కాకుండా తనకు ఓట్లేసి గెలిపించిన అనేకమంది ప్రజల కోసం తాను పనిచేయాలని సామాన్య ప్రజలు కోరుతున్నారు. పూర్వం రోజుల్లో పటేల్ పట్వారి వ్యవస్థ ఉన్న రోజుల్లో ఇటువంటి చర్యలు ఉండేవి ప్రజలు నిరక్షరాస్యులుగా ఉండి తమ సమస్యలను చెప్పుకోలేక పోలీస్ స్టేషన్లకు నాయకుల దగ్గరికి పోలీస్ పటేల్ ను అక్కడి సర్పంచ్ను స్థానిక నాయకులను తీసుకొని వెళ్లేవారు. కానీ ఇప్పటికీ ప్రజలు కొంత అక్షరాస్యత సాధించినప్పటికీ తాము ఎన్నుకున్న నాయకుడు ఎవరిని నమ్మాలో ఎవరిని నమ్మాలో తెలియక ఇంకా కొన్ని నియోజకవర్గాల్లో అటువంటి వ్యవస్థనే నడుస్తున్నది ఇలాంటి వ్యవస్థ వరంగల్ తూర్పు, వర్ధన్నపేట, భూపాలపల్లి వరంగల్ ఉమ్మడి జిల్లాల్లో ఇంకా కొన్నిచోట్ల ఇలాగే కొనసాగుతోంది. దీనిని సదురు ప్రజాప్రతినిధులు మార్చుకోకపోతే ప్రజలే ఆ ప్రజాప్రతినిధిని మార్చే రోజు దగ్గరలోనే ఉంటుంది.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక



www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక

## సంపాదకీయం...

నీకది... నాకిది పంచుకు తింటుండ్రు. అందినకాడికి దండుకోవడమే పనిగా ఎంచుకుంటుండ్రు. నీకింత... నాకింతగా దోచుకుతింటుండ్రు. అవినీతి అనకొండలతో ప్రజాధనం దుర్వినియోగం. అవధులు లేని అక్రమాలు. నీకొక పని చేస్తే నాకేంటి? అన్న రీతిలో దందా సాగించే పరిస్థితి. ఇంతితై వటుడింతై అన్న చందంగా అవినీతి విస్తరిస్తుంది. ఇక్కడ... అక్కడ కాదు..అన్నింటా అవినీతి రాజ్యమేలుతుంది. అధికారులు..పాలకుల పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. అన్నింటా అవినీతి కంపు రాజ్యమేలుతుంది. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మరకలను అంటించుకుంది. అవినీతికి పరాకాష్టగా కాళేశ్వరం పేరొందింది. రాష్ట్ర రాజకీయాలను సైతం కుదిపేస్తోంది. గడిచిన సార్వత్రిక ఎన్నికల్లోనూ అప్పటి పీసీసీ చీఫ్ రేవంత్ రెడ్డి కాళేశ్వరం ప్రాజెక్టు ను అవినీతికి ఆలవాలంగా ప్రోజెక్ట్ చేయడం.. ఆశించిన మేర సత్ఫలితాన్ని ఇచ్చి అధికారాన్ని కట్టబెట్టిన అంశాల్లో ప్రధాన భూమికను పోషించింది. సీఎంగా అధికార పగ్గాలు చేపట్టిన రేవంత్ రెడ్డి అదే దూకుడుతో కాళేశ్వరం అవినీతి పట్ల దండోరా వేస్తూనే ఉన్నారు. వీలుచిక్కినప్పుడలా అదే పంథాతో ముందుకు సాగుతూ ప్రణాళిక బద్ధంగా ఘోష్ కమీషన్ వేయడం...ఆ తదుపరి నివేదికను తెప్పించుకోవడం... ఆదివారం అసెంబ్లీలో చర్చించడం .. చివరకు సీబీఐ గుప్పిటకు అప్పజెప్పడం తంతుగా సాగింది. కాళేశ్వరం బ్యారేజీల్లో అక్రమాలు, వైఫల్యాలపై మరింత లోతుగా దర్యాప్తు చేయడానికి సీబీఐకి కేసు అప్పగించాలని శాసనసభ నిర్ణయించడం ఆహ్వానించదగ్గ విషయం. ఓ రకంగా ఇది 20 నెలల క్రితమే నిర్ణయం తీసుకోవాల్సిన విషయం. ఆలస్యంగా అయినా అవినీతిపై చర్యలకు సర్కార్ పూనుకుంది. నిజానికి సిబిఐపైన కూడా విశ్వాసం సన్నగిల్లుతోంది. ఏ కేసులోనూ నిక్కచ్చిగా విచారణ చేయలేకపోతోంది. ఏపిలో వైఎస్ వివేకా హత్య కేసును ఐదేళ్లు దర్యాప్తు చేసినా తేల్చలేకపోయింది. జగన్ అవినీతి వ్యవహారాల్లో కూడా విచారణ జరగాలి. నిజానికి రాష్ట్ర విభజన తరువాత తెలంగాణ, ఎపిలు ఎందుకు అప్పుల్లో కూరుకు పోయాయో ? అందుకు ఏయే నిర్ణయాలు అక్రమమో తేల్చి ఆనాటి పాలకులపై ప్రత్యేక విచారణ కమీషన్‌లు వేయాలి. జగన్, కేసిఆర్ పాలనపై సమగ్ర దర్యాప్తు జరిపి, భవిష్యత్‌లో ఇలాంటి పాలకులు రాకుండా ఉండేలా కఠిన చర్యలకు పూనుకోవాలి. మరోవైపు సిబిఐ వ్యవహారాల్లో కేంద్రం తలదూర్చడం వల్ల కూడా దాని ప్రతిష్ట మంటకలుస్తోంది. ఇకపోతే రాజకీయ అవినీతి కేసుల విచారణకు సిబిఐ విచారణలు సరిపోవు. లోక్‌పాల్ వ్యవస్థ రావాల్సి ఉంది. దేశంలో రాజకీయ అవినీతి బాగా వేళ్లూనుకుంది. రాజకీయ నాయకులు పాలనను పక్కన పెట్టి అవినీతిలో మునిగి తేలుతున్నారు. ఇందుకోసం స్వతంత్ర దర్యాప్తు సంస్థ ఉండాల్సిందే. మోడీ ప్రభుత్వం ఈ విషయంలో నిబద్ధతను చాటుకుని సర్వ స్వతంత్ర న్యాయవ్యవస్తకు శ్రీకారం చుట్టాలి. కేవలం రాజకీయ అవినీతిని విచారించేందుకు దీని అవసరం చాలావుంది. ఇకపోతే కాళేశ్వరం నిర్మాణమే పెద్ద డొల్ల. అది కేవలం కమీషన్ల కోసం, కేసిఆర్ తన ఎర్రవల్లి పొలం పారించుకునేందుకు కట్టిన కట్టడం తప్ప ప్రజలకు ఉపయోగపడే కట్టడం కాదు. నిపుణుల సూచనలు బేఖాతర్ చేస్తూ కట్టిన కట్టడం అది. అది అవినీతి కట్టడం కాకుంటే... కేసిఆర్ నిజాయితీ పరుడైతే కాళ్వేరం కమీషన్‌ను వ్యతిరేకించరు. హైకోర్టుకు వెళ్లి కమీషన్‌ను రద్దు చేయమని కోరారు. ఆందోళనలు చేయాలని పిలుపునివ్వరు. దాదాపు పదేళ్లు పాలించిన కేసిఆర్ కుటుంబం తెలంగాణను అప్పులకుప్పగా చేసి కుటుంబ పాలనతో భ్రష్టు పట్టించింది. ఈ క్రమంలో దీనిపై సిబిఐ విచారణను స్వాగతించాల్సిన అవసరం ఉంది. ఆదివారం శాసనసభలో జస్టిస్ పీసీ ఘోష్ కమిషన్ నివేదికపై జరిగిన చర్చకు సమాధానమిచ్చిన ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి ఈ నిర్ణయాన్ని ప్రకటించడం మంచి నిర్ణయంగా చూడాలి. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణంలో అంతరాష్ట్ర ప్రభుత్వాలు, కేంద్ర ప్రభుత్వ సంస్థలైన ఆర్‌ఈసీ, పీఎఫ్‌సీ భాగస్వామ్యమై ఉన్నాయని.. అందుకే కేసును సీబీఐకి అప్పగించడం సముచితమని శాసనసభ భావిస్తోందని రేవంత్‌రెడ్డి చెప్పారు. ఊరు, పేరు, అంచనాలు మార్చి దోచుకున్నవారిని శిక్షించాలని కోరుకుంటున్నట్లు తెలిపారు. ప్రాజెక్టులో అక్రమాలపై ఇప్పటివరకు నివేదికలు ఇచ్చిన ఎన్‌డీఎస్‌ఏ, విజిలెన్స్, కాగ్, జస్టిస్ ఘోష్ కమిషన్... గత ప్రభుత్వాన్ని, నాటి ప్రభుత్వ పెద్దల్ని తప్పు పట్టాయి. తమ పరిధిలో ఉన్న ఏ సంస్థ దర్యాప్తు చేసినా తమ చిత్తశుద్ధిని శంకిస్తారని, అందుకే శషభిషలకు తావు లేకుండా కేసును సీబీఐకి అప్పగిస్తున్నట్లు ప్రకటించారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు పేరుతో కేసీఆర్ చేసిన మోసం అంతాఇంతా కాదు. దీంతో తెలంగాణ ప్రజల సొమ్ము రూ.లక్ష కోట్లు కొల్లగొట్టారు. ఏఐబీపీ కింద ఏదైనా ప్రాజెక్టును కేంద్ర ప్రభుత్వం గుర్తిస్తే 75 శాతం నిధులిచ్చే నిబంధన ఉంది. ఉమ్మడి రాష్ట్రంలో 2013లో 25 ప్రాజెక్టులను ఈ పథకం కింద కేంద్రం గుర్తించింది. ఆ జాబితాలో ప్రాణహిత–చేవెళ్ల ప్రాజెక్టు కూడా ఉంది. ఆ ప్రాజెక్టును రీడిజైన్ పేరుతో మేడిగడ్డకు మార్చడంతోనే అవినీతికి తెరలేపారు. కాళేశ్వరం ప్రాజెక్టును రాష్ట్రానికి గుదిబండగా మార్చిన కేసీఆర్, హరీశ్‌రావును శిక్షించాల్సిన అవసరం ఉంది. రాజకీయ నాయకులు తమ ఇష్టాను సారం కట్టడాలను కట్టి డబ్బులు వెనకేసుకోవడం అలవాటుగా చేసుకున్నారు. ఎపిలో జగన్ కూడా ఇలాగే భీమిలి బీచ్‌లో రాజ ప్రసాదాలను కట్టుకున్నారు. నిజానికి కాళేశ్వరం ప్రాజెక్టు ఆకృతి, నిర్మాణం, నిర్వహణ అన్నవి గోదావరి జలాలను ఉపయోగించాలన్న ప్రాతిపదికగా సాగలేదు. ప్రాజెక్టు వైఫల్యం గురించి ఎన్‌డీఎస్‌ఏ ఇప్పటికే తేల్చిచెప్పింది. ఎన్‌డీఎస్‌ఏ నివేదికను ఎన్‌డీయే రిపోర్టని బిఆర్ఎస్ ఎదురుదాడికి దిగింది. ఒకవేళ ఇది అవినీతి ప్రాజెక్ట్ కాకుంటే మేడిగడ్డ కూలిపోవడం ఎందుకు జరిగిందన్నది ప్రశ్న. అలాగే దీనితో ఉపయోగం లేదని తేలింది కూడా. ఇది ఉపయోగకర ప్రాజెక్ట్ అయితే ఎందుకు బిఆర్ఎస్ తప్పుడు విధానాలతో ఎదురుదాడికి దిగుతుందో చెప్పలేకపోతోంది. మొత్తంగా గోదావరిలో రూ.లక్ష కోట్లు కొట్టుకుపోయాయి. దీనిపై విచారణ చేయించి లోపాలు ఎత్తిచూపిస్తే అడ్డుకుంటున్న తీరు బిఆర్ఎస్ అవినీతిని తేటతెల్లం చేస్తోంది. పిసి ఘోష్ కమిషన్ నివేదికలో ఏమైనా లోపాలుంటే వాటిని ప్రస్తావించ కుండా జస్టిస్ ఘోష్‌పై విమర్శలు చేయడం బిఆర్ఎస్ నేతల కక్కుర్తి రాజకీయం తప్ప మరోటి కాదు. నిజానికి తుమ్మిడిహెట్టి వద్ద 148 వీరిటర్ల ఎత్తులో బ్యారేజీ నిర్మించుకునేందుకు మహారాష్ట్ర అంగీకరించింది. అక్కడ ప్రాజెక్టు నిర్మించుకోవచ్చని వాప్కోస్ చెప్పింది. అక్కడ 205 టీఎంసీల లభ్యత ఉందని అప్పటి కేంద్ర జలవనరులశాఖ మంత్రి ఉమాభారతి ప్రభుత్వానికి లేఖ రాశారు. ఇవేమీ కాదని... మేడిగడ్డ వద్ద బ్యారేజీ కట్టి మూడు లిఫ్టుల ద్వారా నీటిని ఎత్తిపోసేందుకు వీలుగా నివేదిక ఇవ్వాలని ఆ సంస్థను అడిగారు. 2015లో రీడిజైన్ పేరిట కేసీఆర్ పెద్ద ఎత్తున అవినీతికి తెరలేపారు. ప్రాణహిత కాదని చేపట్టిన కాళేశ్వరంతో మూడు బ్యారేజీల నిర్మాణంతో విద్యుత్తు వినియోగం 3 వేల మెగావాట్ల నుంచి 8,450 మెగావాట్లకు పెరిగింది. రూ.38 వేల కోట్ల ప్రాజెక్టు వ్యయం.. కాళేశ్వరం రీడిజైన్ కారణంగా రూ.1.47లక్షల కోట్లకు చేరింది. ఇది అవినీతికి పరాకష్ట అని లెక్కలు తెలియ చేస్తున్నాయి. అవినీతిపై ప్రపంచమంతా కోడై కూస్తున్నా కేటిఆర్, హరీష్ రావులు ఎదురుదాడి విమర్శలు చేస్తున్నారు. తెలంగాణ తెచ్చానని డాంబికాలు పలుకుతున్న పెద్ద మనిషి అసెంబ్లీకి రావడం లేదు. జస్టిస్ ఘోష్ కమీషన్ తమకు 8బీ, 8సీ నోటీసులు ఇవ్వలేదని.. అందుకే కమీషన్ నివేదిక చెల్లదని కేసీఆర్, హరీశ్‌రావు న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. విద్యుత్తు కొనుగోళ్లలో అక్రమాలపై జస్టిస్ ఎల్.నర్సింహారెడ్డి కమీషన్ ఇవే నోటీసులిస్తే.. అలా ఇవ్వడం చెల్లదంటూ కూడా కేసీఆర్ హైకోర్టులో రిట్ పిటిషన్ దాఖలు చేశారు. ఇప్పుడు జస్టిస్ ఘోష్ కమిషన్ అవే నోటీసులివ్వలేదని వితండవాదం చేస్తూ న్యాయస్థానాన్ని ఆశ్రయించారు. నిజానికి ఇలాంటి అక్రమాలకు పాల్పడిన వారిపై కఠినమైన చర్యలు తీసుకోవాల్సి ఉంది. రాష్ట్ర విభజన తరువాత విపరీతమైన అవినీతి, అక్రమాలకు పాల్పడిన కేసీఆర్, జగన్‌లపై ప్రత్యే విచారణ కమీషన్ వేయాలి. వారి పాలన నాటి నిర్ణయాలను సమీక్షించాలి. ఇందుకు బాధ్యులైన ఇరువురు నేతలను, అందుకు సహకరించిన నేతలను, అధికారులను జైళ్లల్లో వేయాలి. ఈ కేసులను త్వరగా తేల్చి సమాజానికి ఓ మంచి సందేశం ఇవ్వాలి. సీబీఐ నిక్కచ్చిగా విచారించి తగు చర్యలు తీసుకోవాల్సిన అవసరం ఎంతైనా ఉంది.

> నీకది... నాకిది పంచుకు తింటుండ్రు. అందినకాడికి దండుకోవడమే పనిగా ఎంచుకుంటుండ్రు. నీకింత... నాకింతగా దోచుకుతింటుండ్రు. అవినీతి అనకొండలతో ప్రజాధనం దుర్వినియోగం. అవధులు లేని అక్రమాలు. నీకొక పని చేస్తే నాకేంటి? అన్న రీతిలో దందా సాగించే పరిస్థితి. ఇంతితై వటుడింతై అన్న చందంగా అవినీతి విస్తరిస్తుంది. ఇక్కడ... అక్కడ కాదు..అన్నింటా అవినీతి రాజ్యమేలుతుంది. అధికారులు..పాలకుల పాలకుల్లో చిత్తశుద్ధి లోపించింది. అన్నింటా అవినీతి కంపు రాజ్యమేలుతుంది. బిఆర్ఎస్ ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్మించిన కాళేశ్వరం ప్రాజెక్టు అవినీతి మరకలను అంటించుకుంది. అవినీతికి పరాకాష్టగా కాళేశ్వరం పేరొందింది. రాష్ట్ర రాజకీయాలను సైతం కుదిపేస్తోంది.

# సీబీఐ గుప్పిట్లోకి కాళేశ్వరం

## లక్ష కోట్లు స్వాహా?




## రైతులకు యూరియా సమస్యను తక్షణమే పరిష్కరించాలి

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



అగ్రికల్చర్ అధికారులు ఫెర్టిలైజర్స్ షాప్ యజమానులు వీరంతా కుమ్మక్కై రైతులను ఇబ్బంది పెడుతున్నారు. అగ్రికల్చర్ అధికారులు సరైన సమయానికి యూరియా ఎక్సెంట్ వెయ్యక రైతులకు యూరియా కొరత ఏర్పడింది రైతులు యూరియా కోసం గంటల తరబడి ఎండను సైతం లెక్క చేయకుండా ఆకలైన దూపైన క్యూలో నిలబడి ఇబ్బంది పడుతున్న పట్టించుకునే నాధుడే లేడు గత ప్రభుత్వంలో లేని యూరియా కొరత ఈ ప్రభుత్వంలో ఎందుకు ఏర్పడిందని సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య ఆవేదన వ్యక్తం చేశారు. పెట్లేయర్ యజమాన్యం రైతులు కొనే యూరియా బస్తా కి అదనంగా గుల్కల ప్యాకెట్ పౌడర్ను అంటగట్టి రైతులపై భారం మోపుతా ఉన్నారు. అధికార పార్టీ మంత్రులు ఎమ్మెల్యేలు రైతులకు ఇబ్బంది కాకుండా యూరియా ఇవ్వాలని అధికారులకు చెప్పుతుంటే ఇక్కడ పెట్ లేజర్స్ యజమాన్యం ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా రైతులను ఇబ్బంది పెడుతున్న సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదు రైతులకు యూరియా కొరత లేకుండా వివిధ మండలాలలోఅదనంగా గులకల ప్యాకెట్ ఇవ్వకుండా యూరియా ఇస్తుంటే తిరుమలగిరిలో మాత్రం యూరియా కొరత చాలా ఉన్నది దీనికంతటికి కారణం అధికారుల నిర్లక్ష్యం సవల్ల రైతులు గగ్గోలు పెడతా ఉన్నారు ఒకపక్క వర్షాలు కురిసి పత్తి చేనులు నష్టపోయి శ్రీరామ్ సాగర్ నీళ్లు వదలక కొన్ని వందల ఎకరాలు భూమి వీడు భూములుగా మారి పోసిన నార్లు ముదిరిపోయి వేసిన పత్తి షేర్లు నీట మునిగి అనేక విధాల రైతు నష్టపోతున్న ఇక్కడ అధికార పార్టీ ప్రజా ప్రజా ప్రతినిధులు అధికారులు నిమ్మకు నీవెత్తినట్టైనా లేరు తక్షణమే రైతుల సమస్యను పరిష్కరించకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో రైతులను సమీకరించి ఆందోళన కార్యక్రమాలు నిర్వహిస్తాం మనీ సిపిఎం పార్టీ సీనియర్ నాయకులు కడెం లింగయ్య పత్రిక ద్వారా ప్రకటన చేశారు.

## స్నేహ సేవ యూత్ ఆధ్వర్యంలో మహా అన్నదానం



**వరంగల్, అక్షిత బ్యూరో:**

14వ డివిజన్ పరిధి ఎన్టీఆర్ నగర్ లో గణపతి నవరాత్రి ఉత్సవాల సందర్భంగా స్నేహ సేవ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన గణపతి మండపం వద్ద సోమవారం మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు కార్యక్రమానికి వర్ధన్నపేట మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ముఖ్య అతిథిగా హాజరై గణపతికి పూజలు నిర్వహించిన అనంతరం, అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ గణపతి వేడుకలను శాంతియుతంగా జరుపుకోవాలని కోరారు. కార్యక్రమంలో స్థానిక నాయకులు ముడుసు నరసింహ, గంద్రతి భాస్కర్, కేతిరి రాజశేఖర్, కొత్తకొండ రాజు స్నేహ సేవ యూత్ అసోసియేషన్ గౌరవాధ్యక్షుడు కొత్తపల్లి యాదగిరి అధ్యక్షుడు భావండ్లపల్లి కిరణ్ కుమార్ ప్రతినిధులు నాయిని క్రిష్ణ, తేట్టే జనార్ధన్, కర్రు రాము, గోరంటాల శ్రావణ్, ఎండి అబ్దుల్లా, నాంద్రే సదయ్య, వల్లేపు తిరుపతి, గంద్ర శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

## మహిళా భద్రత, గౌరవానికి

# పోలీస్ శాఖ కృషి

**సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 01, అక్షిత న్యూస్:**




సమాజంలో మహిళలు ఎదుర్కొంటున్న వేదింపులు, సమస్యలపై పోలీసు వ్యవస్థ వారికి అండగా ఉంటుందని ఎస్పీ నరసింహ అన్నారు. సోమవారం స్త్రీ, శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో పని ప్రదేశంలో అత్యాచార, వేధింపుల నిరోధక చట్టం - 2013 సంబంధించి జిల్లా పోలీసు కార్యాలయంలో మహిళా పోలీసు, రక్షణ విభాగం అధికారులకు, సిబ్బందికి నిర్వహించిన శిక్షణ కార్యక్రమంలో ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ..... వేధింపులపై దైర్యంగా ఫిర్యాదు చేసి వాటి నిర్మూలనకు పాటుపడాలన్నారు. మహిళా పోలీస్ యూనిఫాం ధరించి రోడ్డు పై కనిపిస్తే ఆకతాయిల మదిలో అలజడి ఏర్పడుతుందని, తద్వారా భయం కలుగుతుందన్నారు. మహిళా సాధికారిత, శక్తి, చట్టాల అమలులో మహిళల పాత్ర, పని ప్రదేశం లో వేధింపులను నిరోధించడంలో బాగా పని చేయాలని సూచించారు. వివిధ ప్రాంతాలలో మహిళలు వేధింపులకు గురవుతున్నట్లు అనేక సందర్భాల్లో మీడియాలో చూపించడం పైన కూడా కేసులు నమోదు అవుతున్నాయన్నారు. మహిళల భద్రత, గౌరవానికి పోలీసు శాఖ కృషి చేస్తుందన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా మహిళా సంక్షేమ అధికారి దయానంద రాణి, భేటీ బచావో భేటీ పడావో నిర్వహుకురాలు చైతన్య, పోలీసు కార్యాలయం ఎఓ మంజు భార్గవి, జిల్లా మహిళా బరోసా సెంటర్ ఎస్ఐ మౌనిక, జిల్లా షీ టీమ్స్ ఎస్ఐ నీలిమ, బరోసా సెంటర్ లీగల్ అడ్వైజరీ జ్యోతి, కరుణశ్రీ, సిబ్బంది పాల్గొన్నారు.

**ఆరోగ్యం పట్ల జాగ్రత్తలు పాటించాలి**

పోలీస్ అధికారులు, సిబ్బంది తమ ఆరోగ్యం పట్ల జాగ్రత్త వహించాలని ఎస్పీ నరసింహ సూచించారు. సోమవారం పోలీస్ సాలరీ ప్యాకేజీ ఎస్బిఐ బ్యాంక్ అకౌంట్ ఇన్స్యూరెన్స్ ద్వారా రూ. 10 లక్షల ఇన్స్యూరెన్స్ చెక్ ను ఇటీవల కోదాడ ట్రాఫిక్ పోలీస్ స్టేషన్ నందు పని చేస్తూ రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కానిస్టేబుల్ రాంబాబు కుటుంబానికి అందజేశారు.

## సందర్శకుల కోసం సీపీ క్యాంపు కార్యాలయంలో

# ప్రత్యేక లౌంజ్ ప్రారంభం

**వరంగల్, అక్షిత బ్యూరో:**




వరంగల్ పోలీస్ కమిషనర్ క్యాంపు కార్యాలయంలో సీపిని కలిసేందుకు వచ్చే సందర్శకుల కోసం ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన గది (లౌంజ్)ని వరంగల్ పోలీస్ కమిషనర్ సన్‌ప్రీత్ సింగ్ సోమవారం ప్రారంభించారు.

సందర్శకులకు సౌకర్యవంతమైన వాతావరణం కల్పించడమే లక్ష్యంగా ఈ లౌంజ్ ఏర్పాటు చేయబడింది. ఇందులో కూర్చునే సౌకర్యాలు, త్రాగునీటి సదుపాయం, పత్రికలు వంటి అవసరమైన సౌకర్యాలు కల్పించబడ్డాయి.

ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ %–% "ప్రజలు పోలీస్ కార్యాలయానికి వచ్చే సందర్భంలో వేచి ఉండే సమయంలో ఇబ్బందులు పడకుండా ఉండేందుకు ఈ లౌంజ్ ఉపయోగపడుతుంది. ప్రజలకు సౌకర్యం కల్పించడం మా ప్రాధాన్యత" అని అన్నారు. ఈ కార్యక్రమంలో అదనపు డీసీపీ లు రవి, ప్రభాకర్ రావు, శ్రీనివాస్, ఏసీపీలు జితేందర్ రెడ్డి, నాగయ్య, డేవిడ్ రాజు తో ఇతర పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# ముందస్తుగా ఆశా వర్కర్లను అరెస్ట్



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

ఆశా వర్కర్లు తమ వేతనాన్ని 18 వేల రూపాయలు పెంచాలని కోరుతూ ,శాంతియుతంగా పోరాటం చేస్తున్న, ఆశా వర్కర్లను పోలీసులు అక్రమ అరెస్టులు, అమానుషమని ఆశా వర్కర్లు అన్నారు. సోమవారం మండల కేంద్రంలోని పోలీస్ స్టేషన్లో పోలీసులు, ఆశా వర్కర్లను అక్రమంగా ముందస్తు అరెస్టు నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గడచిన కొన్ని సంవత్సరాలుగా ఆశ వర్కర్లకు 18 వేల రూపాయల జీతం కావాలని ప్రభుత్వం పై, డిమాండ్ చేయగా ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి కూడా వేతనాన్ని పెంచుతామని, ఎన్నికల్లో గెలిచి, నేటి వరకు కూడా పెంచలేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆశా వర్కర్లకు డాక్టర్ల కంటే పనులు భారమైనప్పటికీ, కనీసం రోజుకు 500 రూపాయలు కూడా గిట్టక పోవడం దారుణమని అన్నారు. ముఖ్యమంత్రి తక్షణమే స్పందించి ఆశా వర్కర్లకు కనీస వేతనం 18 వేల రూపాయలు పెంచే విధంగా కృషి చేయాలని వారు కోరారు. శాంతియుతంగా నిరసనలు తెలియ జేస్తున్నప్పటికీ పోలీసులు ఉదయమే వచ్చి, అరెస్టు చేయడం బాధాకరమని అన్నారు. ఈ కార్యక్రమంలో మండల ఆశ వర్కర్లు కొమ్ము విజయ, మాసం పల్లి మాధవి, బొబ్బల మహేశ్వరి, వేముల ఏకలక్ష్మి, చింతల శైలజ, జంపాల స్వరూప తదితరులు పాల్గొన్నారు.




## వుమెన్స్ వరల్డ్ కప్-2025 విజేతకు భారీగా ప్రైజ్‌మని

# ప్రకటించిన ఐసీసీ..!

**న్యూఢిల్లీ:** త్వరలో ప్రారంభం కానున్న ఐసీసీ వుమెన్స్ వన్డే వరల్డ్ కప్-2025 విజేతకు భారీ ప్రైజ్‌మనీ ఇవ్వనున్నట్లు ఐసీసీ ప్రకటించింది. ఈసారి చాంపియన్‌గా నిలిచే జట్టుకు ఏకంగా 4.48 మిలియన్ డాలర్లు (సుమారు రూ.39.55కోట్లు) ఇవ్వనున్నట్లు వెల్లడించింది. గత ఎడిషన్‌లో ప్రైజ్‌మనీ 1.32 మిలియన్ డాలర్లు (రూ.11.65కోట్లు) ప్రైజ్‌మనీ కంటే దాదాపు నాలుగు రెట్లు పెంచుతూ నిర్ణయం తీసుకున్నది. ఈ ఏడాది సెప్టెంబర్ 30 నుంచి నవంబర్ 2 వరకు భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్న ఈ 13వ ఎడిషన్‌లో మొత్తం ఎనిమిది జట్లు బరిలోకి దిగనున్నాయి.



**మెన్స్ టీమ్ కంటే ఎక్కువగా..**

ఈ టోర్నీ మొత్తం ప్రైజ్‌మనీ 13.88 మిలియన్ యూఎస్ డాలర్ల (సుమారు రూ.122.5కోట్లు). ఇది 2022లో న్యూజిలాండ్‌లో జరిగిన చివరి ప్రపంచ కప్ (3.5 మిలియన్ డాలర్లు అంటే రూ. 31 కోట్లు) కంటే దాదాపు మూడు రెట్లు ఎక్కువ. ఈ ప్రైజ్‌మనీ 2023 మెన్స్ ప్రపంచ కప్ (10 మిలియన్ డాలర్లు అంటే రూ. 88.26 కోట్లు) కంటే కూడా ఎక్కువ కావడం విశేషం. 2023లో మెన్స్ వన్డే ప్రపంచ కప్ విజేత జట్టు ఆస్ట్రేలియాకు రూ.33.31 కోట్ల ప్రైజ్‌మనీ అందుకోగా.. రన్నరప్‌గా నిలిచిన భారత్‌కు రూ.16.65 కోట్లు దక్కాయి. మహిళల వన్డే ప్రపంచ కప్ విజేత మొత్తం దీని కంటే చాలా ఎక్కువ. అయితే, ఐసీసీ వుమెన్స్ వరల్డ్ కప్ ప్రైజ్‌మనీ పెంచడం వెనుక ప్రధాన ఉద్దేశం వుమెన్స్ క్రికెట్‌కు సైతం ప్రజాదరణ కల్పించడంతో పాటు పరుషులతో పాటు సమానంగా గౌరవం ఇవ్వడమే.

**ఎవరికి ఎంత ప్రైజ్‌మనీ..**

ఈ సారి వుమెన్స్ వరల్డ్ కప్‌లో విజేత జట్టుకు 4.48 మిలియన్ డాలర్లు (రూ.39.55 కోట్లు) ఇవ్వనుండగా.. రన్నరప్‌గా నిలిచే జట్టుకు 2.24 మిలియన్ డాలర్లు (రూ.19.77 కోట్లు) ఇవ్వనుంది. ఇక సెమీఫైనల్‌లో ఓడిన పోయిన జట్లకు ఒక్కొక్కరికి 1.12 మిలియన్ డాలర్లు (రూ.9.89 కోట్లు) ఇస్తారు. గ్రూప్ దశలో గెలిచిన జట్లకు ఒక్కో మ్యాచ్‌కు 34,314 డాలర్లు (రూ.30.29 లక్షలు).. ఐదు, 6వ స్థానాల్లో నిలిచే జట్లకు రూ.62లక్షల వరకు.. 7వ, 8వ స్థానాల్లో నిలిచిన జట్లకు రూ. 24.71లక్షలు.. టోర్నీలో పాల్గొనే అన్ని జట్లకు రూ. 22లక్షలు ఐసీసీ ఇవ్వనుంది. ఈ ఏడాది ఐసీసీ వుమెన్స్ వన్డే వరల్డ్ కప్‌కు భారత్-శ్రీలంక సంయుక్తంగా ఆతిథ్యం ఇవ్వనున్నారు. భారత్‌లోని గౌహతి, ఇండోర్, నవీ ముంబయి, విశాఖపట్నం, శ్రీలంక కొలంబోలోని ఐదు వేదికల్లో జరుగుతాయి.

ICC WOMEN'S CRICKET WORLD CUP INDIA 2025

**చారిత్రాత్మకమన్న జై షా..**

ఐసీసీ అధ్యక్షుడు జై షా ప్రైజ్‌మనీ పెంచడాన్ని మహిళల క్రికెట్ దిశగా ఓ చారిత్రాత్మక ముందడుగుగా అభివర్ణించారు. ఈ ప్రకటన మహిళల క్రికెట్ ప్రయాణంలో ఒక మైలురాయిగా నిలుస్తుందని.. ప్రైజ్‌మనీ నాలుగు రెట్లు పెరుగడంతో క్రీడ దీర్ఘకాలిక వృద్ధికి తమ నిబద్ధతను ప్రతిబింబిస్తుందన్నారు. మహిళా క్రికెటర్లు క్రికెట్‌ను వృత్తిగా కొనసాగించిన సమయంలో.. పురుషులతో సమాన గౌరవం, అవకాశాలు లభిస్తాయని నమ్మకంగా ఉండాలని ఐసీసీ సందేశం ఇస్తుందని స్పష్టం చేస్తుందన్నారు. ఈ మార్పు రాబోయే తరం మహిళా క్రీడాకారులు, అభిమానులకు స్ఫూర్తినిస్తుందని.. ప్రపంచవ్యాప్తంగా మహిళా క్రికెట్‌ను కొత్త శిఖరాలకు తీసుకెళుతుందని ఐసీసీ పేర్కొంది.

## కేంద్రమంత్రి కుమారుడికి

# క్రికెట్ బోర్డు పగ్గాలు..

**పిన్నవయస్కుడిగా రికార్డు..?**



**న్యూఢిల్లీ:** రాజకీయ నాయకుల వారసులు క్రికెట్‌లో పెత్తనం చెలాయించడం చూస్తున్నాం. కేంద్ర హోం మంత్రి అమిత్ షా కుమారుడు జై షా బీసీసీఐ కార్యదర్శి నుంచి ఇప్పుడు అంతర్జాతీయ క్రికెట్ మండలి ఛైర్మన్ కుర్చీపై కూర్చోబోతున్నాడు. రాష్ట్రస్థాయి బోర్డుల్లోనూ పలువరు రాజకీయ పెద్దల కుమారులు అధ్యక్ష స్థానంలో ఉన్నారు. తాజాగా కేంద్ర మంత్రి జ్యోతిరాదిత్య సింధియా కుమారుడు మహనార్యమణ్ సింధియా మధ్యప్రదేశ్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా ఎంపికయ్యాడు. గత పదేళ్లుగా వీళ్ల కుటుంబ సభ్యులే ఎంపీ క్రికెట్‌ను శాసిస్తున్నారు. ఇప్పుడు మూడోతరం ప్రతినిధిగా మహనార్యమణ్ బాధ్యతలు చేపట్టనున్నాడు.

మధ్యప్రదేశ్ క్రికెట్ సంఘం అధ్యక్షుడిగా మహనార్యమణ్‌ను సోమవారం సభ్యులు ఎన్నుకున్నారు. ఎంపీసీఏ బాస్‌గా 29 ఏళ్ల సింధియా ఏకగ్రీవంగా ఎంపికైనట్టు చీఫ్ అడ్మినిస్ట్రేటర్ రోహిత్ పండిట్ వెల్లడించాడు. దాంతో.. అత్యంత చిన్నవయసులోనే బోర్డు పగ్గాలు చేపట్టిన సింధియా సరికొత్త చరిత్ర లిఖించాడు.

68 ఏళ్ల ఆ రాష్ట్ర క్రికెట్ చరిత్రలో ఎవరికీ సాధ్యంకాని రికార్డును మహనార్యమణ్ సొంతం చేసుకున్నాడు. గత మూడేళ్లుగా మహనార్యమణ్ మధ్యప్రదేశ్ క్రికెట్ కార్యకలాపాల్లో చురుకుగా పాల్గొంటున్నాడు. 2022లో అడు జీడీసీఏ ఉపాధ్యక్షుడిగా.. ఎంపీసీఏ జీవితకాల సభ్యుడిగా ఎంపికయ్యాడు. ఇంతకుముందు వీళ్ల తాత మధ్వవ్‌రావు సింధియా .. ఆ తర్వాత జ్యోతిరాదిత్య సింధియా ఎంపీసీఏ అధ్యక్షులుగా సేవలందించారు.

# ఒలింపిక్స్ పతకమే టార్గెట్..

**రైజింగ్ షూటర్ తనిష్క్**



**హైదరాబాద్:** తెలంగాణ యువ షూటర్ తనిష్క్ మురళీధర్ నాయుడు టాప్ షూటర్‌గా ఎదుగుతున్నాడు. ఈ హైదరాబాదీ క్రీడాకారుడు తాజాగా ముగిసిన ఆసియా జూనియర్స్ షూటంగ్ చాంపియన్‌షిప్‌లో రెండు పతకాలు సాధించాడు. ఒలింపిక్స్‌లో పతకమే టార్గెట్‌గా తనిష్క్ తన ట్యాలెంట్‌కు పదును పెడుతున్నాడు. కజకిస్తాన్‌లోని షిమ్‌కెంట్‌లో జరిగిన ఆసియా షూటింగ్ పోటీల్లో అతను 25 మీటర్ల స్టాండర్డ్ పిస్తోల్ వ్యక్తిగత, టీమ్ ఈవెంట్‌లో కాంస్య పతకాలు సాధించాడు. గత రెండేళ్ల నుంచి టాప్ ఫామ్‌లో ఉన్న ఆ షూటర్ ఇప్పుడు ఒలింపిక్స్‌ను టార్గెట్‌గా పెట్టుకున్నాడు. ప్రస్తుతం జూనియర్ స్థాయిలో ఆడుతున్న అతను.. త్వరలోనే సీనియర్స్ కేటగిరీలోకి ఎంట్రీ ఇవ్వనున్నాడు.

హైదరాబాద్‌లో ఉన్న ఒలింపిక్ షూటర్ గగన్‌నారంగ్ అకాడమీలో తనిష్క్ శిక్షణ పొందుతున్నాడు. గన్ ఫర్ గ్లోరీ అకాడమీ నుంచి తనిష్క్ రాటుదేలుతున్నాడు. ఒలింపిక్స్‌లో ప్రాతినిధ్యం వహించడమే కాదు.. ఆ మెగా ఈవెంట్‌లో దేశానికి పతకాన్ని తీసుకురావాలన్న కాంక్షతో ట్రైనింగ్ తీసుకుంటున్నట్లు తనిష్క్ చెప్పాడు. నమస్తే తెలంగాణతో మాట్లాడిన తనిష్క్.. ఇటీవల ముగిసిన ఆసియా చాంపియన్‌షిప్ ఫలితంపై సంతోషం వ్యక్తం చేశాడు. తన ప్లానింగ్, ప్రిపరేషన్ గురించి అతను వెల్లడించాడు. చాలా నిలకడగా, ఫోకస్డ్‌గా షూటింగ్ ప్రాక్టీస్ కొనసాగిస్తున్నట్లు తనిష్క్ తెలిపాడు.

ఖేలో ఇండియా, ప్రాజెక్టు లీప్ ప్రస్తుతం స్పాన్సర్‌షిప్ కల్పిస్తున్నాయన్నాడు. మునుముందు మరింత ప్రోత్సాహం లభిస్తే, షూటింగ్ ఫీల్డ్‌లో మరిన్ని పతకాలు గెలవడం ఖాయమని తనిష్క్ చెప్పాడు. తనిష్క్ తండ్రి శ్రీనివాస్ రావు. ఆయన భారతీయ నౌకాదళంలో పనిచేసి రిటైర్ అయ్యారు.




## బిజినెస్ Business

# ఆల్‌టైమ్ గరిష్ఠానికి బంగారం, వెండి ధరలు..!

**తులం ఏకంగా రూ.1.5లక్షలు..!**

**న్యూఢిల్లీ:** బంగారం ధరలు, వెండి ధరలు భారీగా పెరుగుతున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా భారత్‌లో రికార్డు స్థాయికి చేరుకుంటున్నాయి. ఎంసీఎక్స్‌లో బంగారం ధర పాత రికార్డులన్నీ బద్దలు కొడుతూ సరికొత్త రికార్డులను నెలకొల్పింది. సెప్టెంబర్ ఒకటిన పసిడి, వెండి ఆల్‌టైమ్ గరిష్ఠ స్థాయికి చేరుకున్నాయి. ఇండియా బులియన్ అండ్ జ్యువెలర్స్ అసోసియేషన్ నిపుణులు పేర్కొంటున్నారు. ఈ క్రమంలో ఈ ఏడాది బంగారం తులానికి రూ.1.08లక్షల వరకు పెరిగే అవకాశం ఉందని అంచనా వేస్తున్నారు. అదే సమయంలో వెండి ధర కూడా కిలోకు రూ.1.30లక్షలు చేరుకునే అవకాశం ఉంటుందని అంచనా వేస్తున్నారు. ఈ ఏడాది అంటే జనవరి ఒకటో తేదీ నుంచి ఇప్పటి వరకు 24 క్యారెట్ల బంగారం ధర రూ. 76,162 నుంచి రూ.1,04,792కి పెరిగింది. ఈ సమయంలో మొత్తం బంగారం ధర




ప్రకారం.. సోమవారం బంగారం రూ.2,404 పెరిగి తులం ధర రూ. 1,04,792కి చేరుకుంది. మరోవైపు, వెండి ధర రూ.5,678 పెరిగి కిలోకు రూ.1,23,250కి పెరిగింది. సోమవారం బంగారం, వెండి ధరలు పెరగడానికి కారణం యూఎస్ డాలర్ బలహీనపడడం, సెప్టెంబర్‌లో ఫెడరల్ రిజర్వ్ వడ్డీ రేటు తగ్గించే అంచనాలు, ట్రంప్ సుంకాలకు సంబంధించిన అనిశ్చితి నేపథ్యంలో బంగారం ధరలు పెరిగినట్లు మార్కెట్ వర్గాలు తెలిపాయి. యూఎస్ సుంకాల కారణంగా భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు బంగారానికి దన్నుగా నిలుస్తున్నాయని.. ఈ క్రమంలో డిమాండ్ పెరుగుతోందని రూ.28,360 వరకు పెరిగింది. అదే సమయంలో వెండి కిలోకు రూ.86,017 నుంచి రూ.1,23,250కి చేరుకుంది. ఏకంగా రూ.37,233 ధర పెరిగింది. గతేడాది బంగారం రూ.12,810 పెరగడం విశేషం. ప్రస్తుతం ఢిల్లీలో 24 క్యారెట్ల తులం పసిడి ధర రూ.1,06,030 ఉండగా.. 22 క్యారెట్ల గోల్డ్ ధర రూ.97,200 గా ఉన్నది. ఇక ముంబయి నగరంలో 24 క్యారెట్ల పుత్తడి రూ. 1,05,880 ఉండగా.. 22 క్యారెట్ల బంగా రం ధర రూ.97,050 వద్ద ట్రేడవుతుంది. కోల్‌కతాలో 24 క్యారెట్ల బంగారం ధర రూ.1,05,880 ఉండగా.. 22 క్యారెట్ల పసిడి ధర రూ.97,050 వద్ద కొనసాగుతుంది.

## లాభాల్లో ముగిసిన

# స్టాక్ మార్కెట్లు..

**సెన్సెక్స్ 600 పాయింట్లు జంప్..!**

**ముంబై:** దేశీయ స్టాక్ మార్కెట్లు సోమవారం లాభాల్లో ముగిశాయి. అన్నిరంగాల్లో కొనుగోళ్లు కనిపించడంతో మార్కెట్లు పుంజుకున్నాయి. నిఫ్టీ ఆటో ఇండెక్స్ 2.7శాతం పెరగడంతో మార్కెట్‌కు దన్నుగా నిలిచింది. క్రితం సెషన్‌తో పోలిస్తే బెంచ్ సెన్సెక్స్ 79,828.99 పాయింట్ల వద్ద లాభాల్లో మొదలైంది. ఇంట్రాడేలో 79,818.38 పాయింట్ల కనిష్టానికి చేరిన సెన్సెక్స్.. గరిష్టంగా 80,406.84 పాయింట్లకు చేరింది. చివరకు 554.84 పాయింట్ల లాభంతో 80,364.49 వద్ద ముగిసింది.

నిఫ్టీ 198.20 పాయింట్లు పెరిగి 24,625.05 వద్ద స్థిరపడింది. ట్రేడింగ్‌లో దాదాపు 2,681 షేర్లు లాభపడగా.. 1,320 షేర్లు నష్టపోయాయి. నిఫ్టీలో బజాజ్ ఆటో, మహీంద్రా అండ్ మహీంద్రా, టాటా మోటార్స్, హీరో మోటార్స్, ఐచర్ మోటార్స్ లాభపడగా.. సన్ ఫార్మా, ఐటీసీ, హెచ్‌యూఎల్, టైటాన్ కంపెనీ, రిలయన్స్ నష్టపోయాయి. రంగాలవారీగా చూస్తే నిఫ్టీ ఆటో 2.7శాతం వృద్ధిని నమోదు చేసింది. ఆ తర్వాత కన్స్యూమర్ డ్యూరబుల్స్ 2.2 శాతం పెరిగాయి. మిడ్ క్యాప్ 2 శాతం, స్మాల్-క్యాప్ సూచీ 1.7 శాతం పెరిగాయి. ఐటీ, మెటల్, ఎనర్జీ, ఆయిల్, గ్యాస్ సూచీలు ఒక్కొక్కటి 1.3శాతం నుంచి 1.6 శాతానికి పైగా పెరిగాయి. బ్యాంకులు, ఫైనాన్షియల్ సూచీలు మోస్తరు లాభాలను నమోదు చేశాయి. మరోవైపు ఎఫ్ఎంసీజీ ఫ్లాట్‌గా ముగిసింది. ఫార్మా, మీడియా స్వల్పంగా పతనమైంది.



# చిన్న స్వీట్ షాప్‌కు రూ.141 కోట్ల ట్యాక్స్ నోటీస్..

**షాప్ ఓనర్ షాక్..!**




**లక్నో:** చిన్న స్వీట్ షాప్ నిర్వహిస్తున్న ఓ చిరువ్యాపారికి ఏకంగా రూ.141 కోట్ల పన్ను నోటీస్ జారీ అయ్యింది. దాంతో ఆ షాప్ ఓనర్ షాక్‌కు గురయ్యాడు. ఈ ఘటన ఇటీవల ఉత్తరప్రదేశ్‌లో జరిగింది. యూపీలోని బులంద్‌షహర్ ప్రాంతంలో ఓ చిన్న స్వీట్ దుకాణం నడుపుతున్న సుధీర్ అనే వ్యక్తికి రూ.141 కోట్లకు పైగా అమ్మకాలపై ఆదాయపు పన్ను విభాగం అధికారుల నుంచి వచ్చిన నోటీసు చూసి కంగుతిన్నాడు.

వెంటనే పోలీస్‌స్టేషన్‌కు పరుగులు తీసి ఫిర్యాదు చేశాడు. తనకు సంబంధంలేని కంపెనీ అమ్మకాలపై 2022లో కూడా సీజీఎస్టీ కార్యాలయం నుంచి పన్ను నోటీస్ అందిందని, ఆ కంపెనీలతో తనకు ఎలాంటి సంబంధం లేదని అప్పుడే పన్ను విభాగ అధికారులకు వివరించానని తెలిపాడు. మళ్లీ జూలై 10న తాను రూ.141 కోట్ల అమ్మకాలు చేసినట్లు మరో నోటీస్ వచ్చిందన్నాడు. ఆ నోటీస్‌లో తన పేరు, చిరునామా, పాన్ నంబర్ ఉండటమే కాకుండా.. తాను ఢిల్లీలో ఆరు కంపెనీలను నడుపుతున్నట్లు ఉందని చెప్పాడు.

అయితే దీనిపై బాధితుడి ఫిర్యాదు ఆధారంగా కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు పోలీసులు తెలిపారు. కొందరు ఆర్థిక, సైబర్ నేరగాళ్లు బ్యాంకు ఖాతాలు తెరవడానికి, షెల్ కంపెనీలను సృష్టించడానికి, రుణాలు పొందడానికి లేదా పన్నులు ఎగవేసేందుకు ఎవరైనా మరొక వ్యక్తి పాన్ వివరాలను చట్టవిరుద్ధంగా ఉపయోగిస్తుంటారని అధికారులు వెల్లడించారు. ఇటువంటి మోసాలు పన్ను నోటీసులు వచ్చినప్పుడో లేదంటే రికవరీ కాల్స్ వచ్చినప్పుడో బయటపడుతుందని చెప్పారు.

కాబట్టి ప్రజలు తమ పాన్‌కార్డు వివరాలను బయటి వ్యక్తులతో పంచుకోవద్దని, తమ క్రెడిట్ నివేదికలను క్రమం తప్పకుండా తనిఖీ చేసుకుంటూ ఉండాలని సూచించారు. పాన్ కార్డును ఆధార్‌తో లింక్ చేయడం వల్ల ఇలాంటి మోసాలను చాలావరకు అరికట్టవచ్చని సూచించారు. ఇదిలావుంటే ఇటీవల ఉత్తరప్రదేశ్‌కు చెందిన ఓ పారిశుద్ధ్య కార్మికుడికి కూడా రూ.34 కోట్ల అమ్మకాలపై పన్ను చెల్లించాలని నోటీసులు అందాయి. దాంతో అతడు పోలీసులకు ఫిర్యాదు చేశాడు.

## కామ్రేడ్ ఎర్ర లక్ష్మయ్య మృతి బాధాకరం

**పి ఏ పల్లి, అక్షిత ప్రతినిధి :**



కామ్రేడ్ ఎర్ర లక్ష్మయ్య మృతి బాధాకరమని సిపిఐ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు నర్సింహారెడ్డి, కలకొండ కాంతయ్య అన్నారు. గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం అకాలమరణం చెందిన సిపిఐ పి.ఏ పల్లి మండల మాజీ కార్యదర్శి కామ్రేడ్ ఎర్ర లక్ష్మయ్య గారి భౌతికాయంపై ఎర్రజెండా కప్పి,పూలమాల వేసి నివాళులర్పించి అనంతరం వారి కుటుంబ సభ్యులను పరమర్శించారు. వారితో పాటు మండల కార్యదర్శి కుంభం జయరాములు,జిల్లా కౌన్సిల్ సభ్యులు గుమ్మకొండ వెంకటేశ్వర్ రెడ్డి, పల్లా రంగారెడ్డి, ఏఐఎస్ఎఫ్ జిల్లా అధ్యక్షులు వలమల్ల ఆంజనేయులు,మండల సహాయ కార్యదర్శి నూనె కాంతారావు,నాయకులు పాల్వాయి రంగారెడ్డి, కల్లు చరణ్ రెడ్డి,వాల్య నాయక్ తదితరులు వున్నారు.

## ముఖ్యమంత్రి పర్యటన - కొత్తగూడెం జిల్లాలో ట్రాఫిక్ డైవర్షన్ అమలు



**భద్రాద్రి కొత్తగూడెం / అక్షిత ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి భద్రాద్రి కొత్తగూడెం పర్యటన సందర్భంగా ట్రాఫిక్ డైవర్షన్ అమలు చేయనున్నట్లు కొత్తగూడెం డీఎస్పీ రెహమాన్ ఒక ప్రకటనలో తెలిపారు. చంద్రుగొండ మండలంలో మూడవ తేదీన జరగనున్న ముఖ్యమంత్రి పర్యటనలో వాహనదారులకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా ట్రాఫిక్ నియంత్రణ చర్యలు చేపట్టినట్లు ఆయన వివరించారు.

ఈ సందర్భంగా ఆయన తెలిపారు వి ఎం బంజర నుండి చంద్రుగొండ మీదుగా కొత్తగూడెం వైపు వచ్చే వాహనాలు కల్లూరు, తల్లాడ, ఏన్కూరు, జూలూరుపాడు మీదుగా కొత్తగూడెం చేరుకోవాల్సి ఉంటుందని, అదే విధంగా కొత్తగూడెం నుండి వి ఎం బంజర వైపు వెళ్ళే వాహనదారులు జూలూరుపాడు, ఏన్కూరు, తల్లాడ, కల్లూరు మీదుగా ప్రయాణించాలని సూచించారు.

డీఎస్పీ రెహమాన్ మరింతగా వెల్లడిస్తూ ఈ ట్రాఫిక్ డైవర్షన్ సెప్టెంబర్ 3న ఉదయం 10 గంటల నుండి సాయంత్రం 5 గంటల వరకు అమలులో ఉంటుందని తెలిపారు. ముఖ్యమంత్రి పర్యటనలో వాహనదారుల ప్రయాణానికి ఎలాంటి ఆటంకాలు లేకుండా ఉండేందుకు పోలీసులు చేపడుతున్న ఈ నియంత్రణ చర్యలకు ప్రజలు సహకరించాలని ఆయన విజ్ఞప్తి చేశారు.

## పుస్తక పఠనం ద్వారా యువతకు మేధాశక్తి పెరుగుతుంది

**రాష్ట్ర హెడ్ సి కె నరసింహా చారి**

**చేర్యాల అక్షిత ప్రతినిధి:**



చేర్యాల మండలంలోని నాగపురి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో సోమవారం రీడ్తాన్ కార్యక్రమమును నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ సహకారంతో రాష్ట్ర విద్యాశాఖ సమన్వయంతో 'రూమ్ టు రీడ్' అనే స్వచ్ఛంద సంస్థ సెప్టెంబరు ఒకటో తేదీ నుండి 15వ తేదీ వరకు మారథాన్ అనే కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నారు. ఇందులో భాగంగా తెలంగాణ రాష్ట్ర హెడ్ సి కె నరసింహ చారి పాఠశాలకు విచ్చేసి విద్యార్థులచే ఉదయం 11 గంటల నుండి 11: 30 వరకు పుస్తక పఠనం చేయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పుస్తక పఠనం ఒక మంచి, గొప్ప అలవాటని, ఇది పాఠకులకు ఎంతో మేధాశక్తిని పెంపొందించుతుందని అన్నారు. దీనిని ప్రతి పాఠశాలలో ప్రతిరోజు ప్రతి విద్యార్థితో పాటు ఉపాధ్యాయులందరూ పుస్తక పఠనం అలవాటు చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ప్రపంచంలో 27 దేశాల్లో మరియు మనదేశంలో 14 రాష్ట్రాల్లో అమలు చేస్తున్నామని అన్నారు. సిద్దిపేట జిల్లాలో ప్రస్తుతం 30 పాఠశాలల్లో అమలు జరుగుతుందని అందులో భాగంగా చేర్యాల మండలంలో ఏడు పాఠశాలల్లో అమలు పరుస్తున్నామని తెలిపారు. ఈ రీడింగ్ వల్ల యువకుల్లో, విద్యార్థుల్లో శ్రవణ మరియు జీవన నైపుణ్యాలు మెరుగవుతాయని తెలిపారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం ఎలుకట్టె ఐలయ్య, ఉపాధ్యాయులతో కలిసి కేఎన్ చారి ని ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు ఎస్ కృష్ణమూర్తి టి పద్మ, ఏ విజయ్ కుమార్, జి ప్రకాష్ రెడ్డి, సిహెచ్ యాదగిరి, కే స్వర్ణ కుమార్, జి శ్రీధర్, ఎం శ్రీనివాసరావు, బీ ధనలక్ష్మి, ఎండి ఉమర్, మంజుల తదితరులు పాల్గొన్నారు.

## రాష్ట్రంలో భారీ వర్షాలపై సమీక్ష నిర్వహించిన సీఎం

**వీడియో కాన్ఫరెన్స్ లో పాల్గొన్న వరంగల్ జిల్లా అధికారులు**



**వరంగల్, అక్షిత బ్యూరో:**

భారీ వర్షాలు, వరద సహాయక చర్యలపై సోమవారం డా. బి.ఆర్. అంబేద్కర్ సచివాలయం నుండి అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పి లతో సీఎం రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మంత్రులు తుమ్మల నాగేశ్వరరావు, పొంగులేటి శ్రీనివాసరెడ్డి, ఉత్తమ్ కుమార్ రెడ్డి, సీతక్క, కోమటిరెడ్డి వెంకట రెడ్డి, జూపల్లి కృష్ణా రావు, వివేక్ వెంకటస్వామి, అడ్లూరి లక్ష్మణ్ కుమార్, సీఎం సలహాదారు వేం నరేందర్ రెడ్డి, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు వివిధ విభాగాల ఉన్నతాధికారులు. ఈ వీడియో కాన్ఫరెన్స్ కు వరంగల్ కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలు నుండి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, డిసిపి అంకిత్ కుమార్, అదనపు కలెక్టర్ సంధ్యారాణి, సంబంధిత జిల్లా అధికారులు పాల్గొన్నారు.

## సిపిఎస్ విధానాన్ని రద్దు చేయాలి:టీజీఇ జేఏసీ

**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :**



ఉద్యోగ, ఉపాధ్యాయుల పాలిట శాపంగా మారిన నూతన పెన్షన్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలంటూ టీజీ యిజెఎసి పిలుపులో భాగంగా వేంసూరు మండలం వ్యాప్తంగా వివిధ పాఠశాలల్లో ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు ధరించి విధులకు హాజరు కావడం జరిగింది.భోజన విరామ సమయంలో నిరసన ప్రదర్శనలు నిర్వహించి కొత్త పెన్షన్ విధానాన్ని రద్దు చేసేంతవరకు విశ్రమించబోమని , దశాబ్దాల పాటు ప్రభుత్వ సర్వీసులో ఉన్నప్పటికీ పెన్షన్ రాకపోవడం వల్ల విశ్రాంత ఉపాధ్యాయులు, వారి కుటుంబ సభ్యులు విపత్కర పరిస్థితులు ఎదుర్కొంటున్నారనీ, కేంద్ర ప్రభుత్వం పి ఎఫ్ ఆర్ డి ఏ చట్టాన్ని రద్దుచేసి ఓ పి ఎస్ విధానాన్ని పునరుద్ధరించాలనీ అదేవిధంగా రాష్ట్ర, కాంగ్రెస్ ప్రభుత్వం మ్యానిఫెస్టోలో చెప్పిన ప్రకారం పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని ఈ సందర్భంగా కోరడం జరిగింది..

ఈ నిరసన ప్రదర్శనలలో వేంసూరు మండలంలోని ఉన్నత మరియు ప్రాథమికోన్నత ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# బతుకమ్మ వేడుకలు స్వాగతనీయం



**రాణిరుద్రమ, సమ్మక్క, సారక్క, చాకలి ఐలమ్మ, హజారే మంగమ్మ వంటి ధీనవనితలొచ్చిన నేల ఓరుగల్లు**

**వరంగల్,అక్షిత బ్యూరో:**

ఆడబిడ్డల పోరుగడ్డ వరంగల్ లో టూరిజం శాఖ ఆధ్వర్యంలో తొలి బతుకమ్మ వేడుకలు నిర్వహించడం స్వాగతనీయమని రాష్ట్ర అటవీ, పర్యావరణ, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ అభిప్రాయపడ్డారు.

రాణిరుద్రమ, సమ్మక్క, సారక్క, చాకలి ఐలమ్మ, హజారే మంగమ్మ వంటి ధీనవనితలు వచ్చి నేల ఓరుగల్లు అని ఆమె పేర్కొన్నారు. అటువంటి వరంగల్ జిల్లాలో టూరిజం శాఖ నిర్వహిస్తున్న బతుకమ్మ వేడుకలను మొదటిసారిగా నిర్వహించాలని నిర్ణయం తీసుకోవడం ప్రశంసానీయమని చెప్పారు. సోమవారం తన సహచర మంత్రులు జూపల్లి కృష్ణారావు, ధనసరి అనసూయ సీతక్క, టూరిజం కార్పొరేషన్ ఎండి వల్లూరి క్రాంతి, సాంస్కృతిక విభాగం సంచాలకులు మామిడి హరికృష్ణ, బతుకమ్మ పండుగ నిర్వాహకురాలు దిల్లీశ్వరి పాల్గొన్నారు. అనంతరం బతుకమ్మ పోస్టరును విడుదల చేశారు. ఈ సందర్భంగా మంత్రి సురేఖ మాట్లాడుతూ... తెలంగాణ సంస్కృతీ, సాంప్రదాయాన్ని అంతర్జాతీయ స్థాయికి తీసుకెళ్లాలన్న లక్ష్యంతో రాష్ట్ర ప్రభుత్వం ముందుకెళ్తోందన్నారు. పూలతో దేవున్ని కొలిచే ఈ పండుగ ప్రపంచంలో మరెక్కడా లేని ప్రత్యేకత అని చెప్పుకొచ్చారు.

బతుకమ్మ కేవలం ఒక పండుగ కాదని, ఇది తెలంగాణ ఆత్మగౌరవ వేడుక అని సురేఖ వివరించారు. మహిళల భాగస్వామ్యం ఎక్కువగా ఉండే, సమాజాన్ని, కుటుంబాలను కలిపే పండుగ అని చెప్పారు. ప్రకృతి, పర్యావరణం, పూలతో మన బంధాన్ని ప్రతిబింబించేలా సంబరాలు చేస్తామన్నారు. ప్రతి తెలంగాణవాసి గుండెల్లో పూల పరిమళంలా నిలిచేలా ఉత్సవం చేస్తామన్నారు. మహిళలకు అత్యంత ప్రత్యేకమైన ఈ పండుగలో, ఎంగిలి పూలతో ప్రారంభించి తొమ్మిది రోజులు తీరొక్క పువ్వుతో బతుకమ్మ పేర్చి ఘనంగా జరుపుకుంటారన్నారు. బాధలను మరిచి, బంధువులతో కలిసి పాటలు పాడుతూ, కోలాటాలు, నృత్యాలతో ఉత్సాహంగా సాగే పండుగ బతుకమ్మ అని అన్నారు. బతుకమ్మ పండుగను పర్యాటక శాఖ ఆధ్వర్యంలో నిర్వహించడానికి ముందుకు రావడం అభినందనీయమన్నారు.

## అరెస్టులు చేయించడంలో ఉన్నంత శ్రద్ధ ప్రభుత్వానికి హామీలు నెరవేర్చడంలో ఎందుకు లేదు

**చలో హైదరాబాదును అడ్డుకున్న ప్రభుత్వం**

**అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరు**

**సిఐటియు ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్**



**ములుగు, అక్షిత బ్యూరో:**

అరెస్టులు చేయించడంలో ఉన్నంత శ్రద్ధ ప్రభుత్వానికి ఆశాల హామీలు నెరవేర్చడంలో ఎందుకు లేదని సిఐటియు ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. అరెస్టులు, నిర్బంధాలతో ఉద్యమాన్ని ఆపలేరని అన్నారు.

ఆశా వర్కర్లు పనిచేయడం లేదని పారితోషకాలు తగ్గించాలని వ్యతిరేకమైన విధానాన్ని తక్షణమే వెనక్కు తీసుకోవాలని పారిపోషకాలు తగ్గించకూడదని ప్రతి నెల ఇచ్చినట్టు నెల చివరి లో అకౌంట్లో వేయాలని కేంద్రం పెంచిన పారితోషికాలు యధావిధిగా రాష్ట్రంలో అమలు చేయాలని ఫిక్స్ వేతనం 18 వేలు నిర్ణయించాలని ఆరు నెలల పిఆర్సి బకాయిలు, లెప్రసీ,టీబీ, పల్స్ పోలియో పెండింగ్ డబ్బులు, యూనిఫామ్స్ వెంటనే ఇవ్వాలని ఆదివారం పండగ సెలవులు నిర్ణయించాలని ప్రతిపక్షంలో కాంగ్రెస్ ఉన్నప్పుడు ఇచ్చిన ప్రధాన హామీలు 50 లక్షల ఇన్సూరెన్స్ రిటైర్మెంట్ బెనిఫిట్స్, పెన్షన్ ప్రమోషన్స్, మట్టి ఖర్చులు తదితర హామీలు అమలు చేయాలని, ఆశా వర్కర్ల న్యాయమైన సమస్యలు పరిష్కరించాలని కోటి హైదరాబాద్ లో ఉన్న కమిషనర్ ఆఫీస్ ముందు శాంతి యుతంగా తలపెట్టిన ధర్నాకు బయలుదేరిన ములుగు జిల్లా వ్యాప్తంగా ఉన్న ఆశా కార్యకర్తలను, సిఐటియు నాయకులను ములుగు మంగపేట ఏటూరు నాగారం




హనుమకొండ, భద్రాద్రి కొత్తగూడెం ఇవే కాక ఆశాలు అని అనుమానం వస్తే రాష్ట్ర వ్యాప్తంగా ఎక్కడపడితే అక్కడ మార్గమధ్యం అని కూడా చూడకుండా పోలీసులతో అరెస్టులు చేయించి దిగ్బంధించడం, ఒకవైపు అనుమతులు ఇచ్చి మరొకవైపు అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసం అని సిఐటియు ములుగు జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్ ప్రభుత్వంపై మండిపడ్డారు.

ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒక విధానం అధికారంలో ఉన్నప్పుడు ఒక విధానం అవలంబించడం బూర్జువా పార్టీల లక్షణమని ఆయన అన్నారు. అధికారం లేనప్పుడు ఆశ, అంగన్వాడి ఇంకా అనేక రంగాల్లో పనిచేసే కార్మికులు ధర్నాలు, సమ్మెలు చేస్తుంటే మొసలి కన్నీరు కారుస్తూ ఇవి చేస్తాం అవి చేస్తాం మమ్మల్ని ఈ ఒక్కసారి ఓటేసి గెలిపించి చూడండి అని అనేక హామీలు ఇచ్చి అధికారంలోకి రాగానే ఇచ్చిన హామీలన్నీ మర్చిపోయి, నిర్బంధకాండ ప్రదర్శించడం ఈ పార్టీలకు వెన్నతో పెట్టిన విద్య అని ప్రభుత్వాన్ని ఎద్దేవా చేశారు.

ఎన్ని నిర్బంధాలు అరెస్టులు చేసిన కోటి కమిషనర్ ఆఫీస్ కు ఆశ వర్కర్లు వేలాదిగా కదిలివెళ్లి ధర్నాను జయప్రదం చేశారని, ఒక రబ్బరు బంతిని ఎంత గట్టిగా నేలకు కొట్టితే అంత ఎత్తుకు ఎగురుతున్నట్లు కార్మికుల్ని కర్షకుల్ని, ఉద్యోగుల్ని ప్రభుత్వం ఎంత రెచ్చగొడితే అంత రెచ్చిపోతారని ఈ ధర్నా సక్సెస్ ను బట్టి ప్రభుత్వం అర్థం చేసుకోవాలని ప్రభుత్వానికి దావూద్ హితవు పలికాడు.

## దుండిగల్‌లో నిమజ్జనానికి వెళ్లి విగత జీవులుగా మారారు తండ్రి కొడుకులు..

**అధికారుల పర్యవేక్షణ లోపంతోనే. సంఘటన స్థానికులు విమర్శలు.**

**బార్కేడులు ఏర్పాటు చేసి ఉంటే ఈ.ప్రమాదం జరిగేది కాదు ఆకుల సతీష్...**



**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పోలీస్ స్టేషన్ పరిధిలో దారుణం చోటుచేసుకుంది. వినాయక నిమజ్జనానికి వెళ్లి, విగత జీవులుగా మారారు తండ్రి కొడుకులు.స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం..దుండిగల్ గ్రామానికి చెందిన శ్రీనివాస్ ట్రాలీ ఆటో లో కూరగాయలు అమ్ముకుంటూ వ్యాపారం చేసుకుంటూ జీవనం సాగిస్తున్నాడు.

శ్రీనివాస్ కు 8 ఏళ్ళ క్రితం వివాహం జరిగగా,అతనికి ముగ్గురు సంతానం.అందులో పెద్ద కొడుకు జాన్ వెస్లి,మరో ఇద్దరు పిల్లలు.రాత్రి దుండిగల్ పెద్ద మోతి చెరువులో నిమజ్జనం చేసి ఆటోను వెనక్కి తిప్పి క్రమంలో ప్రమాదవశాత్తు చెరువులోకి దూసుకెళ్లింది ట్రాలీ.ఆటో.కనిపించకపోయేసరికి అందరూ ఇంటికి వెళ్లిపోయారనుకుని ఊరికి వెళ్లారు..ఉదయం కావస్తున్నా,తండ్రి కొడుకు ఇంటికి రాకపోవడంతో చుట్టూ పక్కల వారు అనుమానం వచ్చి చెరువు దగ్గరకి వచ్చి చూడగా,ఆటో చెరువులో పడి పోయినట్లు అనుమానం వ్యక్తం చేశారు.

ఈ క్రమంలో సమాచారం అందుకున్న దుండిగల్ పోలీసులు, మరియు డి ఆర్ ఎఫ్ సిబ్బంది చెరువులో 3 గంటలుగా గాలింపు చేపట్టి ఆటోను.భారీ క్రేన్ సహాయంతో. బైటికి తీశారు.

అందులో శ్రీనివాస్(35),అతని కొడుకు జాన్ వెస్లీ(7) ఆటో డోర్ ఓపెన్ తెరుచుకోకపోవడంతో నీటిలో మునిగి,ఊపిరి ఆడక ప్రాణాలు కోల్పోయారని నిర్ధారించారు పోలీసులు.

కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకుని ల్,మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం గాంధీ ఆసుపత్రికి తరలించారు.

దుండిగల్ మున్సిపాలిటీ అధికారుల నిర్లక్ష్యం తో రెండు నిండు ప్రాణాలు పోయాయనీ,నిమజ్జనానికి చెరువు వద్ద కనీసం సీసీ కెమెరాలు విద్యుత్ లైట్స్ అధికారుల పర్యవేక్షణ లోపం ఏర్పాట్లు చేయకపోవడం వల్లనే ప్రమాదం జరిగిందని ఆగ్రహం వ్యక్తం చేశారు స్థానికులు.



తండ్రి కొడుకులు మృతి.బాధాకరం..కుత్బుల్లాపూర్ గణేష్ ఉత్సవ కో.కన్వీనర్ ఆకుల సతీష్ అన్నారు బార్కెడులు ఏర్పాటు చేసి ఉంటే ఈ ప్రమాదం జరిగేది కాదని ఆయన అన్నారు. చెరువు దగ్గర ప్రమాదం జరిగిన చోట కాంగ్రెస్ నాయకులు దగ్గరుండి మరి పర్యవేక్షణ చేసి ఆ కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ ప్రభుత్వం సాయం అందేలా చూస్తామని అన్నారు. నర్సింగరావు గౌడ్. మాజీ సర్పంచ్ కావలి గణేష్ కాంగ్రెస్ నాయకులు తదితరులు ఉన్నారు.

## బీసీ రిజర్వేషన్ల అంశాన్ని ప్రజల్లోకి తీసుకొని వెళ్తాం...

**టిపిసిసి ప్రధాన కార్యదర్శి బాలమురళీకృష్ణ చిన్న ముదిరాజ్**

**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి.**



స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్లు ఇచ్చిన ఘనత కాంగ్రెస్ ప్రభుత్వానికి దక్కిందని టిపిసిసి ప్రధాన కార్యదర్శి బాలమురళీకృష్ణ అన్నారు.ఈ విషయాన్ని పార్టీ నాయకులు కార్యకర్తలు ప్రజల్లోకి తీసుకువెళ్లాలని పిలుపునిచ్చారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గతంలో బీసీలకు రిజర్వేషన్లు రాజకీయంగా కల్పించే విషయంలో అన్ని పార్టీలు మోసం చేశాయని,సీఎం రేవంత్ రెడ్డి నేతృత్వంలోని తమ ప్రభుత్వం కట్టుబడి బీసీలకు రాజకీయ రిజర్వేషన్లు ఇచ్చిందని చెప్పారు. ప్రజలకు ఈ విషయాన్ని తెలియపరచాల్సిన బాధ్యత కాంగ్రెస్ నాయకులదన్నారు.వచ్చే స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ జెండా ఎగరవేసేందుకు అందరు కృషి చేయాలని పిలుపునిచ్చారు.విభేదాలు పక్కన పెట్టి, కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులు ఎవరైనా వారిని గెలిపించి తీరాలన్నారు.

## పి.ఎ.నగర్ సాయి యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో అన్నదానం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..**

గణపతి నవరాత్రుల సందర్భంగా పోగుల అగయ్యనగర్ లో శ్రీ సాయి యూత్ అసోసియేషన్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపము వద్ద సోమవారంరోజున అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. అన్నదాత శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్, బండారు మోహన్ ముదిరాజ్, వినయ్ రాజ్, బి.ఎస్. ఎన్ సాయి యాదవ్ , శ్రావణ్ నాయుడు లు హాజరై అన్నదాన కార్యక్రమంలో పాల్గొన్నారు. పి.ఎ నగర్ సాయి యూత్ అసోసియేషన్ విఘ్నేశ్వర నవరాత్రుల నిర్వహకులు శాలువాలతో వారిని సత్కరించి వారికి స్వామి వారి ఆశీస్సులు ఎల్లవేళల ఉండాలని ఆకాంక్షించారు.

## డీలర్ లక్ష్మయ్య మృతి పట్ల సంతాపం వ్యక్తం చేసిన తహసిల్దార్



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

తిరుమలగిరి మున్సిపాలిటీ పట్టణ కేంద్రంలో నెంబర్ వన్ రేషన్ షాప్ డీలర్ సోమ లక్ష్మయ్య అనారోగ్యంతో బాధపడుతూ సోమ వారం నాడు మరణించినారు సోమ లక్ష్మయ్య పార్థివ దేహానికి పూలమాలవేసి నివాళులర్పించి, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేసిన మండల తహశీల్దార్ బి. హరి ప్రసాద్ . ఈ కార్యక్రమంలో వారి వెంట డిటి జాన్ మహ్మద్ మరియు మండల డీలర్స్ పాల్గొన్నారు.



## శ్రీదేవి చాల్‌బాజ్ రీమేక్‌పై వార్తలు

### జాన్వీ కపూర్‌తో తీసే ఆలోచనలు

శ్రీదేవి, రజనీకాంత్, సన్నీదేవోల్ నటించిన హిట్ సినిమా 'చాల్‌బాజ్'. 1989లో వచ్చిన ఈ చిత్రం నటన పరంగా శ్రీదేవి కెరీర్‌లోనే బెస్ట్ సినిమాల లిస్ట్‌లో ముందు వరుసలో ఉంటుంది. పంకజ్ పరాశర్ దర్శకత్వంలో వచ్చిన ఈ మూవీ రీమేక్ ఇప్పటికే ఎన్నోసార్లు బాలీవుడ్‌లో చర్చనీయాంశమైంది. తాజాగా మరోసారి ఇది హాట్‌టాపిక్‌గా మారింది. బాలీవుడ్‌లో ఓ బడా నిర్మాత జాన్వీకపూర్‌తో ఈ సినిమా తీయనున్నట్లు- వార్తలు వస్తున్నాయి. తన తల్లి శ్రీదేవికి సంబంధించిన విషయాలే కాదు.. ఆమె నటించిన ప్రతి చిత్రం తనకు ఓ ఎమోషన్ అని జాన్వీకపూర్ ఎప్పుడూ చెబుతుంటారు. సందర్భం వచ్చినప్పుడల్లా ఆమెతో అనుబంధాన్ని పంచుకుంటుంటారు. అందుకే 'చాల్‌బాజ్'లో శ్రీదేవి పాత్రను పోషించేందుకు ప్రత్యేక శ్రద్ధ చూపుతున్నట్లు- తెలుస్తోంది. జాన్వీకి ఇష్టమైన శ్రీదేవి సినిమాల్లో 'చాల్‌బాజ్' కూడా ఒకటని చాలెంజ్‌గా తీసుకొని ఈ పాత్ర కోసం గ్రౌండ్ వర్క్ చేస్తున్నట్లు- బాలీవుడ్ మీడియా పేర్కొంది. ఈ రీమేక్‌పై త్వరలోనే అధికారిక ప్రకటన వెలువడే అవకాశం ఉంది. దీనికి దర్శకుడు ఎవరు అనే విషయాన్ని కూడా త్వరలోనే వెల్లడించనున్నారట. గతంలో ఈ సినిమాను 'చాల్‌బాజ్ ఇన్ లండన్' పేరుతో రీమేక్ చేయాలని భావించారు. శ్రద్ధాకపూర్ ప్రధాన పాత్రలో నటించనున్నట్లు పోస్టర్లు కూడా విడుదల చేశారు. అయితే ఈ ప్రాజెక్ట్ కొన్ని కారణాల వల్ల మధ్యలోనే ఆగిపోయింది. ఇప్పుడు జాన్వీ నటించనున్నట్లు- వార్తలు రావడంతో మరోసారి ఇండస్ట్రీలో చర్చనీయాంశంగా మారింది. 'చాల్‌బాజ్'లో శ్రీదేవి ద్విపాత్రాభినయంలో కనిపించి ఆకట్టుకున్నారు. ఇప్పుడు జాన్వీ కూడా అలానే కనిపిస్తారా లేదంటే రీమేక్ కథలో మార్పులు చేస్తారా అనేది ఆసక్తికరంగా మారింది. ప్రస్తుతం ఈ బ్యూటీ- వరుస సినిమాలతో బిజీగా ఉన్నారు. ఇటీ-వలే 'పరమ్ సుందరి'తో పలకరించారు. త్వరలోనే 'సన్నీ సంస్కారి కీ తులసి కుమారి'తో మరోసారి ప్రేక్షకుల ముందుకు రానున్నారు అక్టోబర్ 2న ఈ చిత్రం విడుదల కానుంది. దీనితో పాటు- తెలుగులో 'పెద్ది'లో నటిస్తున్నారు.

## కల్కి-2కు రెండుమూడేళ్లు పట్టవచ్చు: నాగ్ అశ్విన్

'కల్కి సినిమాతో పాన్ ఇండియా స్థాయిలో భారీ వసూళ్లను రాబట్టిన దర్శకుడు నాగ్ అశ్విన్. అయితే, ఇప్పుడు ఈ సినిమా సీక్వెల్‌కి సంబంధించిన కొన్ని ఆసక్తికర విషయాలు వెల్లడించారు. 2024 జూన్ నెలలో విడుదలైన 'కల్కి' లో ప్రభాస్ ప్రధాన పాత్రల్లో నటించగా.. బాక్సాఫీస్ వద్ద దుమ్ము లేపింది. ప్రపంచవ్యాప్తంగా ఈ సినిమా వెయ్యి కోట్లకు పైగా వసూళ్ల సాధించి టాలీవుడ్ పవర్ ను విశ్వవ్యాప్తంగా మరోసారి చాటి చెప్పింది. ఈ భారీ విజయంతో సినిమా



అభిమానులందరి దృష్టి ఇప్పుడు 'కల్కి 2' పై పడింది.తాజాగా ఓ పోడ్కాస్ట్‌లో పాల్గొన్న నాగ్ అశ్విన్ మాట్లాడుతూ.. 2025 చివర్లో 'కల్కి 2' షూటింగ్ ప్రారంభించాలని అనుకున్నట్లు- ఆయన అన్నారు. అయితే, ఇందులో చాలా అంశాలు కలసి రావాల్సి ఉంది. ముఖ్యంగా సినిమాలోని నటులందరి షెడ్యూల్స్ కుదరాలి. అలాగే ఇప్పటికే ప్రీ-విజువలైజ్ చేసిన యాక్షన్ సన్నివేశాలు చాలా పెద్దవి కాబట్టి మరింత సమయం పడుతుంది. ప్రస్తుతానికి ఖచ్చితమైన సమాధానం చెప్పలేను. ఆర్టిస్టులందరూ అందరూ బిజీగా ఉన్నారు అని అన్నాడు. అలాగే షూటింగ్ కంటే పోస్ట్ ప్రొడక్షన్ మరింత సమయం పడుతుందని ఆయన పేర్కొన్నారు. మరో 2 లేదా 3 సంవత్సరాల్లో సినిమా పూర్తవుతుందని అనుకుంటున్నానని భారీ బాంబ్ పేల్చాడు. అప్పటివరకు అభిమానులు ఓపిక పట్టాలి అంటూ నాగ్ అశ్విన్ స్పష్టం చేశారు. 'కల్కి 2898 ఆడ'లో ప్రభాస్, దీపికా పదుకోనేతో పాటు- బాలీవుడ్ లెజెండ్ అమితాబ్ బచ్చన్, తమిళ సూపర్ స్టార్ కమల్ హాసన్ లు కీలక పాత్రల్లో కనిపించారు.

## ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో డ్రాగన్

### హీరోయిన్‌గా రుక్మిణీ వసంత్ ఫిక్స్

జూనియర్ ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ కాంబోలో వస్తున్న డ్రాగన్ సినిమాపై భారీ అంచనాలు ఉన్నాయి. ఈ సినిమా షూటింగ్ ప్రస్తుతం స్పీడ్ గా జరుపుకుంటోంది. అయితే ఇందులో ఎవరు హీరోయిన్ అనే ప్రశ్న అందరిలోనూ ఉంది. ఈ మధ్య ఓ పేరు బాగా వినిపిస్తోంది. కానీ ఆమెనే తీసుకుంటున్నారా లేదా అనేది ఒక సస్పెన్స్. దానికి నిర్మాత క్లారిటీ- ఇచ్చేశాడు. ప్రస్తుతం తమిళ హీరో శివకార్తికేయన్ హీరోగా రుక్మిణి వసంత్ హీరోయిన్ గా వస్తున్న మూవీ మదరాసి. సెప్టెంబర్ 5న రిలీజ్ అవుతున్న ఈ సినిమా ఈవెంట్ ను తాజాగా హైదరాబాద్ లో నిర్వహించారు. ఇందులో ప్రొడ్యూసర్ ఎన్వీ ప్రసాద్ మాట్లాడుతూ రుక్మిణి వసంత్ హీరోయిన్ అంటే ఆమె గురించి తాను ఎంక్వయిరీ చేసినట్టు- తెలిపాడు. ఆమె గురించి తనకు షాకింగ్ విషయాలు తెలిశాయన్నాడు. రుక్మిణి వసంత్ ఇప్పుడు మామూలు హీరోయిన్ కాదు. ఆమె చేతిలో వరుసగా పెద్ద సినిమాలే ఉన్నాయి. కాంతార-2 సినిమాలో ఆమెనే హీరోయిన్ గా తీసుకున్నారు. ఆ తర్వాత టాక్సిక్ లో కనిపించబోతోంది. అలాగే ఎన్టీఆర్ సినిమాలోన ఆమెనే హీరోయిన్ గా చేస్తోంది. ఈ మూవీ తర్వాత ఫుల్ బిజీగా గడపబోతోంది అంటూ తెలిపాడు. దీన్ని బట్టి ఎన్టీఆర్-ప్రశాంత్ నీల్ సినిమాలో కచ్చితంగా



రుక్మిణి వసంత్ ను ఫిక్స్ చేశారని తేలిపోయింది. ఆమె పేరు చాలా కాలంగా వినిపిస్తోంది. కానీ మూవీ టీమ్ అధికారికంగా ప్రకటించలేదు. ఇప్పుడు నిర్మాత స్వయంగా చెప్పడంతో అసలు విషయం బయటకు వచ్చేసింది. దీనిపై త్వరలోనే అఫీషియల్ ప్రకటన కూడా రాబోతోందంట. రుక్మిణి వసంత్ ప్రస్తుతం సౌత్ లో పెద్ద సినిమాలతో ఫుల్ బిజీగా ఉంటుంది. ఆమె ఎన్టీఆర్ సరసన సూపర్ గా సెట్ అవుతుందని ఫ్యాన్స్ కామెంట్స్ చేస్తున్నారు.

సినీ ఇండస్ట్రీలో గ్లామర్ రోల్స్ నుంచి వైవిధ్యమైన పాత్రల వరకు తనదైన ముద్ర వేసుకున్న నటి తమన్నా భాటియా. ఇటీవల ఒక కార్యక్రమంలో ఆమె చెప్పిన మాటలు ఇప్పుడు హాట్‌టాపిక్‌గా మారాయి. సాధారణంగా మహిళలు తమ శక్తిని తాము గుర్తించకపోవచ్చని, కానీ జీవితంలో ఉన్న అద్భుతమైన పురుషుడు దాన్ని ప్రతిబింబంగా చూపిస్తారని ఆమె భావన వ్యక్తం చేసింది. తన జీవితంలో అలాంటి వ్యక్తులు ఉన్నారని ఆమె చెప్పిన తీరు,

## మహిళల పవర్‌ను పురుషులే గుర్తిస్తారు

### తమన్నా ఆసక్తికర వ్యాఖ్యలు

స్పష్టంగా నటుడు విజయ్ వర్మ గురించి అని అభిమానులు భావిస్తున్నారు. విజయ్ వర్మ తన జీవితంలోకి వచ్చాక తమన్నా నిజంగానే ఆత్మవిశ్వాసంతో, ఆనందంగా కనిపించింది. అయితే తర్వాత వారి కెరీర్ ప్రెజర్ కారణంగా విభేదాలు వచ్చి విడిపోయారనే వార్తలు వైరల్ అయ్యాయి. కానీ ఈ జంట ఒకరిపై ఒకరు నెగెటివ్‌గా మాట్లాడకుండా, పరస్పర గౌరవంతో సంబంధాన్ని ముగించుకోవడం అందరినీ ఆకట్టుకుంది. తమన్నా వ్యాఖ్యల్లో అర్థం చేసుకునే స్వభావం ఇప్పుడు మహిళలకు ఒక ప్రేరణ గా మారుతోంది. సాధారణంగా బ్రేకప్‌ల తర్వాత, మీడియా ఎదుట ఏ జంట అయిన అగౌరవంగా మాట్లాడతారు.. కానీ తమన్నా తన భావాలను చెప్పిన తీరు మెచ్చుకోదగినయి. మొత్తానికి, ఈ వ్యాఖ్యలు తమన్నా వ్యక్తిత్వాన్ని మాత్రమే కాకుండా, ఆమె లోని మ్యాచ్యూరిటీ- ని కూడా హైలైట్ చేశాయి.




## ఇక ఏడాదికో సినిమా చేస్తా

ఎలాంటి పాత్రలోనైనా తనదైన శైలిలో నటించి మెప్పించగలిగిన అనుష్క ఇప్పుడు 'ఘాటీ-' అంటూ భిన్నమైన కథతో ప్రేక్షకులను అలరించేందుకు సిద్ధమయ్యారు. ఆమె ప్రధానపాత్రలో క్రిష్ జాగర్లమూడి దర్శకత్వంలో తెరకెక్కిన ఈ సినిమా సెప్టెంబర్ 5న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ చిత్రం ప్రమోషన్స్‌లో అనుష్క ఆఫ్‌స్క్రీన్‌లో పాల్గొంటున్నారు. తాజాగా నటుడు రానా ఆమెతో ఫోన్‌లో ఓ ఇంటర్వ్యూ చేశారు. అందులో అనుష్క 'ఘాటీ' విశేషాలను పంచుకున్నారు. ఆంధ్రా- ఒడిశా బార్డర్‌లో ఈ సినిమా చిత్రీకరణ జరిగింది. 'బాహుబలి', 'అరుంధతి' తర్వాత వరుసలో 'ఘాటీ-' నిలుస్తుంది. ఇందులోని వయొలెన్స్‌ను పక్కన పెడితే.. ఈ కథ ఇప్పటి సమాజంలోని



పరిస్థితులకు సరిపోతుంది. క్రిష్ నాకెప్పుడూ గొప్ప పాత్రలు ఇస్తారు. 'వేదం'లో సరోజ కూడా చాలా సున్నితమైన పాత్ర. దాన్ని ఆయన గొప్పగా చూపించారు. నా కెరీర్‌లో గుర్తుండిపోయే పాత్రల్లో అదీ ఒకటి. ఇప్పుడు 'ఘాటీ'లో 'షీలావతి' కూడా అలాంటి గుర్తింపునే ఇస్తుందని చెప్పారు. ఇకపై ఇలానే మూడేళ్లకు ఒక సినిమా చేస్తావా, నిన్ను కలిసి సుమారు 10 ఏళ్లు అవుతోందని రానా అడగ్గా దానికి స్వీటీ- నవ్వుతూ బదులిచ్చారు. మంచి స్క్రిప్ట్‌లు ఎంపిక చేసుకుంటున్నాను. వచ్చే ఏడాది నుంచి వరుస సినిమాలు చేస్తా. అలాగే అందరి ముందుకు కూడా వస్తాను. మా ఇళ్లలో జరిగే పెళ్లిలకు కూడా వెళ్లడం లేదు. అందరూ ఎప్పుడు కనిపిస్తావ్ అని అడుగుతున్నారు. త్వరలోనే కనిపిస్తానని చెప్పారు. ఇక 'ఘాటీ'ని అంగీకరించినప్పడే ఆమె ఈ సినిమా ప్రచారంలో భాగం కానని చెప్పినట్లు నిర్మాత ఇటీ-వలే చెప్పిన విషయం తెలిసిందే.

## ఆలస్యంగా థియేటర్లలోకి కిష్కింధపురి

ఈ ఏడాది భైరవం సినిమాతో వన్ ఆఫ్ ది లీడ్ రోల్‌లో ఆడియెన్స్‌ను పలుకరించాడు బెల్లంకొండ సాయి శ్రీనివాస్. ఈ యాక్టర్ నటిస్తోన్న ఫాంటసీ హారర్ థ్రిల్లర్ కిష్కింధపురి. కౌశిక్ దర్శకత్వం వహిస్తున్న ఈ మూవీలో అనుపమ పరమేశ్వరన్ హీరోయిన్‌గా నటిస్తోంది. ఈ చిత్రాన్ని షైన్ స్క్రీన్ బ్యానర్‌పై సాహు గారపాటి ఈ సినిమాను నిర్మిస్తున్నారు. ఇప్పటికే విడుదల చేసిన ఫస్ట్ గ్లింప్స్‌ను నెట్టింట హల్ చల్ చస్తోంది.

కాగా ఈ చిత్రాన్ని సెప్టెంబర్ 12న విడుదల చేస్తున్నట్టు మేకర్స్ ఇప్పటికే ప్రకటించారు. అయితే ఈ మూవీని ఒక రోజు ఆలస్యంగా అంటే సెప్టెంబర్ 13న విడుదల చేస్తున్నట్టు ప్రకటించింది టీం. హార్రర్ కల్చర్‌లో మిస్టరీ, డేంజర్, ఫియర్ లాంటి అంశాలు తరచూ 13వ నంబర్‌తో లింక్ అయి ఉంటాయి. ఈ నేపథ్యంలో మేకర్స్ తీసుకున్న స్ట్రాటజీ కిష్కింధపురి సినిమాకు కలిసొచ్చే అవకాశాలు ఎక్కువగా ఉన్నాయంటున్నారు ట్రేడ్ విశ్లేషకులు.

హారర్ కల్చర్‌లో 13 కేవలం ఒక నంబర్ మాత్రమే కాదు.. ఇది ఒక మిస్టరీ, డేంజర్, గుర్తు తెలియని భయం. అందుకే కిష్కింధపురి ఆగమనానికి



ఇదే తేదీన వస్తోంది.. అంటూ షేర్ చేసిన నయా లుక్ సినిమాపై హైప్ క్రియేట్ చేస్తోంది.

తేజ సజ్జా మిరాయి సినిమా సెప్టెంబర్ 12న విడుదల కానుంది. ఈ నేపథ్యంలో బెల్లంకొండ తీసుకున్న తాజా నిర్ణయంతో మిరాయి సినిమాతో బాక్సాఫీస్ వద్ద ఫస్ట్ డే పోటీ ఉండకపోవడం కూడా సినిమాకు ప్లస్ అవుతుందంటున్నారు సినీ జనాలు. మంత్రాలతో మూసివేయబడిన ఒక పాత మహల్‌లోకి హీరో తన అనుచరులతో కలిసి వెళ్లిన అనంతరం ఆ మహల్‌లో ఏం జరిగిందనే నేపథ్యంలో సినిమా ఉండబోతుందని కిష్కింధపురి గ్లింప్స్‌తో హింట్ ఇచ్చేశాడు డైరెక్టర్ కౌశిక్.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY
జాతీయ దినపత్రిక


## శరీర ధారుడ్యానికి క్రీడలు దోహదం

**టిపియుఎస్ రాష్ట్ర అధ్యక్షులు అజయ్ కార్తీక్**

**క్రీడల్లో సుజాత పాఠశాల విద్యార్థులు ప్రతిభ**



**మొయినాబాద్, అక్షిత న్యూస్ :**

శరీర ధారుడ్యానికి క్రీడలు ఎంతో దోహదపడతాయని రాష్ట్ర అధ్యక్షులు అజయ్ కార్తీక్ అన్నారు. టిపిఎస్ ఆధ్వర్యంలో నిర్వహించిన కేఎన్ఆర్ గ్రౌండ్ లో జరిగిన క్రికెట్ టోర్నమెంట్ సీజన్ 6 లో సుజాత పాఠశాల విద్యార్థులు విశేష ప్రతిభను కనబరచడం రాష్ట్ర అధ్యక్షులు విద్యార్థులను అభినందించారు. ఈ సందర్భంగా సోమవార%శీ% సుజాత పాఠశాలలో చైర్మన్ అరుణ సింగ్, జయ ప్రకాష్ సింగ్ డైరెక్టర్లు త్రిష సింగ్ ఉదయ్ సింగ్ ప్రిన్సిపాల్ ఎస్ కె వీణ వాయిస్ ప్రిన్సిపల్ కే.జియా ఉపాధ్యాయ బృంద విద్యార్థులను అధ్యాపకులు అభినందించారు. సుజాత పాఠశాల అండర్ 16 విభాగంలో ప్రథమ స్థానం అండర్కోటి విభాగంలో ద్వితీయ స్థానం సాధించి పాఠశాలకు మంచి పేరు తీసుకురావడం అభినందించారు. ఈ క్రీడల్లో 10 పాఠశాలల నుండి చెట్లు బాలు అనగా సుజాత పాఠశాల ప్రతిభ కనబరచడం ఎంతో సంతోషంగా ఉందన్నారు క్రికెట్ సతీష్ అసిస్టెంట్ కోచ్ హర్ష మాట్లాడుతూ విద్యార్థుల ప్రతిభ పాఠశాలకు గుర్తింపు అని తెలిపారు.

## తిరుమలగిరి పెద్ద చెరువును పరిశీలించిన అధికారులు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

శ్రీ వినాయక నిమజ్జన ఏర్పాట్లలో భాగంగా తిరుమలగిరి మండల కేంద్రంలో గల పెద్ద చెరువును పరిశీలించిన నాగారం సి ఐ , నాగేశ్వరరావు, మండల తహసిల్దార్ హరిప్రసాద్, తిరుమలగిరి ఎస్ ఐ వెంకటేశ్వర్లు , మున్సిపల్ కమిషనర్

ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ... తిరుమలగిరి మండల మున్సిపాలిటీ పరిధిలో గల ప్రజలు, గణేష్ ఉత్సవ కమిటీ నిర్వాహకులు గణేష్ నిమజ్జనాన్ని తిరుమలగిరి మండల కేంద్రంలో గల పెద్ద చెరువులో మాత్రమే నిర్వహించవలసిందిగా వారు కోరారు. ప్రజలు ఎవ్వరు కూడా ఎర్రకుంట, వేరే కుంటల్లో గాని, వాగుల్లో గానీ, మరే ఇతర చెరువుల్లో గాని నిమజ్జనం చేయరాదని వారు ఆదేశించారు.

ఎలాంటి అపశృతులకు తావివ్వకుండా నిమజ్జనాన్ని వీలైనంత త్వరగా పూర్తి చేసుకోవాలని, ముఖ్యంగా చిన్నపిల్లలను చెరువుల వద్దకు రాకుండా చూసుకోవాలని వారి తల్లిదండ్రులకు సూచించారు. ఈ సందర్భంగా పోలీస్ శాఖ వారికి, రెవెన్యూ శాఖ వారికి, మున్సిపల్ శాఖ వారికి మరియు విద్యుత్ శాఖ వారికి ప్రజలు సహకరించాలని వారు కోరారు.

## రామానగరం కొత్తకట్ట సిద్ధారెడ్డి వాగుపై వరదను పరిశీలించిన యంఆర్ఓ

**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :**



సత్తుపల్లి మండలం రామానగరం గ్రామానికి ఆనుకొని ఉన్న కొత్త కట్ట సిద్ధారెడ్డి వాగుపై ఇటీవల కురుస్తున్న భారీ వర్షాలకు ప్రవహిస్తున్న వరదను పరిశీలించడానికి సోమవారం రోజున సత్తుపల్లి మండల తాహసిల్దార్ పున్నం సత్యనారాయణ రావడం జరిగింది. ఈ సందర్భంగా రామానగరం గ్రామానికి ఆనుకొని ఉన్న కొత్త కట్ట సిద్దారెడ్డి బ్రిడ్జ్ నిర్మించి వర్షాలు పడే సమయంలో రైతులకు పొలాల్లో కి వరద నీటి ఇబ్బంది లేకుండా చూడాలని, ప్రతి సంవత్సరం అక్కడ వేసిన సిమెంటు తూరలు బురద మట్టి ఇసుకతో పూడుకు పోవడంవల్ల కట్ట తెగి గండ్లుపడి వచ్చే నీటి వరదకు ప్రతి సంవత్సరం రైతులు లక్షల రూపాయలు నష్టపోతున్నారని, పొలాల్లో మట్టి ఇసుక మేటలు పెట్టి రైతులకు తీవ్రమైన నష్టం జరుగుతుందని సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు దండు ఆదినారాయణ, కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు ఒంటెద్దు సాయిలు వరద ప్రభావిత ప్రాంతాన్ని పరిశీలించడానికి వచ్చిన సత్తుపల్లి మండలం తాహసిల్దార్ పున్నం సత్యనారాయణ కి విన్నవించడం జరిగింది. రైతుల యొక్క కష్టాలు ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని అక్కడ వెంటనే బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని సత్తుపల్లి ఎమ్మార్వో దృష్టికి తీసుకెళ్లడం జరిగిందని, వరద పెరిగితే మరలా కొత్త కట్ట తెగిపోయే ప్రమాదం ఉందని తాహసిల్దార్ కి వివరించడం జరిగింది. ఈ ప్రాంత రైతులు ప్రజలు పడుతున్న ఇబ్బందులు దృష్టిలో పెట్టుకొని ఈ ప్రాంతానికి మేలు చేసే విధంగా ప్రభుత్వంతో మాట్లాడుతాను అని తాహసిల్దార్ పున్నం సత్యనారాయణ హామీఇవ్వడం జరిగిందని దండు ఆదినారాయణ తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ నాయకులు పాలకుర్తి వీరయ్య, ఎర్రజాల రాజశేఖర్ గ్రామ పంచాయతీ ప్రజలు, గ్రామపంచాయతీ కార్యదర్శి వెంకట కృష్ణ,సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## సెప్టెంబర్ 1 ఉద్యోగులకు చీకటి రోజు పెన్షన్ విద్రోహక దినం



**దేవరకొండ /అక్షిత ప్రతినిధి :**

రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు, ఉద్యోగ విరమణ తర్వాత ఇవ్వవలసిన జీవితకాలం పెన్షన్ విధానమును, ఏకపక్షంగా నిర్ణయం తీసుకొని, కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానము ప్రకటించి ప్రభుత్వ ఉద్యోగులకు చీకటి రోజులు మిగిల్చినది. అందులకు వ్యతిరేకంగా సోమవారం దేవరకొండ ప్రభుత్వ రిటైర్డ్ ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో కాంట్రిబ్యూషన్ ఉద్యోగులకు మద్దతు తెలిపారు . ఈ సందర్భంగా సంఘం కార్యదర్శి అంకం చంద్రమౌళి మాట్లాడుతూ, రాష్ట్ర ప్రభుత్వ ఉద్యోగులకు , పెన్షనర్లకు ఎన్నికల సందర్భంగా ప్రకటించిన విధంగా కాంట్రిబ్యూషన్ పెన్షన్ విధానం తొలగించి, పాత పెన్షన్ విధానం అమలు చేయాలని , ఉద్యోగులకు పెన్షన్లకు బకాయి పడిన ఐదు విడతల కరువు భత్యం మంజూరు చేయాలని, హెల్త్ కార్డు పై అన్ని కార్పోరేట్ హాస్పిటల్ లో క్యాష్ లెస్ వైద్య సదుపాయం అందించాలని, ఆయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి పంగునూరు లింగయ్య, ఉపాధ్యక్షులు ఆకులపల్లి ఐజాక్, కార్యనిర్వాహక కార్యదర్శి మహమ్మద్ యూసఫ్ షరీఫ్, కార్యవర్గ సభ్యులు జంపాల యాదగిరి , పురుషోత్తం, మునిని వీరయ్య, ఆసంపాండరయ్య, కాసిమల్ల చెన్నయ్య ,అప్పం వీరయ్య, పెద్దలు ,లక్ష్మయ్య తాడూరు సత్యం మౌలానా, బలరాములు ,ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# నానో యూరియా వాడాలి

**మండల వ్యవసాయ శాఖ అధికారి శ్రీలత**

**మంచాల :**

మంచాల మండలంలోని రైతులు యూరియా కోసం ఎలాంటి ఆందోళన చెందవద్దని ఒకటి రెండు రోజుల్లో వ్యవధిలో యూరియా అందుబాటులో రానున్నాయని తెలిపారు. యూరియా కు ప్రత్యామ్నాయంగా లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియా వాడాలని కోరారు. నానో యూరియా లో యూరియా కు సమానమైన నత్రజని వుంటుంది. నానో యూరియా వాడకంలో సాగు ఖర్చు తగ్గించవచ్చు.

దీని ధర బాటిల్ కి 225/- వుంటుంది. బాటిల్ అర లీటర్ (500 మీ. లీ . ఎకరానికి సరిపోతుంది. అర లీటరు నానో యూరియా, బస్తా యూరియాతో సమానం

పంటల దిగుబడిలో 8 శాతం అధికంగా వచ్చే అవకాశం ఉంది. లిక్విడ్ రూపంలో ఉండే నానో యూరియాలోనూ యూరియాతో సమానమైన నత్రజని ఉంటుంది.

పైగా దీని రవాణా, నిల్వ, వినియోగం కూడా సులభంగా ఉండడమే కాకుండా రైతులకు ఆర్థిక భారాన్ని కూడా తగ్గిస్తుంది. లీటరు నీటిలో 4 ఎంఎల్ నానో యూరియాను కలిపి స్ప్రే చేయాలి. డ్రోన్ ద్వారా వినియోగిస్తే 10 లీటర్ల సామర్థ్యం ఉంటే



250 ఎంఎల్, 20 లీటర్ల సామర్థ్యం ఉంటే 500 ఎంఎల్ సరిపోతుంది.

పంట వేసిన తర్వాత పిలకలు వచ్చే దశ నుంచి నానో యూరియా స్ప్రే చేయాలని వ్యవసాయ నిపుణులు సూచిస్తున్నారు. దీని వాడడం వల్ల సాధారణ యూరియాతో పోలిస్తే 8 శాతం ఎక్కువ దిగుబడి వచ్చినట్టు తేలింది. ఇక నానో యూరియా వాడడం ద్వారా యూరియా వినియోగాన్ని 25- నుంచి 40 శాతం తగ్గించవచ్చని నిపుణులు చెబుతున్నారు.

**కాలుష్యాన్ని తగ్గించి.. దిగుబడిని పెంచుతుంది**

45 కిలోల యూరియా బస్తాకు 500 ఎంఎల్ నానో యూరియా సమానం. పంటల మీద యూరియా చల్లితే సగం నత్రజని మాత్రమే మొక్కలకు చేరుతుంది. మిగిలిన యూరియా నేల, నీటిలో కలిసి కాలుష్యాన్ని పెంచుతుంది. అదే నానో యూరియాను స్ప్రే చేయడం ద్వారా నత్రజని నేరుగా మొక్కలకు చేరుతుంది. ఇది కాలుష్యాన్ని తగ్గించడమే కాకుండా 8 శాతం వరకు దిగుబడి పెంచుతుందని అధ్యయనాలు చెప్తున్నాయి. అన్ని రకాల పంటలకు నానో యూరియా వాడుకోవచ్చును.

**మంచి దిగుబడి వస్తుంది**

నానో యూరియా వాడకంతో వరి, మొక్కజొన్న, ప్రత్తి, జొన్న , కంది, పండ్ల, కూరగాయల పంటల్లో మంచి దిగుబడి వస్తుంది.

తక్కువ ఖర్చుతో ఎక్కువ ప్రయోజనం పొందుతున్నారు నానో యూరియాను మొక్కలు బాగా గ్రహించడంతో ఫలితాలు వెంటనే కనిపిస్తున్నాయి. కావున అందరూ రైతులు లిక్విడ్ నానో యూరియా, నానో డిఏపి లను వాడగలరు అని అన్నారు.

## బిఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో
# భారీ రాస్తరోకో

**నల్గొండ జిల్లా అధ్యక్షులు, దేవరకొండ మాజీ శాసన సభ్యులు రమావత్ రవీంద్ర కుమార్**

**కొండమల్లేపల్లి,అక్షిత ప్రతినిధి:**

కొండమల్లేపల్లి మండల పరిధిలోని చౌరస్తాలో బి ఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో బి ఆర్ఎస్ పార్టీ శ్రేణులతో కలిసి నల్గొండ బిఆర్ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షుడు, దేవరకొండ మాజీ శాసనసభ్యులు రామావత్ రవీంద్ర కుమార్ కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన చేస్తున్న కుట్రలకు నిరసనగా బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో భారీ రాస్తారోకో చేశారు. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం పైన కుట్ర చేస్తున్నదని,తెలంగాణ వరప్రదాయిని కాళేశ్వరం ప్రాజెక్టును శాశ్వతంగా మూసేసి నదీ జలాలను ఆంధ్రకు తరలించేందుకు రేవంత్ కుట్ర చేస్తున్నారని అన్నారు. సీబీఐకి కాళేశ్వరం అప్పజెప్పడం అంటే పూర్తిగా ప్రాజెక్టును మూసేయడమేనని,

నిన్నటిదాకా సీబీఐ పైన వ్యతిరేకంగా మాట్లాడిన రేవంత్ రెడ్డి ఒక్కరోజులోనే మాట ఎందుకు మార్చాడు అని అన్నారు. దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలన్నారు. బీజేపీ-కాంగ్రెస్ కలిసి చేస్తున్న ఈ కుట్రలను ఎదుర్కోవాలి ఇది కేసీఆర్ పైన చేస్తున్న కుట్ర మాత్రమే కాదు, తెలంగాణ నదీ జలాలను పక్క రాష్ట్రాలకు తరలించి, కాళేశ్వరాన్ని ఎండబెట్టే ప్రయత్నంలో భాగమని,

ఇది కచ్చితంగా కాంగ్రెస్ బీజేపీ ఆడుతున్న నాటకం, వాళ్ళు చేస్తున్న కుట్రనే కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చినా ఏ ఏజెన్సీకి ఇచ్చినా భయపడేది లేదని తెలియజేశారు. కేంద్రంతో కలిసి కాంగ్రెస్ చేస్తున్న కుట్రలను ఎదుర్కొంటాం,ఓటుకు నోటు దొంగ రేవంత్ రెడ్డి చంద్రబాబు, బీజేపీ డైరెక్షన్లో కేసీఆర్ పై కుట్ర చేస్తున్నారని,కాళేశ్వరంపై ఎలాంటి అవినీతి జరగలేదన్నారు.

కేసీఆర్ పై విచారణ అంటేనే తెలంగాణ రైతాంగాన్ని



అవమానించినట్లేనని,

బడేభాయ్- చోటే భాయ్ లు కలిసి కేసీఆర్ ను తట్టుకోలేక కుట్రలు పన్నుతున్నారని అన్నారు. తెలంగాణ కోసం చావు నోట్లో తలపెట్టి పోరాడిన కేసీఆర్ పై కుట్రలు చేస్తే ఊరుకునేది లేదని,

కమిషన్ నివేదికపై మాట్లా డేందు కు సమయం ఇవ్వకుండా ప్రభుత్వం గొంతు నొక్కి ప్రయత్నం చేస్తుందని,

తెలంగాణ ద్రోహి రేవంత్ రెడ్డి అని, తెలంగాణ కోసం ఏనాడు జైలుకు వెళ్లలేదని, జై తెలంగా ణ అని కూడా నినాదం చేయ ని రేవంత్ రెడ్డి ప్రజలంతా గమనిస్తున్నారని, రేవంత్ రెడ్డికి ప్రజాక్షేత్రంలో తగిన గుణపాఠం తప్పదు తస్మాత్ జాగ్రత్త అని తెలియజేశారు.

తెలంగాణ జాతిపిత, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పై సీబీఐ విచారణకు ఆదేశించడం పట్ల కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న తీరును ఎండగట్టారు. దీని వెనుక ఉన్న శక్తులు వాటి ఉద్దేశాలు ఏమిటో ప్రజలకు తెలియజెప్పాలని రామావత్ రవీంద్ర కుమార్ డిమాండ్ చేశారు. బీజేపీ-కాంగ్రెస్ పార్టీ సీబీఐకి ఇచ్చినా ఏ ఏజెన్సీకి ఇచ్చినా భయపడేది లేదు అని, తస్మాస్ జాగ్రత్త అని హెచ్చరించారు. ఈ కార్యక్ర మంలో బి ఆర్ ఎస్ పార్టీ నేతలు,యువజన విభాగ నాయకులు, విద్యార్థి విభాగ నాయకులు, తదితరులు పాల్గొన్నారు.

## ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులుగా బెల్లం సాయి తేజ

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా యూత్ కాంగ్రెస్ సోషల్ మీడియా అధ్యక్షులుగా కూసుమంచి మండలం గోపాలరావుపేట గ్రామం కి చెందిన బెల్లం సాయి తేజ నియమితులైనారు. గతంలో యూత్ కాంగ్రెస్ పాలేరు నియోజకవర్గ అధ్యక్షులుగా పని చేశారు. బెల్లం సాయి తేజ నియామకం పట్ల యూత్ కాంగ్రెస్ నేతలు కాంగ్రెస్ నాయకులు పలువురు ఆయనకు అభినందనలు తెలిపారు.

## రాష్ట్రీయ రహదారిపై మరమ్మత్తులు చేయిస్తాం:తల్లాడ మండలాధికారులు



**సత్తుపల్లి, అక్షిత న్యూస్ :**

ఖమ్మంజిల్లా తల్లాడ పట్టణంలో రింగ్ రోడ్ సెంటర్ లో వర్షాకాలం వర్షాలు కురుస్తున్నప్పుడల్లా నీళ్లు రింగ్ రోడ్డు మధ్యలో ఆగి ఎక్కువగా గుంతలు పడటం వల్ల భారీగా ఈ ప్రాంతం నుంచి తిరిగే వేలాది వాహనదారులు, ప్రజలు చాలా ఇబ్బందులకు గురి కావడం జరుగుతుంది. అదేవిధంగా రాత్రి సమయంలో వాహనదారులకు గుంతలు కనిపించకపోవడం వల్ల చాలా ప్రమాదాలు జరుగుతున్నాయి. సోమవారం తల్లాడ రింగ్ రోడ్డు ప్రాంతాన్ని ఉన్నత అధికారులు పరీక్షించి ఎటువంటి ఇబ్బందులు లేకుండా సకాలంలోనే రింగ్ రోడ్డు ప్రాంతంలో రోడ్డు మరమ్మత్తు పనులు త్వరగా పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామని వాహనదారులకు మరియు ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు పడకుండా చేస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో తల్లాడ తహశీల్దార్,ఎండిఓ, ఏఈ,పంచాయతీ ఈవో, తల్లాడ మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కాపా సుధాకర్,ఖమ్మంజిల్లా యువజన కాంగ్రెస్ నాయకులు కటికి కిరణ్ కుమార్,బొడ్డు వెంకటేశ్వరరావు,చింటూ, జమాల్ తదితరులు పాల్గొన్నారు.

## గణపతికి భక్తిశ్రద్ధలతో పూజలు చేసిన మాజీ ఎంపిటిసి ఈరేటి స్వప్న అంజి

**నాగారం అక్షిత న్యూస్ :**



హిందూ సాంప్రదాయంలోని వినాయక చవితి తొమ్మిది రోజుల పర్వదినాన్ని పురస్కరించుకొని భక్తిశ్రద్ధలతో వినాయకునికి పూజా కార్యక్రమం వైభవంగా మండల పరిధిలోని వర్ధమానుకోట గ్రామంలో మాజీ ఎంపిటిసి ఈరేటి స్వప్న అంజి జరిపారు. భక్తుల, అర్చకుల సన్నిధిలో వేదమంత్రాల మధ్య ప్రత్యేక పూజలు నిర్వహించగా భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని వినాయక స్వామి ఆశీస్సులు పొందారు. సాంప్రదాయ వేషధారణలో కొబ్బరికాయలు, పూలతో గణపతి పూజలో పాల్గొన్నారు. అనంతరం భక్తులకు ప్రసాదం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ సమాజంలో శాంతి సామరస్యం నెలకొనాలని ప్రతి ఒక్కరు గణపతి ఆశీస్సులు కోరుకోవాలని తెలిపారు. వినాయక చవితి పండుగ ను శుభ్రత హరిత వాతావరణంలో కలిపి కులాల మతాలకతీతంగా జరుపుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆకుల నాగయ్య, ధనమ్మ, బుర్ర వెంకటేష్, వెంకన్న, రవి, సోమన్న, మల్లయ్య, బుర్ర సోమల్లు, లలిత, శోభన్ బాబు, తదితరులు పాల్గొన్నారు.

## పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటుదాం




**సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 01, అక్షిత న్యూస్:**

పర్యావరణ పరిరక్షణకు ప్రతి ఒక్కరూ ఒక మొక్కను నాటాలని జిల్లా పరిషత్ బాలుర ఉన్నతపాఠశాల ప్రధానోపాధ్యాయురాలు గోలి పద్మ అన్నారు. సోమవారం జడ్పీ హెచ్ పాఠశాలలో డిపార్ట్మెంట్ ఆఫ్ స్కూల్ ఎడ్యుకేషన్, కౌన్సిల్ ఫర్ గ్రీన్ రెవల్యూషన్ సంయుక్తంగా నిర్వహిస్తున్న స్కూల్ ఎర్త్ క్లబ్, యంగ్ ఎర్త్ లీడర్స్ ఆధ్వర్యంలో మొక్కలు నాటారు.

## కాళేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ అబద్ధాలు

**కూల్చివేత కుట్రలకు, యూరియా కొరతకు వ్యతిరేకంగా నిరసన ర్యాలీ**



**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**

మంగళవారం ఉదయం 10.00 గంటలకు ఇబ్రహీంపట్నం బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి జరిగే నిరసన ర్యాలీలో మన జిల్లా పార్టీ అధ్యక్షుడు , మాజీ ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్ రెడ్డి పాల్గొంటారు. నియోజకవర్గంలోని ప్రతి గ్రామం నుండి , మున్సిపల్ వార్డుల నుండి నాయకులు , కార్యకర్తలు , మాజీ ప్రజాప్రతినిధులు , కేసీఆర్ అభిమానులు సమయానికి పెద్ద సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ చైర్మన్ సత్తు వెంకటరమణారెడ్డి పిలుపునిచ్చారు.

## లక్ష ఉండ్రాళ్ళ ప్రసాదంతో గణనాధునికి పూజలు



**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**

తిరుమలగిరి పట్టణ మండల కేంద్రంలో గణేష్ నవరాత్రి ఉత్సవాల నిర్వహణ కమిటీ ఆధ్వర్యంలో ఆరవ రోజు సందర్భంగా మహిళా భక్తులతో లక్ష ఉండ్రాళ్ల ప్రసాదం నైవేద్యంగా పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమంలో నిర్మాణ కమిటీ సభ్యులు మార్కెట్ కమిటీ డైరెక్టర్ రాపాక సోమేష్, గజ్జి ఉపేందర్, తిప్పిరి శెట్టి లక్ష్మణ్, గబ్బెట సంపత్ కుమార్, బుక్క శ్రీనివాస్, మూల వెంకటరెడ్డి, జైన్ వీరప్రసాద్, దిడిగం శ్రీధర్ మరియు మహిళా భక్తులు పాల్గొనడం జరిగింది.

## అంగన్వాడి కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు

**అందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది" - రమాదేవి**



**వనపర్తి అక్షిత ప్రతినిధి :**

వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలోనీ ఆంగన్‌వాడీ కేంద్రంలో సోమవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, 0 నుంచి 5 సంవత్సరాల చిన్నారులు, 15 నుంచి 45 సంవత్సరాల మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రమాదేవి మాట్లాడుతూ, మహిళలు రక్తహీనతకు ఎక్కువగా గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల పోషకాలు సమృద్ధిగా లభించే ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు.

"ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే భారతదేశం అభివృద్ధి సాధిస్తుంది" అని రమాదేవి అన్నారు.

# ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి

### జిల్లా కలెక్టర్ దివాకర టీఎస్.

**ములుగు, అక్షిత బ్యూరో:**



ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ దివాకర టిఎస్ అధికారులకుసూచించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి మొత్తం50 ఫిర్యాదులు అందాయి. అందులో ములుగు జిల్లాలోని వివిధ ప్రాంతాల నుండి వచ్చిన ఫిర్యాదుదారులు తమ సమస్యలను కలెక్టర్ తో పాటు, అదనపు కలెక్టర్ స్థానిక సంస్థలు సంపత్ రావు కు విన్నవిస్తూ అర్జీలు సమర్పించారు. అర్జీదారుల దరఖాస్తుల లో పేర్కొన్న సమస్యల ను క్షుణ్ణంగా పరిశీలించి, వెంటనే పరిష్కరించుటకు తగిన చర్యలు తీసుకోవాలని సంబంధిత శాఖల అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రజావాణి కార్యక్రమంలో మొత్తం 50 దరఖాస్తులు రాగా, అత్యధికంగా గృహ నిర్మాణ శాఖకు 09, రెవెన్యూ శాఖకు భూ సమస్యలు 08, ఉపాధి కల్పనకు 05, పెన్షన్లకు 05, ఇతర శాఖలకు సంబంధించినవి 23 దరఖాస్తుల స్వీకరించగా వాటిని వెంటనే సంబంధిత అధికారులకు బదిలీ చేసి పరిష్కరించాలని ఆదేశించారు. అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, గోదావరి పరివాహక

మండలాలైన వాజేడు, వెంకటాపురం, ఏటూరు నాగారం, కన్నాయిగూడెం, మంగపేట మండలాల పరిధిలోని గ్రామాల అధికారులు, ప్రజలు నిత్యం అప్రమత్తంగా ఉండాలని, ఉధృతంగా ప్రవహిస్తున్న గోదావరి కారణంగా ఇప్పటికే మొదటి ప్రమాద హెచ్చరిక జారీ చేయడం జరిగిందని, ఈ నెల 6 తేదీ వరకు జిల్లా లో భారీ వర్షాలు కురిసే అవకాశం ఉందని వాతావరణ శాఖ జారీ చేసిన హెచ్చరికల నేపథ్యంలో భారీ వర్షాల పట్ల అధికారులు అందరు అప్రమత్తంగా ఉండాలని ఆదేశించారు.జిల్లా లో చెరువులు, కుంటల వద్దకు ప్రజలు పశువులను మేతకు తీసుకుపోవద్దని, చేపల వేటకు వెళ్ళవద్దని, ప్రవహిస్తున్న నీటిలో ఈత కొట్టకూడదని యువత ప్రాజెక్టులు, జలపాతాల వద్దకు వెళ్ళవద్దని అన్నారు. జిల్లాలోని లోతట్టు గ్రామాల ప్రజలు అప్రమత్తంగా ఉండాలని, జిల్లా యంత్రాంగం తీసుకుంటున్న ముందస్తు చర్యలకు ప్రజలు సహకరించాలని ప్రజలను కోరారు.



వర్షాకాలం, వరదల దృష్ట్యా తక్షణ సహాయం కొరకు కలెక్టరేట్ టోల్ ఫ్రీ నెంబర్ 18004257109 కు కంట్రోల్ రూమ్‌లో 24 గంటలు అధికారులు, సిబ్బంది షిఫ్ట్ ల వారిగా అందుబాటులో ఉంటూ, వర్షానికి, జలమయమయ్యే పంపు ప్రాంతాల%అబ% గుర్తించి వాటి సమస్య కు సంబంధించిన ఫిర్యాదులు అందిన వెంటనే సంబంధిత అధికారులను తక్షణ సహాయం కొరకు పంపడం జరుగుతుందని కలెక్టర్ తెలిపారు.ఈ కార్యక్రమంలో ఆర్డీఓ వెంకటేష్, వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, కలెక్టరేట్ పరిపాలన అధికారి, పర్యవేక్షకులు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేదల రేషన్ కార్డుల కల ప్రజాపాలనలో సాకారం

### కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి

### ఆరుట్లలో కొత్త రేషన్ కార్డు లబ్ధిదారులకు సన్నబియ్యం పంపిణీ

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:**



గత పదేళ్ల కాలంలో బిఆర్ఎస్ ప్రభుత్వం పేదలకు ఒక్క రేషన్ కార్డు ఇవ్వలేదని తెలంగాణలో కాంగ్రెస్ ప్రజాప్రభుత్వం ఏర్పడిన తరువాతనే నిరుపేదలకు రేషన్ కార్డుల కల సాకారం అయిందని కాంగ్రెస్ పార్టీ రాష్ట్రనాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి అన్నారు.తెలంగాణ ప్రభుత్వం కొత్తగా రేషన్ కార్డు పొందిన లబ్దిదారులకు సోమవారం నుండి సన్నబియ్యం పంపిణీ చేస్తున్న సందర్భంగా ఆరుట్ల లోని రేషన్ షాపుల వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో లబ్దిదారులకు సన్నబియ్యం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా విష్ణువర్ధన్ రెడ్డి మాట్లాడుతూ గడిచిన పది సంవత్సరాల కాలంలో ఒక్క రేషన్ కార్డు మంజూరు చేయలేదని,నిరుపేదలు రేషన్ కార్డులు లేక చాలా ఇబ్బందులు పడ్డారని,కాంగ్రెస్ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన అనతి కాలంలోనే అర్హులైన ప్రతి ఒక్కరికి రేషన్ కార్డు మంజూరు చేసిందని, నేటి నుండి వారికి బియ్యం పంపిణీ కూడా చేస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమంలో ఇబ్రహీంపట్నం మార్కెట్ కమిటీ డైరెక్టర్ సాతిరి ఎల్లేష్, మాజీ సర్పంచ్ అనంగల్ల యాదయ్య, కాంగ్రెస్ పార్టీ ఆరుట్ల గ్రామశాఖ ప్రధానకార్యదర్శి దాసరమోని రమేష్ ఇందిరమ్మ కమిటీ సభ్యులు బుట్టి కృష్ణ మార లక్ష్మణ్,కంబాలపల్లి బుగ్గరాములు కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిమల్ల చంద్రయ్య,మార సురేష్ అంతటి రాజు గౌడ్,ప్రజాసంఘాల నాయకులు కంబాలపల్లి భాస్కర్, దంటు మధుసూదన్ రెడ్డి తలారి కృష్ణ పొలమోని అనిల్ రాజు, యూత్ కాంగ్రెస్ గ్రామ అధ్యక్షులు దాసరమోని అశోక్ తవిటి యాదగిరి, మద్దెల గోపాల్, దాసరమోని మారయ్య, రాఘవేందర్ ఎండి రఫీక్ దండ వెంకటేష్,మద్దెల గోపాల్,ఎండి జావీద్, నూకం శివ,, తదితరులు పాల్గొన్నారు.

## నెక్కొండను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని మంత్రి పొంగులేటిని కోరిన సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి

**నర్సంపేట, అక్షిత ప్రతినిధి:**



నెక్కొండ మండలాన్ని మున్సిపాలిటీగా మార్చాలని కోరుతూ టీపీసీసీ సభ్యులు సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి, నర్సంపేట ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డితో కలిసి జిల్లా ఇన్చార్జి మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రికి వినతిపత్రాన్ని సమర్పించారు.అర్హతలను వివరించిన రంజిత్ రెడ్డి:నెక్కొండ పట్టణం మున్సిపాలిటీగా మారడానికి అన్ని అర్హతలు ఉన్నాయని సొంటిరెడ్డి రంజిత్ రెడ్డి పేర్కొన్నారు. నెక్కొండ మండలం నర్సంపేట నియోజకవర్గంలో ఏకైక రైల్వే స్టేషన్ ఉన్న మండలమని, అలాగే వరంగల్ జిల్లాలోనే అతిపెద్ద మండలమని ఆయన వివరించారు.గతంలో కూడా ఎమ్మెల్యే దొంతి మాధవరెడ్డి నెక్కొండను మున్సిపాలిటీగా మార్చడానికి ప్రతిపాదనలు పంపినా అవి కార్యరూపం దాల్చలేదని వారు తెలిపారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రిని ఒప్పించి నెక్కొండను మున్సిపాలిటీగా ఏర్పాటు చేయాలని మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డిని కోరారు.

## సత్తుపల్లి తహశీల్దార్ కార్యాలయం ఎదుట సీపీఎం ధర్నా

**సత్తుపల్లి,అక్షిత న్యూస్ :**




సోమవారం సత్తుపల్లి తహశీల్దార్ కార్యాలయం ముందు మండల పరిధిలోని కాకర్లపల్లి సిపిఎం పార్టీ గ్రామశాఖ ఆధ్వర్యంలో సోమవారం రోజున ధర్నా జరిగింది. గ్రామ సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని తహసిల్దార్ పి.సత్యనారాయణ కి ఇచ్చారు. అనంతరం వేపులపాటి కుమారస్వామి అధ్యక్షతన జరిగిన ధర్నా కార్యక్రమంలో, సిపిఎం పార్టీ జిల్లా కమిటీ సభ్యులు జాజిరి శ్రీనివాస్ మాట్లాడుతూ కాకర్లపల్లి గ్రామ సమీపంలో ఉన్న ఎన్టీఆర్ పాత కాలువ నిరుపయోగంగా పడి ఉన్న కాలువలో సింగరేణి మట్టి పోయించి అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. కాకర్లపల్లి గ్రామంలో సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సర్వే చేసిన సందర్భంలో అనేక సమస్యలు వచ్చాయన్నారు. సుమారు 125 మందికి ఇంటి స్థలాలు లేక ఒకే ఇంటిలో రెండు,మూడు కుటుంబాల వారు నివాసం ఉంటూ అనేక ఇబ్బందులకు గురవుతున్నారు అన్నారు. సెంటు భూమి కొనుక్కో లేని పరిస్థితిలో ఉన్నారన్నారు. ఇప్పటికైనా ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ అధికారులు స్పందించి కొన్ని ఏళ్లుగా పడావుగా పడి ఉన్న ఎన్టీఆర్ పాత కాలువను సింగరేణి మట్టితో పూడ్చి అర్హులైన పేదలందరికీ ఇంటి స్థలాలు ఇవ్వాలని కోరారు. అర్హులైన వారందరికీ రేషన్ కార్డులు, ఆసరా పెన్షన్లు ఇవ్వాలన్నారు. నిరుపేదలకు ఇందిరమ్మ ఇండ్లు ఇవ్వాలన్నారు. సంక్షేమ పథకాల అమలులో రాజకీయ పార్టీల జోక్యం అరికట్టాలన్నారు. స్థానిక సమస్యలు,ప్రజా సమస్యలు పరిష్కరించాలని కోరారు.

ఈ కార్యక్రమంలో పార్టీ మండల కార్యదర్శి జాజిరి జ్యోతి, పార్టీ సీనియర్ నాయకులు బాల బుచ్చయ్య,కాకర్లపల్లి పార్టీ గ్రామ శాఖ కార్యదర్శి బండి వేలాద్రి, మండల కమిటీ సభ్యులు అయినంపూడి సనంధరావు, హసావత్ కృష్ణ, కావూరి వెంకటేశ్వరరావు, బెజవాడ లక్ష్మీనారాయణ, ఆంగోతి చిట్టెమ్మ, రమాదేవి, తిరుపతి అజయ్, వేంపాటి కృష్ణయ్య, పరిమి సీతామహాలక్ష్మి, కోవాకుల పరమేష్, రాజేశ్వరి, ఫరీదా, గాలిబ్బీ తదితరులు పాల్గొన్నారు.

## ప్రగతినగర్‌లో ఘనంగా గణేష్ పూజలు.

**భద్రాద్రి కొత్తగూడెం / అక్షిత ప్రతినిధి.**



కొత్తగూడెం పట్టణ పరిధిలోని ప్రగతినగర్ లో 6రోజుల నుండి శ్రీ సిద్ధి విఘ్నేశ్వర మహిళా భక్త బృందం ఆధ్వర్యంలో ప్రత్యేక పూజలతో ఘనంగా గణేష్ నవరాత్రులను నిర్వహిస్తున్నారు. రోజుకో అలంకారంతో పూజలు నిర్వహించారు.ప్రగతి నగర్ లో శ్రీ సిద్ధి విఘ్నేశ్వర మహిళా భక్త బృందం ఏర్పాటుచేసిన వినాయకుడిని దర్శించుకోవడానికి కొత్తగూడెం 3 టౌన్ సిఐ. శివప్రసాద్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా,మహిళా బృందం అధ్యక్షురాలు దొడ్డి హైమావతి లకు మర్యాద పూర్వకంగా శ్రీ సిద్ధి విఘ్నేశ్వర మహిళా బృందం శాలువాతో సత్కరించారు.కొత్తగూడెం,ప్రగతినగర్ ప్రజలు అష్ట ఐశ్వర్యాల తో,ఆయురారోగ్యాలతో ఉండాలని శ్రీ సిద్ధి విఘ్నేశ్వర స్వామి మహిళా భక్త బృందం కి పూజలు నిర్వహించారు. అనంతరం స్వామికి నైవేద్యం సమర్పించారు. పూజా కార్యక్ర మాల్లో భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామివారి కృపకు పాత్రలయ్యారు.




## స్థానిక సంస్థల్లో బీసీలకు 42 శాతం రిజర్వేషన్ హర్షించదగ్గ విషయం

**తిరుమలగిరి, అక్షిత ప్రతినిధి:**



బీసీ రిజర్వేషన్లపై ప్రభుత్వ నిర్ణయాన్ని స్వాగతిస్తున్నామని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ ఒక ప్రకటనలో తెలిపారు . ఎన్నో ఏళ్లుగా బీసీలకు విద్య, ఉద్యోగ ,రాజకీయ ,ఆర్థిక అంశాలలో తీవ్ర నష్టం వాటిల్లిందని, వాటన్నిటిని దృష్టిలో ఉంచుకొని ఎక్కువ సంఖ్యలో ఉన్న బీసీలకు స్థానిక సంస్థల్లో 42 శాతం రిజర్వేషన్లు కల్పించేందుకు ప్రత్యేక జీవో తేవాలని రాష్ట్ర క్యాబినెట్ నిర్ణయించడం హర్షించదగ్గ విషయమని, గవర్నర్ ద్వారా ఆర్డినెన్స్ ఆమోదింపజేసి జీవోను చట్టబద్ధత చేయాలని కోరారు. ఈ నిర్ణయంతో రాష్ట్ర ప్రభుత్వం బీసీల అభివృద్ధికి పాటుపడుతుందని ఆశిస్తున్నామన్నారు.ఈ సందర్భంగా తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి మరియు మంత్రివర్యులకు, శాసనసభ్యులకు అధికార యంత్రాంగానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు.

## రేపాల గ్రామంలో అద్వానంగా రోడ్లు

### చినుకు పడితే చిత్తడే

### అధికారులు పట్టించుకోండి మహాప్రభో



**మునగాల అక్షిత న్యూస్**

మునగాల మండల పరిధిలోని రేపాల గ్రామంలో అంతర్గత రోడ్లు అధ్వానంగా ఉన్నాయి. ఎన్నో ఏండ్లుగా మరమ్మతులు చేపట్టకపోవడంతో రాకపోకలకు కష్టంగా మారింది. అసలే వర్షాకాలం చినుకు పడితే రోడ్లన్నీ సముద్రాన్ని తలపించేలా అద్వానంగా తయారవుతున్నాయి. దీంతో వాహనదారులు ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారు. నిత్యం వాహనదారులతో కొద్దిగా ఉండే ప్రధాన ఆర్ అండ్ బి రహదారి వర్షం నీటికి సముద్రం గా మారింది. రెండు అడుగుల నీరు లోతులో నడవడం తో ప్రజలు అవస్థ పడుతున్నారు. రోడ్డు దెబ్బతిని గోతులుగా మారిన పట్టించుకునే నాధుడే కరువయ్యారు. దీనికి తోడు ఎత్తు ఫలాలుగా మారినా రోడ్లలో వాహనాలు అదుపుతప్పి ప్రమాదాలకు గురి అయ్యే పరిస్థితి ఏర్పడింది. గత కొద్ది రోజులుగా కురుస్తున్న వర్షాలకు రోడ్లన్నీ గుంతలమయం అయ్యాయి.ఆ రోడ్డుపై ప్రయాణం చేయాలంటే ప్రాణాలు అరచేతిలో పెట్టుకొని పోవాల్సి వస్తుంది. ఇప్పటికైనా అధికారులు స్పందించి నిల్వ ఉన్న నీటిని తొలగిస్తే ప్రజల ప్రయాణం సజావుగా సాగుద్ది. రోడ్డు ప్రక్కన డ్రైనేజీ లేక వర్షపు నీరు నిల్వ ఉంటుందని కాలనీవాసులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. నిల్వ ఉన్న నీటితో దోమలతో ఇబ్బంది పడుతున్నారని తెలిపారు. మండల స్థాయి అధికారికి. గ్రామపంచాయతీ కార్యదర్శి కి తెలియపరిచిన పట్టించుకోవడంలేదని కాలనీవాసులు ప్రయాణికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## ధనకుంట ఆక్రమణపై మరోసారి విచారణ

**డిండి / అక్షిత ప్రతినిధి :**



మండల కేంద్రంలో 14 వ సర్వే నంబరులో ఆక్రమణకి గురైన ధనకుంట శిఖం భూమి విషయంలో తెలంగాణ హైకోర్టు ఆదేశాల మేరకు సోమవారం మరోసారి స్థానిక తహసీల్దార్ నీటి పారుదల శాఖ డి.ఈ ఆధ్వర్యంలో విచారణ చేపట్టారు, ఇంతకుముందు నిర్వహించిన సర్వేలో ఎఫ్.టి.ఎల్ 7.10 ఎకరాలుగా తేలిందని నీటి పారుదల శాఖ డి.ఈ వెల్లడించగా స్థానిక రైతులు తీవ్రంగా మండిపడ్డారు, అలుగును ధ్వంసం చేసి శిఖం భూమి మొత్తం చదును చేసి కుంటలో చుక్క నీరు నిలువ లేకుండా చేసి ఆక్రమణదారులు దౌర్జన్యంగా భూమిని ఆక్రమించుకున్నారని, ప్రస్తుత అలుగుగుండా గ్రామనక్షలో ఉన్న డొంక దారి ఉండగా దానిని దారి మళ్లించి గండి కొట్టి కుంటలో చుక్క నీరు లేకుండా చేశారని ఆగ్రహం వ్యక్తం చేశారు. అలుగు కంటే తూము ఎక్కువ ఎత్తులో ఉన్న విషయాన్ని స్థానిక రైతులు తహశీల్దార్ నీటి పారుదల శాఖ డి. ఈ దృష్టికి తీసుకొచ్చారు,గత ఫిబ్రవరి మార్చి నెలలో కుంట మొత్తం పెద్ద పెద్ద యంత్రాలు ఉపయోగించి చదును చేశారని, తూము వద్ద గతంలో ఉన్న పెద్ద పెద్ద బండలను ధ్వంసం చేశారని ఈ పరిస్థితుల్లో ఎఫ్.టి.ఎల్ ఎలా నిర్ధారణ చేస్తారని అధికారులను నిలదీశారు, గ్రామ నక్షలో, 1986వ సంవత్సరం వరకు ఉన్న పహాణిలలో 25.19 ఎకరాలను శిఖం భూమిగా స్పష్టంగా పేర్కొన్నప్పటికి నీటి పారుదల శాఖ అధికారులు ఆక్రమణదారులతో కుమ్మక్కై ఎఫ్.టి.ఎల్ తక్కువ విస్తీర్ణంలో ధ్రువీకరణ చేస్తున్నారని, హైకోర్టును సైతం పక్కదోవ పట్టిస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సుమారు 8 అడుగుల ఎత్తు ఉన్న అలుగును పూర్తిగా ధ్వంసం చేసి ప్రస్తుతం 3 అడుగులకు చేర్చారని, ప్రస్తుతం ఉన్న ధ్వంసం అయిన అలుగును బట్టి ఎలా ఎఫ్.టి.ఎల్ ఫిక్స్ చేస్తారని ఆగ్రహం వ్యక్తం చేశారు, స్థానికులు ఎవరైనా ఆక్రమణ గురించి ప్రశ్నిస్తే దాడులకు దిగుతున్నారని తెలిపారు, ఆక్రమణదారుల చెర నుండి ధనకుంటను కాపాడి నీటి నిల్వకు చర్యలు తీసుకోవాలని, వరదల సమయంలో రాకపోకలకు అనువుగా బ్రిడ్జి నిర్మాణం చేపట్టాలని రైతులు కోరారు, అలుగు మరియు తూములను ఆక్రమణదారులు ధ్వంసం చేసిన విషయం మరియు రెవెన్యూ రికార్డుల ఆధారంగా హైకోర్టుకి నివేదిక అందిస్తామని స్థానిక తహసీల్దార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో తహసీల్దార్, సర్వేయర్, నీటి పారుదల శాఖ డి.ఈ, రైతులు బల్మూరి కాశన్న, బల్మూరి వెంకటయ్య, బద్దెల చిన్న బచ్చలు, గొడుగు నారయ్య, కామోజి బాల్ లింగం తదితరులు పాల్గొన్నారు.

## తల్లిమీద ప్రేమతో 10వ సారి అన్నదానం



**నార్కెట్ పల్లి, అక్షిత ప్రతినిధి, సెప్టెంబర్ 01**

మండలంలోని దాసరిగూడెం వాస్తవ్యులు పోలగోని బుచ్చమ్మ జ్ఞాపకార్ధంగా వారి కుమారులు పొలాగోని నాగరాజు వారి తల్లిమీద ప్రేమతో ప్రతి నేల కలిసి బిక్షాటన చేసే వారికీ, నిరుపేదలకు, బాటసారులకు, నిస్సహాయులకు 100మందికి మనం స్వచ్ఛంద సంస్థ ద్వారా అన్నదానం చేయడం జరుగుతుంది. కుమారుడు మాట్లాడుతూ మా అమ్మ ఎంతో కష్టపడి మమ్మల్ని ని ఇంత పెద్ద వాళ్ళని చేసింది. మా మధ్య నుండి దూరం అయిన మా మదిలో ఎల్లకాలం ఉంటాది, ఆలా ఉండానికి ప్రతి నేల నిరుపేదలకు దానం చేయడం జరుగుతుంది.దైద నాగరాజు మాట్లాడుతూ ఈ సంస్థ లో 10వ సారి అన్నదానం చేపియడం అనేది మాకు పోలగోని నాగరాజు భగవంతుడుతో సమానం ఎందుకంటే అతను 5000 ఇచ్చి అన్నదానం జరిపియ్యడం వలన వంటలు వండే అతను, కూరగాయలు అతను, కిరణం షాప్ అతను, నిరూపొసే అతను ప్లెక్సీ అతను రిక్షా అతను విరిందరికి జీవనోపాధి దొరుకుతుంది, అభాగ్యులకు ఆకలి తీరుతుందని,ఇంతకు మించిన దేవుడు మాకు ఎవ్వరున్నారు అని అన్నం తిన్న అతను దాతను దీవించిరి.ఇక్కడ ఒక వ్యవస్థనే నడుస్తుంది అని తెలియజేసాశారు.ఈ కార్యక్రమంలో పోలగోని ప్రవీణ్, చందు తదితరులు పాల్గొన్నారు.

## ప్రతి విద్యార్థి యుడైస్ ప్లేస్‌లో నమోదు చేసుకోవాలి

### విద్యాధికారి ఎల్. బాలునాయక్

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**



ప్రతి విద్యార్థి యుడైస్ ప్లేస్ లో నమోదు చేసుకోవాలని మిర్యాలగూడ మండల విద్యాధికారి ఎల్. బాలునాయక్ కోరారు. సోమవారం ప్రైవేట్ పాఠశాలల యాజమాన్యాలకు మండల వనరుల కేంద్రంలో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి విద్యార్థి వివరాలు యుడైస్ ప్లేస్ లో నమోదు చేయగలరని, ఏడు సంవత్సరాల విద్యార్థులకు ఆధార్ అప్డేషన్ పాఠశాలకు వచ్చి ఉచితంగా చేయించుకోవాలన్నారు. ప్రతి విద్యార్థికి ఎపీపీఎఆర్ ఐడి జనరేట్ చేయ వలనని, ప్రతి పాఠశాల తప్పనిసరిగా ప్రభుత్వ గుర్తింపు పొంది ఉండాలన్నారు. పాఠశాల గుర్తింపు ఏ పేరుతో ఉన్నదో అదేవిధంగా పాఠశాలల బోర్డులు ఉండాలన్నారు. మూసివేసిన పాఠశాలలు రికార్డులు ఎంఆర్సి కేంద్రానికి అప్పగించవలెను లేనిచో క్రిమినల్ కేసులు నమోదు చేస్తామన్నారు.

అడ్మిషన్ రిజిస్టర్లను అప్డేట్ చేసుకోగలరని ఎలాంటి ఆధారాలు లేకుండా పుట్టిన తేదీ మార్చకూడదని సమావేశంలో సూచనలు చేశారు. సమావేశంలో ప్రైవేట్ పాఠశాలల కరస్పాండెంట్లు ప్రిన్సిపాల్స్ పాల్గొన్నారు.

www.aakshitha.com
People's voice
అక్షిత
AKSHITHA NATIONAL DAILY



# అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే జీఎస్సార్

**వరంగల్, అక్షిత బ్యూరో:**



నమ్మి కొలిస్తే కోరిన కోరికలు తీరుతాయని భక్తులు విశ్వసించే రెండో తిరుపతిగా పేరుగాంచిన బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టలను టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తానని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. సోమవారం భూపాలపల్లి నియోజకవర్గం రేగొండ మండలం తిరుమలగిరి గ్రామ శివారు గుట్టల్లో ఉన్న బుగులోని వెంకటేశ్వర స్వామి జాతర అభివృద్ధి కొరకు అటవీ శాఖ నిధులు రూ.160 లక్షలతో వివిధ అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే ముఖ్య అతిథిగా హాజరై శంకుస్థాపన చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ.. బుగులోని వెంకటేశ్వర స్వామి గుట్టలను టూరిజం హబ్ గా అభివృద్ధి చేస్తానని అన్నారు. ఇదివరకే జాతరకు వచ్చే అన్ని రోడ్లకు నిధులు మంజూరు చేయించినట్లు ఎమ్మెల్యే గుర్తు చేశారు. అట్టి పనులు గుత్తేదారు నిర్లక్ష్యంతో ఆలస్యం జరుగుతున్న మాట వాస్తవమేనన్నారు. పనులు మొత్తం త్వరితగతిన పూర్తి అయ్యేలా చూస్తానన్నారు. రూ.160 లక్షలతో మెట్లను విస్తరించడం, రెండు వైపులా రెయిలింగ్ ఏర్పాటు, భక్తులకు త్రాగునీటి కొరకు కోనేరు నుండి గుట్టపైకి మంచి నీటి సౌకర్యం ఏర్పాటు చేస్తున్నట్లు ఎమ్మెల్యే తెలిపారు. మరిన్ని నిధుల కొరకు ప్రభుత్వానికి ప్రతిపాదనలు పంపామని, ఆ నిధులు కూడా మంజూరు అయితే జాతర లో అభివృద్ధి పనులు చేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వెంట పలువురు ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, అధికారులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

# అన్ని దానాలకంటే అన్నదానం గొప్పది

:-దామర వేణు

**నార్కట్ పల్లి, అక్షిత ప్రతినిధి, సెప్టెంబర్ 01:-**



మండల పరిధిలోని చౌడంపల్లి గ్రామంలో వినాయక కమిటీ, ఛత్రపతి శివాజీ మహారాజ్ కమిటీ ఆధ్వర్యలలో అన్నప్రసాద వితరణ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా దామేర వేణు పాల్గొని మాట్లాడుతు వినాయక మండపాల వద్ద అన్నదాన చేయడం పుణ్య కార్యమని ఇలాంటి అన్నదాన కార్యక్రమాలలో పెద్ద ఎత్తున భక్తులు పాల్గొని అన్నదాన వితరణ స్వీకరించి భగవంతుని ప్రేమకు, కృపకు ప్రార్దులు కావాలని కోరారు. అనంతరం ముఖ్య అతిథిలుగా హాజరైన దామేర వేణు- సంధ్య దంపతులను కమిటీ సభ్యులు శాలువాతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో చెర్కుపల్లి సూర్యదానం, చెర్కుపల్లి విష్ణు ,వినయ్, దుబ్బ కృష్ణ,శివ, సైదులు, టోని, నాగరాజు, వేణు, వంశీ,మీనయ్య, మహేష్, సురేష్, కోటి, ,మణీధర్ ,మొరార్జీ, ప్రశాంత్, స్వామి తదితరులు పాల్గొన్నారు.

# సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం

**నార్కట్ పల్లి, అక్షిత ప్రతినిధి సెప్టెంబర్ 01:**



మండల కేంద్రంలో కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న దుష్ప్రచారాన్ని నిరసిస్తూ మాజీ గ్రంథాలయ సంస్థ చైర్మన్ రేగట్టే మల్లికార్జున్ రెడ్డి, మాజీ ఎంపీపీ సూదిరెడ్డి నరేందర్ రెడ్డి ఆధ్వర్యంలో బిఆర్ఎస్ పార్టీ శ్రేణులు భారీ స్థాయిలో రాస్తా రోకో చేపట్టారు. రాష్ట్ర ప్రభుత్వానికి వ్యతిరేకంగా నిదానాలు చేస్తూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. సుమారుగా గంటపాటు సాగిన ఆందోళనలో బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలు రేవంత్ రెడ్డి కక్షపూరిత వైఖరిని తీవ్రంగా ఖండించారు. ఈ సందర్భంగా రేగట్టే మల్లికార్జున్ రెడ్డి మాట్లాడుతూ తెలంగాణ ప్రజల ఆత్మగౌరవానికి కాలేశ్వరం ప్రాజెక్టుపై నిరాధార ఆరోపణలు చేయడం కాంగ్రెస్ అసలైన దురుదేశాన్ని బయటపెడుతుందని విమర్శించారు. ప్రాజెక్టు ద్వారా కోట్ల మంది రైతులకు, ప్రజలకు మేలు జరుగుతుందని చూడలేకనే కుట్రపూరిత రాజకీయాలు చేస్తున్నారని మండిపడ్డారు. కేవలం రాజకీయ ప్రయోజనాల కోసం కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు వంటి ప్రజాహిత నేతలపై తప్పుడు ఆరోపణ చేయడం సరికాదన్నారు. తెలంగాణ ప్రజలతో, రైతులతో మరియు కార్మికులతో కలిసి బృహత్తర ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. రేవంత్ రెడ్డి పాలనలో తెలంగాణ అభివృద్ధి జరగడం లేదని ఆగిపోతున్న అభివృద్ధిని మళ్లీ దూసుకుపోవడానికి బిఆర్ఎస్ కదలికలు విప్లవంలా మారుతాయని వ్యాఖ్యానించారు. ప్రజల కష్టాలు రైతుల కన్నీళ్లు, విద్యార్థుల కలలు ఇవన్నీ కాంగ్రెస్ కుతంత్రాలకు బలికాకుండా రక్షించేందుకు తాము కట్టుబడి ఉన్నామని తెలిపారు. ఈ కార్యక్రమం లో చెరువుగట్టు మాజీ సర్పంచ్ బాలకృష్ణ, పుల్లంల ముత్తయ్య, చిరుమర్తి యాదయ్య,బొల్లు జేలేందర్ రెడ్డి , కొత్త నరసింహ, మేక వెంకట్ రెడ్డి, మహేశ్వరం సతీష్, దేశి రెడ్డి సందిప్ రెడ్డి ,సత్తిరెడ్డి, ప్రజ్ఞాపురం రామకృష్ణ, చిట్యాల రవిచంద్ర, నాగరాజు, జానీ,పరమేష్, మల్లేష్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రజావాణిలో వచ్చిన అర్జీలను పరిష్కరించాలి



**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :**

సోమవారం రోజు కలెక్టరేట్ సమావేశ మందిరంలో జరిగిన ప్రజావాణి కార్యక్రమంలో వివిధ ప్రాంతాల ప్రజల నుండి 49 అర్జీలను, జిల్లా రెవెన్యూ అదనపు కలెక్టర్ వీరా రెడ్డి , స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ భాస్కర్ రావు కలసి అర్జీలను స్వీకరించారు. సంబంధిత అధికారులు దరఖాస్తులను పెండింగ్ లేకుండాఎప్పటికప్పుడ పరిశీలించి పరిష్కరించాలన్నారు.అందులో రెవిన్యూ శాఖ 40 జిల్లా పంచాయతీ శాఖ 4 , సంక్షేమశాఖ,మున్సిపాలిటీ , విద్యా, సర్వే ల్యాండ్స్ , లీడ్ బ్యాంకు శాఖలకు ఒక్కొకటి చొప్పున వచ్చాయని తెలియజేశారు.వివిధ శాఖలకు వచ్చిన దరఖాస్తులను తక్షణమే పరిశీలించి ప్రజల సమస్యలు పరిష్కరించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు.ఈ కార్యక్రమంలో జడ్పీ సీఈఓ శోభా రాణి, జిల్లా రెవిన్యూ అధికారి జయమ్మ, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారి నాగిరెడ్డి,హౌసింగ్ పి.డి విజయ సింగ్,వివిధ శాఖల జిల్లా అధికారులు పాల్గొన్నారు.

# అబద్ధపు ప్రచారాలతో కొనసాగుతున్న కాంగ్రెస్ పాలన

## కాలేశ్వరం ప్రాజెక్టుపై కాంగ్రెస్ చేస్తున్న తప్పుడు ప్రచారాలను తిప్పి కొట్టాలి

## బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి.

**ములుగు, అక్షిత బ్యూరో:**

రేవంత్ రెడ్డి నిరంకుశ పాలనకు వ్యతిరేకంగా అసెంబ్లీలో కాళేశ్వరంపైన కాంగ్రెస్ నాయకులు చేస్తున్న తప్పుడు ప్రచారాలను తెలంగాణ ప్రజలు తిప్పి కొట్టాలని బీఆర్ఎస్ ములుగు నియోజకవర్గ ఇంచార్జి బడే నాగజ్యోతి పిలుపు నిచ్చారు. సోమవారం ములుగు జిల్లా కేంద్రంలో రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మను దగ్ధం చేసి 163 వ జాతీయ రహదారిపై బైటాయించి బీఆర్ఎస్ శ్రేణులతో కలిసి రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగాబడే నాగజ్యోతి మాట్లాడుతూ, కెసిఆర్ సారథ్యంలో ప్రాణాలకు తెగించి కొట్లాడి తెచ్చుకున్న రాష్ట్ర అత్యున్నత చట్టం సభ ఐన తెలంగాణ అసెంబ్లీలోని నాలుకోట్ల ప్రజల హక్కులను రేవంత్ రెడ్డి కాలరాచాడని ఆమె ఆరోపించారు. పోరాటాలతో సాధించిన తెలంగాణ గడ్డపై ముఖ్యమంత్రిగా ఉండి ఆంధ్ర ప్రయోజనాల కోసం రేవంత్ ఆరాటపడడం అత్యంత దుర్మార్గమైన చర్య అని అన్నారు. తెలంగాణకు వెన్నుపోటు పొడిచి ఏపీకి గోదావరి జలాలను





రాసి ఇచ్చేందుకు రేవంత్ రెడ్డి చేస్తున్న కుట్రలు అసెంబ్లీ సాక్షిగా బట్టబయలు అయ్యాయని అన్నారు. నిన్న అసెంబ్లీలో జరిగిందంతా తెలంగాణను బలిపెట్టి బనకచర్ల కోసం రేవంత్ ఆడిన బాగోతం తప్ప మరొకటి కాదని ఆమె ఆరోపించారు. కాలేశ్వరంపై సిబిఐ విచారణ అనేది ఒక పార్టీ పైన జరుగుతున్న దాడి కాదు మొత్తం తెలంగాణను ఏడారిగా మార్చే విద్రోహ చర్యగా భావిస్తున్నామని అన్నారు. ఒక వైపు రేవంత్ మరోవైపు బాబు ఇంకోవైపు మోడీ ముగ్గురు కలిసి తెలంగాణను శాశ్వతంగా దెబ్బతీసే దుర్మార్గమైన కుట్రలకు తెరతీశారని తెలిపారు.

పాత బాస్ కు రిటర్న్ గిఫ్ట్ ఇచ్చేందుకు నమ్మి ఓటేసిన తెలంగాణ ప్రజలను బలి చేసేందుకు సిద్ధమైనారని అన్నారు. తెలంగాణ వరప్రదాయిని కాలేశ్వరం ప్రాజెక్టును బలిచేసేందుకు బాబు తెరపైకి తెచ్చిన బనకచర్ల తోనే ఈ మొత్తం కుట్రలకు బీజం పడిందని తెలిపారు. ఒకవైపు బనకచర్ల ముప్పుతో పాటు ఇచ్చంపల్లి ని తెరపైకి తెచ్చి మొత్తంగా మేడిగడ్డను ముంచే కుతంత్రం చేస్తున్నారని మండి పడ్డారు. తెలంగాణ రైతుకు మరణ శాసనం రాయాలన్నది ముగ్గురు కలిసి ఆడుతున్న పన్నాగమని ఆమె ఆవేదన వ్యక్తం చేశారు. కాలేశ్వరం కమిషన్ నుంచి సిబిఐ విచారణ దాకా ప్రతి దాని వెనక మోడీ చంద్రబాబు రేవంత్ ఈ ముగ్గురు హస్తం ఉందని అన్నారు. ప్రియాంక గాంధీ సిబిఐ ఈడీలను ప్రతిపక్ష పార్టీల ప్రభుత్వాలను కూల్చడానికి వారిని వేదించడానికి మోడీని వాడుకుంటున్నారని నిలదీయలేదా, అప్పుడు సిబిఐ తప్పు అయినప్పుడు ఇప్పుడు ఒ ప్పు ఎలా అవుతుందని ఆమె ప్రశ్నించారు. న్యాయస్థానాలపై నమ్మకం ఉందని కోర్టులో నిలబడి గోష్ నివేదిక రుచి చూపెట్టి బిఆర్ఎస్ ను దెబ్బతీయాలని చూస్తే పార్టీ శ్రేణులే కాదు తెలంగాణ ప్రజలు చూస్తూ ఊరుకోరని ఆమె హెచ్చరించారు.ఈ కార్యక్రమంలో ములుగు మండల అధ్యక్షుడు సానికొమ్ము రమేష్ రెడ్డి, బీఆర్ఎస్ జిల్లా మండల నాయకులు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# అనాజ్ పూర్ గ్రామంలో ఉన్న సీలింగ్ భూమిని పెదలకు పంచాలని ఆర్ డి ఓ ఆఫీసు ముందు సిపిఎం ధర్నా

**ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి :**

అనాజ్ పూర్ గ్రామంలో ప్రభుత్వం ఇచ్చిన పేదల సీలింగ్ భూములను గుంజుకుని పెద్దలకు ఇవ్వాలని చూస్తున్నా, ప్రభుత్వానికి వ్యతిరేకంగా ఇబ్రహీంపట్నం ఆర్డీఓ ఆఫీసు ముందు, గేటు మూసివేసి ఎవరిని లోపలికి పోకుండా, సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో సోమవారం ముట్టడి చేయడం జరిగింది. అక్కడికి పోలీసులు రావడంతో ఉధృత వాతావరణం ఏర్పడింది. పోలీసుల చొరవతో ఆర్డీఓ అనంతరెడ్డి వచ్చింది రైతులతో మాట్లాడి వారం రోజుల్లో దాన్ని సమాచారం తెప్పించుకొని పరిష్కరిస్తామని చెప్పడంతో సర్దు మనిగింది.అనంతరం ఇబ్రహీంపట్నం ఆర్డీఓ అనంతరెడ్డి కి మేమోరాండం ఇవ్వడం జరిగింది.ఈ సందర్భంగా సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి పగడాల యాదయ్య కార్యక్రమంలో పాల్గొని మాట్లాడుతూ, సర్వేనెంబర్, 274,275,276,277, 78,281, లో 1991 సంవత్సరంలో125 ఎకరాలు 125 మందికి సీలింగ్ భూమిలో అసైన్డ్ ఇవ్వడం జరిగింది. వారికి పట్టా సర్టిఫికెట్లు, 80 మందికి పాసుబుక్కులు, ఇవ్వడం జరిగింది, తెలంగాణ ప్రభుత్వం వచ్చిన తర్వాత ధరణి పోర్టల్ తీసుకొచ్చి పేదలకు ఎటువంటి భూ సమస్యలు ఉన్న పరిష్కరిస్తామని చెప్ప అనాజ్పూర్ రైతులకు మాత్రం తెలంగాణ పాస్బుక్కులు ఇవ్వలేదు, అప్పటినుండి రైతులు కలవని అధికారులు లేరు ప్రజాప్రతినిధులు లేరు, అప్పటినుండి రైతులు తిరుగుతూనే ఉన్నారు. ఆ భూముల్ని, ఫిలిం సిటీ యాజమాన్యానికి, కార్పొరేట్ సంస్థలకి కార్ చౌకగా అప్పజెప్పి రైతుల నోట్లో మట్టి కొట్టాలని ఈ ప్రభుత్వం చూస్తుంది. అదే ఫిలిమ్ సిటీలో సర్వే నెంబర్ 307,301, లో దాదాపు 20 ఎకరాల వరకు, వారి కబ్జాలో ఉంది, సర్వేనెంబర్ 251 లో 10 ఎకరాలు, ఆక్రమించి, కోర్టు కేసు పేరుతో రైతులను రాకుండా అడ్డుకుంటున్నారు. ఫిలిం సిటీ లో ఉన్న ప్రభుత్వ భూములను సర్వే చేసి వెలికి తీయకుండా, రైతులు నమ్ముకొని బతుకుతున్న భూములను, బడా బాబుల దార దత్తం చేయడం సరైనది కాదని అన్నారు సిపిఎం పార్టీ జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు ఏర్పుల,



నరసింహ మాట్లాడుతూ, ఫిలిం సిటీ యాజమాన్యం, వేముల కత్వ, ఇందిరమ్మ సాగర్, పటేల్ కుంట ఎఫ్ టి ఎల్ భూములను, ఆక్రమించి భారీ నిర్మాణాలు చేసిన వాటి దగ్గరికి మాత్రం, ఇరిగేషన్ అధికారులు, రెవిన్యూ అధికారులు చూసి చూడనట్టు ఉంటున్నారు, బడా బాబులు కార్పొరేట్ సంస్థలు ఫిలిం సిటీ లాంటి యాజమాన్యాలు ఎన్ని ప్రభుత్వ భూములు చెరువులు కుంటలు ఆక్రమించిన పట్టించుకోకుండా పేదలకు, బ్రతకడానికి ఇచ్చిన భూములను మాత్రం గుంజుకుంటున్నారు, కావున ఆ ప్రాంతంలో ప్రభుత్వ భూములను సర్వే చేసి, కబ్జాదారుల నుండి రక్షించి అర్హులైన పేదలకు ఇల్లాసలాలకి సాగు భూములకి ఇవ్వాలని సిపిఎం పార్టీ డిమాండ్ చేస్తుంది, చెరువును, కత్వను ఆక్రమించిన, ఫిలిం సిటీ యాజమాన్యం పైన, జీనియస్ రియల్ ఎస్టేట్ వ్యాపారుల పైన చర్యలు తీసుకొని చెరువులో పూడ్చిన మట్టిని, ఎప్పుడు కట్టిన గోడల్ని కూల్చివేయాలని కోరారు, కావున అనాజ్పూర్ రైతులకు పట్టా పాస్ బుక్కులు ఇచ్చి ఆ రైతులని ఆదుకోవాలని డిమాండ్ చేశారు,

ఈ కార్యక్రమంలో సిపిఎం పార్టీ రంగారెడ్డి జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మీ సామెల్, జిల్లా కమిటీ సభ్యులు జంగయ్య, సుమలత, మండల కమిటీ సభ్యులు గుండె శివకుమార్, వర్కాల ముత్యాలు, బాలరాజ్,

ఎలకపల్లి మహేష్, ఇంజమూరి రవి, బిక్షపతి, రాములు, శ్రీను, రైతులు, మహిళలు పాల్గొన్నారు.

# పంతాలు కాదు ప్రజల పక్షం నిలవాలి

**యాదాద్రి భువనగిరి అక్షిత న్యూస్ :**

కాళేశ్వరం ప్రాజెక్టు కూలిందని గ్లోబల్ ప్రచారం చేస్తున్న రాష్ట్ర ప్రభుత్వం అదే కాళేశ్వరం ప్రాజెక్టు నుండి మోటర్ ఆన్ చేసి గోదావరి నీటిని వాడుకుంటుందని ప్రాజెక్టు కూలితే నీళ్లు ఎలా ఎత్తిపోస్తున్నారని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి నిశితంగా విమర్శించారు. కాంగ్రెస్ పార్టీ కాళేశ్వరం ప్రాజెక్టు దుష్ప్రచారం మానుకోవాలని బస్వాపురం ప్రాజెక్టు నుండి భారీ బైక్ ర్యాలీ తో గోదావరి నీటిని తీసుకొచ్చి తెలంగాణ తల్లి విగ్రహానికి జలాభిషేకం చేసి కాంగ్రెస్ పార్టీకి వ్యతిరేకంగా జిల్లా కేంద్రంలో నిరసన తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కాళే శ్వరం ప్రాజెక్టు కూలిపోయిందని రూ. లక్ష కోట్లు గంగలో పోశారని , ఒక్క ఎకరానికి కూడా నీళ్లు ఇవ్వలేదంటూ కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అసత్య ఆరోపణలు మానుకోవాలని భువనగిరి నియోజకవర్గ ఇంచార్జి, మాజీ ఎమ్మెల్యే





పైళ్ళ శేఖర్ రెడ్డి, బిఆర్ఎస్ పార్టీ రాష్ట్ర నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డిలు అన్నారు. సోమవారం బిఆర్ఎస్ పార్టీ జిల్లా కార్యాలయంలో కాళేశ్వరం జలాలతో తెలంగాణ తల్లికి జలాభిషేకం చేశారు. అనంతరం కాళేశ్వరం ప్రాజెక్ట్ పైన, కేసీఆర్ పైన కాంగ్రెస్ పార్టీ చేస్తున్న కుట్రలకు నిరసనగా జిల్లా కార్యాలయం నుండి పెద్ద ఎత్తున బైక్ ర్యాలీ తో జిల్లా కేంద్రంలో ని ప్రిన్స్ చౌరస్తా లో రాస్తారోకో నిర్వహించి ముఖ్యమంత్రి దిష్టిబొమ్మను తగులబెట్టి నిరసన తెలిపారు.

ఈ సందర్భంగా ప్రభుత్వ వ్యతిరేక విధానాలపై నిరసన చేస్తున్న టిఆర్ఎస్ పార్టీ శ్రేణులను పోలీసులు అడ్డుకోవడంతో తోపులాట చోటుచేసుకుని ఒక్కసారిగా గందరగోళం ఏర్పడింది. ఈ కార్యక్రమంలో మాజీ ప్రభుత్వ విప్, ఆలేరు మాజీ శాసనసభ్యులు గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, బి.ఆర్.ఎస్ జిల్లా అధ్యక్షులు కంచర్ల రామకృష్ణ రెడ్డి, మాజీ ఎమ్మెల్యేలు బూడిద బిక్షమయ్య గౌడ్, బి ఆర్ ఎస్ వి రాష్ట్ర ఉపాధ్యక్షులు తుంగ బాలు, రైతు సమన్వయ సమితి జిల్లా మాజీ అధ్యక్షులు కొలుపుల అమరేందర్, బిఆర్ఎస్ భువనగిరి పట్టణ మండల అధ్యక్షులు ఏవి కిరణ్ కుమార్, జనగాం పాండు, మండల పట్టణ ప్రధాన కార్య దర్శులు ఓం ప్రకాష్ గౌడ్, రచ్చ శ్రీనివాస్ రెడ్డి, జిల్లా నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# చలో హైదరాబాద్‌కు తరలి వెళ్లిన ఉపాధ్యాయులు

**తిరుమలగిరి,అక్షిత ప్రతినిధి:**



కంట్రిబ్యూటరీ పెన్షన్ విధానాన్ని వ్యతిరేకిస్తూ పి ఆర్ టి యు టి ఎస్ రాష్ట్ర శాఖ ఆధ్వర్యంలో హైదరాబాద్ లోని ఇందిరాపార్కు వద్ద సి పి ఎస్ రద్దు మహాధర్నాకి తిరుమలగిరి మండలం నుండి అధిక సంఖ్యలో పాల్గొనడం జరిగింది. ఇట్టి ధర్నాకి తరలివెళ్లిన వారిలో పి ఆర్ టి యు టి ఎస్ తిరుమలగిరి మండల శాఖ అధ్యక్షులు కే. అశోక్ రెడ్డి , ప్రధాన కార్యదర్శి బి లక్ష్మణ్ , రాష్ట్ర ఉపాధ్యాక్షులు ఏ రాములు , మండల అసోసియేట్ అధ్యక్షులు సి ఏచ్ యాదగిరి , మండల కార్యదర్శిబి. సుందర్ మరియు సీనియర్ సభ్యులు కే. సత్తిరెడ్డి , ఎస్ డి. దస్తగిరి , ఎం డి. అసిఫ్ అలీ , జి. దుర్గా ప్రసాద్ , .మున్వర్ , శ్రీనివాస్ , . శ్రీనివాస్ , .మహేష్ , . రఫీ , . రమేష్ , మహేష్ , ఎల్లయ్య ,. భాస్కర్ తదితరులు పాల్గొన్నారు.

# కస్తూర్బా బాలికల విద్యాలయ నూతన భవన ప్రారంభోత్సవ స్థల పరిశీలన

**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**



సూర్యాపేట జిల్లా చింతలపాలెం మండల కేంద్రంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయం నూతన భవన ప్రారంభోత్సవం కార్యక్రమం ఇరిగేషన్, పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి చేతుల మీదుగా మంగళ`వారం రోజున మధ్యాహ్నం 3 గంటలకు ప్రారంభోత్సవం జరుగుతుంది. ఇట్టి కార్యక్రమానికి ముందస్తుగా స్థల పరిశీలనకు చింతలపాలెం తహసీల్దార్ తుమ్మల సురేందర్ రెడ్డి మాట్లాడుతూ ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా ముందస్తు చర్యలు తీసుకోవడం జరిగిందని తెలియజేయడం జరిగింది. వీరితో పాటు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ చిలకల శ్రీనివాసరెడ్డి,మండల విద్యాధికారి నారప రాజు శ్రీనివాసరావు,కేజీబీవీ చింతలపాలెం ఎస్ .ఓ ప్రసన్న , గ్రామ యువకులు, పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# భయంకరమైన రోగాల నుండి గ్రామాన్ని కాపాడాలని తాసిల్దార్‌కు వినతి.



**మునగాల (అక్షిత న్యూస్ )**

సూర్యాపేట జిల్లా మునగాల మండల కేంద్రంలో ఉన్నటువంటి పెద్ద చెరువుకు ఆనుకొని ఉన్న నారాయణ గూడెం గ్రామంలోని ప్రజలు డెంగ్యూ మలేరియా లాంటి విష జ్వరాలతో బాధపడుతున్నారు. అట్టి గ్రామానికి విష జ్వరాలు రావడానికి చెరువు యొక్క నీటి నిల్వ ప్రధాన కారణం అని గ్రామ ప్రజలు తమ ఆవేదనను మండల తహసీల్దార్ కు వినతి పత్రం రూపంలో అందించారు. నిలువ నీటిని దిగువ ప్రాంతానికి వదిలి తమ గ్రామ ప్రజలను కాపాడాలని తహసీల్దార్ కు తమ గోడును విన్నవించుకున్నారు. ఈ కార్యక్రమంలో బిసి యువజన నాయకులు, గడ్డం లక్ష్మీనారాయణగ్రామ పెద్దలు సోమిరెడ్డి రాజశేఖర్ రెడ్డి మంగయ్య జగన్నాథం మెట్ట గడపల శ్రీను తొండల గురవయ్య తదితరులు పాల్గొన్నారు.

Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
తెలంగాణ దిక్సూచి
మంగళవారం | 02 | సెప్టెంబర్ | 2025 | పేజీలు: 08



# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

యూరియా కోసం రైతుల ధర్నా

యూరియా ఇవ్వడంలో అధికారుల నిర్లక్ష్యం

హామీ ఇవ్వడంతో ధర్నా విరమించిన రైతులు



దుబ్బాక, అక్షిత ప్రతినిధి : యూరియా సరఫరాలో నెలకొన్న సందిగ్ధత రైతుల ఆగ్రహానికి గురిచేసింది. పాలకులు, అధికారుల చిత్తశుద్ధి లోపంతోనే రైతులు రోడ్డెక్కారు. యూరియా పంపిణి చేయడంలో వ్యవసాయ ..మిగతా 2లో



# ఒకే సాఫ్ట్‌వేర్‌తో రిజిస్ట్రేషన్, సర్వే

త్వరలో 408 నక్షా గ్రామాల్లో రీసర్వే

ప్రజలకు మెరుగైన పారదర్శక సేవలు

సర్వేతో భూవివాదాలకు చెక్

రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి: ప్రజలకు మరింత మెరుగైన పారదర్శక సేవలు అందించడానికి వీలుగా అవినాభావ సంబంధమున్న రెవెన్యూ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్, సర్వే విభాగాలను అనుసంధానం చేసేలా సాఫ్ట్ వేర్‌ను రూపొందిస్తున్నామని రెవెన్యూ, హౌసింగ్, సమాచార పౌరసంబంధాల శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ..మిగతా 2లో

# రెవిన్యూ దరఖాస్తులే అత్యధికం

ప్రజావాణి ఫిర్యాదులకు

తక్షణ పరిష్కారం చేయాలి

కలెక్టర్ డాక్టర్ సత్య శారద



వరంగల్, అక్షిత బ్యూరో : వరంగల్ జిల్లా కలెక్టరేట్ కాన్ఫరెన్స్ లో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమానికి జిల్లా కలెక్టర్ డాక్టర్ సత్య శారద, అదనపు కలెక్టర్ జి సంధ్యారాణి , డిఆర్వో విజయలక్ష్మితో పాటు పాల్గొని ప్రజల నుంచి వినతులు స్వీకరించడమైనది. ఈ ప్రజావాణికి 120 దరఖాస్తులు రాగా వాటిని వివిధ శాఖల అధికారులకు ఎండార్స్ చేయడమైనది. అధిక సమస్యలపై వచ్చిన ..మిగతా 2లో



# అన్నపూర్ణేశ్వరుని వర్ణంలో శ్రీ సిద్ధి వినాయకుడు

పటాన్‌చెరు, అక్షిత ప్రతినిధి : పటాన్‌చెరు మండల పరిధిలోని రుద్రారంలో శ్రీ సిద్ధి గణపతి వినాయక చవితి వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా ఆరవ రోజు అన్నపూర్ణేశ్వరుని వర్ణం అలంకరణలో భక్తులకు దర్శనమిచ్చాడు. భక్తులు అధిక సంఖ్యలో శ్రీ సిద్ధి గణపతిని దర్శించుకుని, స్వామివారి ..మిగతా 2లో

# ప్రతిపక్షాల గొంతునొక్కిండ్రు





భగ్గుమన్న గులాబీ శ్రేణులు

మిర్యాలగూడలో నిరసన

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి : కాళేశ్వరంపై వేసిన కమీషన్ రిపోర్టు మీద అసెంబ్లీలో జరిగిన చర్చలో ప్రతిపక్షాల గొంతునొక్కి కేటీఆర్, హరీష్ రావులనుమాట్లాడనివ్వకపోవటంపై అదేవిధముగా తెలంగాణ రాష్ట్రం సాధించిన కేసిఆర్ పై లేనిపోని అభాండం మోపి కాళేశ్వరంపై జరుగుతున్న కేసును సిబిఐ కు అప్పజేప్పడంపై తీవ్రంగా ఖండించిన మిర్యాలగూడ బిఆర్ఎస్ శ్రేణులు ..మిగతా 2లో

# దెబ్బతిన్న రోడ్లకు అంచనాలు సిద్ధం చేయాలి



కలెక్టర్ ఇలా త్రిపాఠి

నల్గొండ, అక్షిత ప్రతినిధి : ఇటీవల కురిసిన భారీ వర్షాలు వల్ల దెబ్బ తిన్న రహదారులకు సంబంధించి అంచనాలు రూపొందించి సమర్పించాలని జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు. సోమవారం రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ. రేవంత్ రెడ్డి హైదరాబాద్ నుండి భారీ వర్షాలు, వరద నష్టాలపై అన్ని జిల్లాల కలెక్టర్లు, ఎస్పీలు, సంబంధిత శాఖల అధికారులతో వీడియో కాన్ఫిరెన్స్ నిర్వహించారు. వీడియో కాన్ఫరెన్స్ ..మిగతా 2లో

www.aakshitha.com People's voice అక్షిత AKSHITHA NATIONAL DAILY



## అన్నపూర్ణేశ్వరుని వర్ణంలో శ్రీ సిద్ధి వినాయకుడు

మొదటి పేజీ తరువాయి...

దీవెనలు పొందారు.భక్తులు 108 ప్రదక్షిణలు చేసి స్వామివారి కృపకు పాత్రులయ్యారు. ఈ సందర్భంగా దేవాలయంలో స్వామివారికి ఆలయ అర్చకులు జగదీష్ స్వామి, అజయ్ శర్మ, సంతోష్ పంతులు ప్రత్యేక అలంకరణలతో స్వామివారికి పంచామృత అభిషేకం, మహాలక్ష్మి హెూమం, మహా నైవేద్యం, మంగళహారతి, ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ కార్యనిర్వహణ అధికారి ఎస్. లావణ్య మాట్లాడుతూ వార్షిక బ్రహ్మోత్సవాల సందర్భంగా 6వ రోజు గణేష్ గడ్డ దేవాలయంలో ప్రత్యేక అలంకరణ అన్నదాన కార్యక్రమాలను నిర్వహించామన్నారు.భక్తులు పెద్ద ఎత్తున స్వామివారిని దర్శించుకునేందుకు విచ్చేస్తుండడంతో అన్ని సౌకర్యాలు సమకూరుస్తున్నామని ఈ సందర్భంగా ఆమె తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, ఆలయ సిబ్బంది ఈశ్వర్, సోమేశ్వర్, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

## రెవిన్యూ దరఖాస్తులే అత్యధికం



మొదటి పేజీ తరువాయి...

దరఖాస్తులు రెవెన్యూ 58, బల్దియా 29 రాగా మిగతా శాఖలకు 33 దరఖాస్తులు వచ్చాయని, వచ్చిన దరఖాస్తులను సంబంధిత శాఖల అధికారులకు ఎండార్స్ చేస్తూ త్వరితగతిన పరిష్కరించాలని ఆదేశించారు. ఈ ప్రజావాణి కార్యక్రమంలో జిల్లా పరిషత్ సీఈవో డిఆర్డిఏ ఇంచార్జ్ పిడి రాంరెడ్డి, హౌసింగ్ పీడీ గణపతి, వ్యవసాయ శాఖ జాయింట్ డైరెక్టర్ అనురాధ, వరంగల్ నర్సంపేట ఆర్డీవోలు సత్యపాల్ రెడ్డి, ఉమారాణి , జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి సాంబశివరావు, సంక్షేమ శాఖ హాస్టల్ ఆర్సివో అపర్ణ, సంక్షేమ శాఖ అధికారి రాజమణి సంబంధిత శాఖలహెజిల్లా అధికారులు ప్రజలు ఎక్కువ సంఖ్యలో పాల్గొన్నారు.

## ప్రతిపక్షాల గొంతునొక్కిండ్రు



మొదటి పేజీ తరువాయి...

మిర్యాలగూడ పట్టణం రెడ్డి కాలనీ బిఆర్ఎస్ పార్టీ కార్యాలయం నుండి బస్టాండ్ వరకు నిరసనకు పార్టీ అధిష్టానం పిలుపు, మాజీ ఎమ్మెల్యే నల్లమోతు భాస్కర్ రావు సూచన మేరకు

మాజీ ఎమ్మెల్యే తిప్పన విజయసింహారెడ్డి అధ్వర్యంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. నిరసనకు పార్టీ శ్రేణులు పాల్గొని రేవంత్ రెడ్డి డౌన్ డౌన్, కాంగ్రెస్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు మార్మోగాయి.

అనంతరం తిప్పన విజయసింహారెడ్డి మాట్లాడుతూ 6 దశాబ్దాల కలను సాకారం చేసిన మాజీ ముఖ్యమంత్రి, బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ తెలంగాణ రాష్ట్రాన్ని సాధించడమే కాకుండా, అవతరణ అనంతరం 10 సంవత్సరాలు ముఖ్యమంత్రి గా ఉండి , తెలంగాణను అన్ని రంగాలలో అభివృద్ధి చేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం కెసిఆర్ పై అక్కసు వెళ్లగక్కుతూ ఇచ్చిన గ్యారెంటీలను అమలు చేయకుండా కాలం వెల్లదీస్తూ కాళేశ్వరం మీద లేని పోనీ పనికిమాలిన మాటలు ఆరోపణలు చేస్తున్నారన్నారు. కార్యక్రమంలో ఎడవెల్లి శ్రీనివాస్రెడ్డి, ధనావత్ చిట్టిబాబునాయక్, అన్నభీమోజు నాగార్జునచారి, ఎండి.మోహసిన్అలీ, ఎండి.యూసుఫ్, హాతీరాంనాయక్, కుందూరు వీరకోటిరెడ్డి, ధనావత్ బాలాజీ నాయక్, ఎండి.షోయబ్, పద్మశెట్టి కోటేశ్వరరావు, ధీరావత్ రవినాయక్, కుర్ర శ్రీను నాయక్, మాజీ కౌన్సిలర్లు, మాజీ సర్పంచ్లు, మాజీ ఎం పిటీసిలు, వార్డు ఇంచార్జిలు, నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# యూరియా కోసం రోడ్డెక్కిన రైతులు

మొదటి పేజీ తరువాయి...



అధికారులు నిర్లక్ష్యం చేస్తున్నారని ఆగ్రహించి రాయపోల్ మండల కేంద్రంలోని ఫర్టిలైజర్ షాప్ ల వద్ద యూరియా కోసం నాలుగు రోజుల నుండి తిరుగుతున్న యూరియా అందుబాటులో లేకపోవడంతో రైతులు ధర్నా, రాస్తారోకో చేశారు. మండలంలోని ఆయా గ్రామాలకు చెందిన రైతులు మండల కేంద్రానికి చేరుకొని గంటపాటు ధర్నా రాస్తారోకో నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. గంటలు, రోజుల తరబడి వేచి ఉన్న రైతులకు మాత్రం యూరియా కష్టాలు తప్పడం లేదు. తిండి తిప్పలు మానేసి ఫర్టిలైజర్ షాపుల వద్ద క్యూలైన్లో నిలబడి ఉన్న ఫర్టిలైజర్ చుట్టూ యూరియా కోసం తిరిగి అలసిపోతున్నామని వ్యవసాయ అధికారులు రైతుల బాధలు అర్థం చేసుకోకపోవడంతో రైతులు రోడ్డుపై బైఠాయించి ధర్నా నిర్వహించారు. యూరియా ఇవ్వడంలో ప్రభుత్వం అధికారులు అలసత్వం వహిస్తున్నారని రైతులు ఆందోళన చేశారు. ప్రభుత్వానికి వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ రాస్తారోకో నిర్వహించి నిరసన తెలిపారు. వ్యవసాయ శాఖ అధికారులకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. నాలుగు రోజులు గడుస్తున్న ఇంతవరకు యూరియా ఇవ్వడంలో వ్యశాయ శాఖ అధికారులు వైఫల్యం చెందారని పలు గ్రామాల రైతులు వాపోయారు. యూరియా కోసం గంట పాటు రైతులు ధర్నా రాస్తారోకో చేయడంతో మండల కేంద్రంలో ఉద్రిక్తంగా మారడంతో



పరిస్థితులు గమనించిన స్థానిక ఎస్సై మానస పోలీస్ సిబ్బందితో అక్కడికి చేరుకుని రైతులను సముదాయించారు. అయినప్పటికీ రైతులు యూరియా ఇచ్చేవరకు కదిలే ప్రసక్తి లేదని రైతులు తేల్చి చెప్పడంతో ఎస్సై మానస మండల వ్యవసాయ అధికారి నరేష్ కు సమాచారం అందించడంతో అక్కడికి చేరుకొని ధర్నా చేస్తున్న రైతులను సముదాయించారు. యూరియాను రైతులందరికీ అందే విధంగా చర్యలు తీసుకుంటామని వ్యవసాయ అధికారి నరేష్, ఎస్సై మానస హామీ ఇవ్వడంతో రైతులు ధర్నాను విరమించారు. రైతులు చేపట్టిన ధర్నా కార్యక్రమానికి బిఆర్ఎస్ రాష్ట్ర యువజన నాయకులు హనుమండ్ల రాజిరెడ్డి, ఇప్ప దయాకర్, మండల నాయకులు గౌరీ గారి పరుశరాములు, మండలంలోని వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

## దెబ్బతిన్న రోడ్లకు అంచనాలు సిద్ధం చేయాలి

మొదటి పేజీ తరువాయి...

అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఇటీవల భారీ వర్షాలకు ఆర్ అండ్ బి రహదారులు మాత్రం దెబ్బతినడం జరిగిందని, అందువల్ల నష్టం అంచనా వివరాలను వెంటనే తయారుచేసి సమర్పించాలని ఆర్ అండ్ బి అధికారులను ఆదేశించారు.అంతకుముందు రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ .రేవంత్ రెడ్డి వీడియో కాన్ఫరెన్స్ లో మాట్లాడుతూ ప్రకృతి విపత్తుల వల్ల జరిగిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని కలెక్టర్ లను ఆదేశించారు.

రాష్ట్ర వ్యాప్తంగా ఆర్ బి, పంచాయతీ రాజ్ శాఖ ల కి చెందిన రోడ్లు తెగిపోవటం, లోలెవల్ కాజ్ వే లు, కల్వర్ట్ ల డ్యామేజ్,

ఇరిగేషన్ కి సంబంధించి మైనర్, మేజర్ ప్రాజెక్ట్ లకి, చెరువు కట్టలకి చేయాల్సిన మరమ్మత్తులు సంబంధించిన వాటి గురించి అధికారులను అడిగి తెలుసుకున్నారు. వరదల వల్ల పంచాయతీ రాజ్, ఆర్ బి రోడ్లు, అగ్రికల్చర్, విద్యుత్ మిషన్ భగీరథ, ఇరిగేషన్ తదితర శాఖలకి సంబందించిన నష్టాలపై వేగవంతంగా నివేదికలు సమర్పించాలని జిల్లా కలెక్టర్లకు ఆదేశాలు ఇవ్వాలని ప్రభుత్వ ప్రధాన



కార్యదర్శి రామకృష్ణారావును ముఖ్యమంత్రి ఆదేశించారు.

రాష్ట్ర నీటిపారుదల, పౌర సరఫరాల శాఖ మంత్రి నలమాద ఉత్తమ్ కుమార్ రెడ్డి, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, రెవిన్యూ, హౌజింగ్, సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి, పంచాయతీ రాజ్ గ్రామీణభివృద్ధి శాఖ మంత్రి సీతక్కవ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు, సి ఎస్ రామకృష్ణారావు, సీనియర్ ఐఏఎస్ అధికారులు,ఈ వీడియో కాన్ఫిరెన్స్ లో పలు సూచనలు చేశారు. జిల్లా నుండి ఎస్ పి శరత్ చంద్ర పవార్, మిర్యాలగూడ సబ్ కలెక్టర్ నారాయణ్ అమిత్,రెవెన్యూ అదనపు కలెక్టర్ జె.శ్రీనివాస్, దేవరకొండ ఏఎస్ పి మౌనిక, ఆర్డీవోలు, గృహ నిర్మాణ శాఖ పీడీ రాజ్ కుమార్, పశు సంవర్ధక శాఖ అధికారి రమేష్, మున్సిపల్ కమిషనర్లు,తదితరులు ఈ వీడియో కాన్ఫరెన్స్ కు హాజరయ్యారు.

## ఒకే సాఫ్ట్‌వేర్‌తో రిజిస్ట్రేషన్, సర్వే



మొదటి పేజీ తరువాయి...

వెల్లడించారు. రిజిస్ట్రేషన్లకు సర్వే మ్యాప్ ను జతచేయాలని భూభారతి చట్టంలో పేర్కొనడం జరిగింది. దీనిని దృష్టిలో పెట్టుకొని భూభారతి పోర్టల్ సర్వే మ్యాప్ లింక్ చేసేలా భవిష్యత్తు అవసరాలను దృష్టిలో పెట్టుకొని సాఫ్ట్ వేర్ను అభివృద్ధి పరుస్తున్నామని తెలిపారు. డాక్టర్ బిఆర్ అంబేద్కర్ రాష్ట్ర సచివాలయంలోని తన కార్యాలయంలో సోమవారం ఈ అంశంపై రెవెన్యూ, స్టాంప్స్ రిజిస్ట్రేషన్, సర్వే విభాగం, ఎన్ఐసి అధికారులతో సమావేశం నిర్వహించారు.

ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ భూ భారతి పోర్టల్లో ఎలాంటి సాంకేతిక సమస్యలు రాకుండా పోర్టల్ నిర్వహణ మరింత సులభతరంగా ఉండేలా చర్యలు తీసుకోవాలని ఎన్ఐసి అధికారులకు సూచించారు. కొత్తగా అభివృద్ధి చేసే సాఫ్ట్‌వేర్‌లో కోర్టు కేసుల మానిటరింగ్ సిస్టమ్ ఉండేలా చూడాలన్నారు. నక్షా లేని ఐదు గ్రామాలలో రీసర్వే కొలిక్కివచ్చిన నేపథ్యంలో మిగిలిన 408 గ్రామాల్లో మరి కొద్ది రోజుల్లోనే రీసర్వేను ప్రారంభించబోతున్నామని తెలిపారు. భవిష్యత్తులో తెలంగాణ రాష్ట్రంలో భూవివాదాల పరిష్కారానికి ఈ సర్వే మార్గదర్శకంగా ఉంటుందన్నారు. ఈ సమావేశంలో రెవెన్యూ కార్యదర్శి డి.ఎస్. లోకేష్ కుమార్, స్టాంప్స్ %ం% రిజిస్ట్రేషన్ ఐజి రాజీవ్ గాంధీ హనుమంతు, సిసిఎల్ఏ కార్యదర్శి మంధా మకరందెం. ఎన్.ఐ.సి. ఎస్.ఐ.ఓ ప్రసాద్, విజయ్‌మోహన్, కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

# పత్తి చేనుల ధ్వంసంపై గిరిజనుల ఆగ్రహం

### ఫారెస్ట్ అధికారులపై చర్యలు తీసుకోవాలని న్యూడెమోక్రసీ ఆధ్వర్యంలో డిమాండ్ - ఐటిడిఏ ముందు ధర్నా.



**దుమ్ముగూడెం/ అక్షిత న్యూస్:** చర్ల, దుమ్ముగూడెం మండలాలు పరిసర ప్రాంతాల్లో పత్తి పంటలను ఫారెస్ట్ అధికారులు ధ్వంసం చేసిన ఘటన పెద్ద వివాదంగా మారింది. మూడు దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములను ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా పంటలను నాశనం చేయడంపై రైతులు, ఆదివాసీ మహిళలు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ డివిజన్ కమిటీ ఆధ్వర్యంలో ఆదివాసీలు, రైతులు పెద్ద ఎత్తున భద్రాచలం ఐటిడిఏ కార్యాలయం ముందు ధర్నా నిర్వహించారు. ధ్వంసమైన పత్తి మొక్కలతోనే ఐటిడిఏ ఎదుట నిరసన తెలియజేశారు. అనంతరం ఐటిడిఏ పీవో రాహుల్‌కు వినతిపత్రం సమర్పించారు.

ధర్నాలో పాల్గొన్న రైతులు మాట్లాడుతూ తాము 30 ఏళ్లుగా గడ్డోరుగట్టు, మామిడిగూడెం వంటి ప్రాంతాల్లో సాగు చేస్తున్న భూముల్లోనే పంటలు వేసుకున్నామని, అప్పులు తెచ్చి ఆభరణాలు, ఆస్తులు తాకట్టు పెట్టి వేసిన పంటను ఒక్కసారిగా ధ్వంసం చేయడంతో చావు తప్ప మిగతా మార్గం లేదని వాపోయారు. కొత్తగా వచ్చిన ఫారెస్ట్ అధికారులు జాతి వివక్షతో వ్యవహరిస్తూ ఆదివాసీలను కించపరుస్తున్నారని వారు ఆరోపించారు.

ధర్నాను ఉద్దేశించి మాట్లాడిన సిపిఐ ఎంఎల్ న్యూడెమోక్రసీ జిల్లా సహాయ కార్యదర్శి గౌని నాగేశ్వరరావు, డివిజన్ కార్యదర్శి ముసలి సతీష్‌లు ఫారెస్ట్ హక్కుల చట్టం, 1/70 యాక్ట్, పిసా యాక్ట్ లాంటి చట్టాలు పేరుకే ఉన్నాయని, కానీ వాటి అమలు లేవని విమర్శించారు. ఫారెస్ట్ అధికారులు తమ అధికారాన్ని దుర్వినియోగం చేస్తూ రైతుల పంటలను నాశనం చేస్తున్నారని, మహిళలపై అక్రమంగా కేసులు పెట్టడం ఆపాలని, పంటలను ధ్వంసం చేసిన అధికారులపై క్రిమినల్ కేసులు నమోదు చేసి వెంటనే సస్పెండ్ చేయాలని డిమాండ్ చేశారు. అదేవిధంగా మూడు దశాబ్దాలుగా సాగు చేస్తున్న భూములకు ఆదివాసీలకు హక్కు పట్టాలు ఇవ్వాలని, వారిని అక్రమంగా అడవుల నుండి గెంటేయడానికి ప్రయత్నాలు మానుకోవాలని కోరారు. ఫారెస్ట్ అధికారులు జాతి వివక్షతతో వ్యవహరిస్తూ ఆదివాసీల జీవనాధారాన్ని నాశనం చేస్తున్నారని వారు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా పీవో రాహుల్ మాట్లాడుతూ గురువారం చర్చలు జరిపి సమస్యను పరిష్కరించడానికి ప్రయత్నిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో న్యూడెమోక్రసీ నాయకులు సూర్యకాంతం, కొండపనేని సత్యనారాయణ, కాక చంద్రయ్య, మట్ట నరసింహారావు, కుంజ జోగారావు, మీడియం భద్రయ్య, సోడి రమణ, పొంది కమల, కనితి జయమ్మ, మడకం సుక్కమ్మ, సున్నం ఆదిలక్ష్మి, మీడియం రాధా తదితరులు పాల్గొన్నారు.

## ఐఐఐడీ ఐ3 సిరీస్-6లో పాల్గొన్న గీతం ఆర్కిటెక్చర్ విద్యార్థులు...

### జెఎన్ఏఎఫ్ఏయూలో నిర్వహించిన ఐఐఐడీ





**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** ఇండియన్ ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఇంటీరియర్ డిజైనర్స్ (ఐఐఐడీ) ఇటీవల జవహర్ లాల్ నెహ్రూ ఆర్కిటెక్చర్ అండ్ ఫైన్ ఆర్ట్స్ విశ్వవిద్యాలయం (జేఎన్ఏఎఫ్ఏయూ) హైదరాబాదులో నిర్వహించిన ప్రతిష్టాత్మక ఐ3 సిరీస్-6లో గీతం స్కూల్ ఆఫ్ ఆర్కిటెక్చర్ ఏడో సెమిస్టర్ విద్యార్థులు పాల్గొన్నారు. హైదరాబాదు చుట్టుపక్కలున్న ఆర్కిటెక్చర్ విద్యార్థులు, నిపుణులను ఓ వేదిక మీదకు తీసుకొచ్చి, వారి అనుభవాలను ఇతరులతో పంచుకోవడానికి ఈ వేదిక దోహదపడింది. ప్రముఖ అభ్యాసకులతో ప్రత్యక్ష పరస్పర చర్య ద్వారా వర్ధమాన ఆర్కిటెక్టులు, డిజైనర్లలోని డిజైన్ ప్రక్రియ యొక్క సూక్ష్మ నైపుణ్యాలను బహిర్గతం చేయడం లక్ష్యంగా ఐ3 సిరిస్-6ను నిర్వహించారు. బొమ్మారెడ్డి శ్రీధర్ రెడ్డి, మేఘనా దులాని గెహెన్వర్, మానస దేవభక్తునితో సహా ప్రముఖ ఆర్కిటెక్టులు ఈ కార్యక్రమంలో పాల్గొని, స్ఫూర్తిదాయకమైన ప్రసంగాలు చేశారు. సమకాలీన డిజైన్ సవాళ్లు, వినూత్న పరిష్కారాలపై విలువైన అంతర్దృష్టులను అందించారు. ఆకర్షణీయమైన ప్రశ్నోత్తరాలతో ముగిసిన ఈ కార్యక్రమం, వక్తలతో విద్యార్థులు సన్నిహితంగా సంభాషించడానికి, వృత్తిపై లోతైన దృక్పథాలను పొందేందుకు వీలు కల్పించింది. గీతం తరఫున అసిస్టెంట్ ప్రొఫెసర్ ఆర్.స్నిగ్ధ రాయ్ విద్యార్థులను సమన్వయం చేశారు. ఈ కార్యక్రమంలో దాదాపు 10-12 ఆర్కిటెక్చర్, డిజైన్ కళాశాలలకు చెందిన 300 మందికి పైగా విద్యార్థులు పాల్గొన్నారు. విభిన్న ఆలోచనలు, అభ్యాసాలకు ఇదో వేదికగా తోడ్పడడమే గాక, ఔత్సాహిక ఆర్కిటెక్టులలో ప్రొఫెషనల్ నెట్ వర్కింగ్, సహకార అభ్యాసానికి బాటలు వేసిన ఓ సుసంపన్నమైన అనుభవంగా మిగిలింది.

## గోనేమ్మ యూత్ గణనాధుని దర్శించుకున్న ఎంపీ రఘునందన్ రావు...

### నూతన అధ్యక్షుడు మేకల దయానంద్ కీ ఘన సన్మానం





**పటాన్‌చెరు అక్షిత ప్రతినిధి:** వినాయక చవితి పర్వదినం పురస్కరించుకొని పటాన్‌చెరు టౌన్ పరిధిలోని గోనెమ్మ బస్తీ లో వినాయక నవరాత్రి ఉత్సవాలలో భాగంగా గోనెమ్మ యూత్ అసోసియేషన్ నిర్వహించే గణేష్ నవరాత్రుల, వినాయక మండపం లో మెదక్ ఎంపీ రఘునందన్ రావు ప్రత్యేక పూజలు చేశారు, తదనంతరం ఉత్సవ కమిటీ ఎంపీకి ఘనంగా శాలువ, దండతో సన్మానించారు, గోనేమ్మ బస్తి నూతన అధ్యక్షుని మేకల దయానంద్ నీ శాలువతో ఘనంగా సత్కరించిన రఘునందన్ రావు, గణనాథుడి కృపతో ప్రజలందరూ సుఖసంతోషాలతో, ఆయురారోగ్యాలతో ఉండాలని కోరుకున్నట్లు తెలిపారు, ఈ కార్యక్రమంలో తెలంగాణ రాష్ట్ర డీలర్ల సంఘం అధ్యక్షుడు నాయికోటి రాజు, కాసాల సుధాకర్, యూత్ అసోసియేషన్ సభ్యులు గుండమ్మలరాజు, నాయకోటి భూపాల్, కరుణాకర్వెంకటేష్, మహేష్, మల్లేష్, దత్తు, బస్తివాసులు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మార్వో ఆఫీస్ ముందు బిజెపి ఆధ్వర్యంలో ధర్నా

### రైతులకు సకాలంలో యూరియా సరఫరా చేయాలి

### బిజెపి సీనియర్ నాయకులు పిఏసిఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి



**రామన్నపేట అక్షిత ప్రతినిధి:** రైతులకు సకాలంలో యూరియాను సరఫరా చేయాలని డిమాండ్ చేస్తూ పాత బస్టాండ్ నుండి ర్యాలీగా బయలుదేరి రామన్నపేట ఎమ్మార్వో ఆఫీస్ ముందు ధర్నా నిర్వహించి అనంతరం వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నాయకులు పిఏసిఎస్ డైరెక్టర్ కన్నెకంటి వెంకటేశ్వరాచారి మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ముందు చూపు లేకుండా రైతులకు యూరియా సరఫరా చేయడంలో నిర్లక్ష్యం వల్ల యూరియా కొరత తీవ్రంగా నెలకొందని ఇదే అదునుగా భావించి కొంతమంది వ్యాపారస్తులు యూరియాను అధిక రేట్లకు విక్రయిస్తున్నందువలన రైతులు తీవ్రంగా నష్టపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులకు సరిపర యురియాను తక్షణమే అందించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బిజెపి సీనియర్ నాయకులు కొమ్ము యాదయ్య, కట్కూరి బిక్షపతి, నకిరేకంటి సుదర్శన్, ఏలూరి రవి, యాదాసు లక్ష్మణ్, డోగిపర్తి భాస్కర్, కడగంచి జంగయ్య, గుండాల అంజయ్య, గొరిగే బీరప్ప, కానుకుంట్ల అంజయ్య, గుంటోజు కృష్ణమాచారి, కూనూరు సుధాకర్, రాజన్నగారి రమేష్, సుర్వి హరిబాబు, మేడబోయిన ఉపేందర్, మందడి శ్రీధర్ రెడ్డి, తాటిపాముల లింగస్వామి, వడ్డేపల్లి శ్రీనివాస్, బూడిద కిరణ్, కర్నాటి నరేష్ నేత, క్యాస సత్యనారాయణ, చంద్రగిరి వెంకటేష్, హనుమంతరావు, కాందూరి నరేష్, సంగిశెట్టి వేణు, వనం వెంకటేశ, పోశం రవి, అక్కెనపల్లి రాము, వెంకటరమణ, నకిరేకంటి రవి, వేముల శివ, బొడిగ రాజు తదితరులు పాల్గొన్నారు.

## కాకి ప్రాణాన్ని కాపాడిన ఫైర్ మెన్ ప్రసాద్



**వరంగల్, అక్షిత బ్యూరో:** వరంగల్ మహానగరంలోని 39 వ డివిజన్ సాకరాశి కుంట ప్రాంతంలో ఉన్న ఎయిర్టెల్ సెల్ టవర్ కి చుట్టూ తెల్లవారుజాము నుండి కావు కావు అని ఒకటే అరుపులతో కాకులంతా తిరుగుతుండగా స్థానికులు ఇండ్లలో నుంచి బయటికి వచ్చి చూశారు. సెల్ టవరికి కాకి యాలాడుతూ కనబడింది. వెంటనే స్థానికులు ఫైర్ ఆఫీస్ కి ఫోన్ చేశారు. ఫైర్ సిబ్బంది స్పందించి వాహనంతో అక్కడికి చేరుకున్నారు. టవర్కు వేలాడుతున్న కాకిని చూసి చాలా రిస్క్ తో తన ప్రాణాల సైతం లెక్కచేయకుండా ఫైర్ మెన్ ప్రసాద్ తన ఆఫీసర్ సూచనల మేరకు తోటి సిబ్బంది సహకారంతో టవర్ ఎక్కి కాకిని రక్షించాడు. కాకిని కాపాడగా అక్కడి నుండి కాకి చాలా సంతోషంగా ఎగిరిపోయింది. అక్కడ ఉన్న స్థానికులు ఫైర్ మెన్ ప్రసాద్ ని అభినందించారు. ఫైర్ ఆఫీసర్ నవీన్, సిబ్బంది పాల్గొన్నారు.

## గణపతికి ప్రత్యేక పూజలు భక్తులకు అన్నదానం



మహబూబ్ నగర్, అక్షిత ప్రతినిధి : నాల్గవ తరగతి ఉద్యోగుల సంఘం ఆధ్వర్యంలో జిల్లా కలెక్టర్ కార్యాలయం ఆవరణలో ఏర్పాటు చేసిన వినాయక విగ్రహ మండపం వద్ద సోమవారం జిల్లా కలెక్టర్ విజయేందిర బోయి ప్రత్యేక పూజలు నిర్వహించి అన్నదాన కార్యక్రమాన్ని ప్రారంభించారు.ప్రజావాణి కార్యక్రమంనకు దరఖాస్తులు సమర్పించడానికి వచ్చిన ప్రజలకు, కలెక్టర్ కార్యాలయ అధికారులకు, ఉద్యోగులకు వడ్డించి అన్నదానం ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, నాల్గవ తరగతి సంఘం ఉద్యోగుల సంఘం అధ్యక్షులు నరేందర్, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## గణనాధునికి ప్రత్యేక పూజలు

**ఘనంగా అన్నదాన కార్యక్రమం**



చౌటుప్పల్,అక్షిత ప్రతినిధి: ప్రతి పనిలో విఘ్నాలను తొలగించి.. విజయం సిద్ధించేలా ఆశీర్వదించే స్వామి విఘ్నేశ్వర స్వామి అని చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్ తెలిపారు.చౌటుప్పల్ మున్సిపల్ కేంద్రం వలిగొండ రోడ్డులో,శ్రీ బాలాజీ వెంకటేశ్వర స్వామి దేవాలయం ప్రక్కన శ్రీ విఘ్నేశ్వర యూత్ అసోసియేషన్ ఆధ్వర్యంలో పాత్రికేయులు ప్రతిష్ఠించిన వినాయక విగ్రహానికి చౌటుప్పల్ మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బత్తుల విప్లవ్ గౌడ్- వాణి దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ఏసిపి మధుసూదన్ రెడ్డి,సిఐ మన్మధకుమార్,సింగిల్ విండో చైర్మన్ చింతల దామోదర్ రెడ్డి,మాజీ మున్సిపల్ వైస్ చైర్మన్ బత్తుల శ్రీశైలం గౌడ్,టిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు గిర్కాటి నిరంజన్ గౌడ్,మున్సిపల్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు సుర్వి నరసింహ గౌడ్,కాంగ్రెస్ పార్టీ నాయకులు సందగళ్ళ సతీష్ గౌడ్,మాజీ గ్రంధాలయ చైర్మన్ ఉడుగు మల్లేష్ గౌడ్,సీనియర్ కాంగ్రెస్ పార్టీ నాయకులు బడుగు మాణిక్యం,బిఆర్ఎస్ యువజన నాయకులు తోర్పునూరి నరసింహ గౌడ్,యువజన కాంగ్రెస్ నాయకులు తొర్పునూరి రవి గౌడ్,ది ప్రెస్ క్లబ్ చౌటుప్పల్ అధ్యక్షులు దోనూరి రామ్ రెడ్డి తో కలిసి అన్నదాన కార్యక్రమం ప్రారంభించారు. ఈ అన్నదాన కార్యక్రమంలో పాత్రికేయులు,పుర ప్రజలు, అధిక సంఖ్యలో భక్తులు పాల్గొన్నారు.

# గొర్రెలకు వచ్చే జబ్బులకు నివారణ చర్యలు చేపట్టాలి

**మేకల మల్లి బాబు యాదవ్**

**పశుసంవర్ధక శాఖ జెడి కు వినతిపత్రం ఇచ్చిన అఖిల భారత యాదవ మహాసభ నాయకులు**



ఖమ్మం /అక్షిత బ్యూరో : గొర్రెలకు సీజనల్ గా వచ్చే జబ్బుల పై నివారణ చర్యలు చేపట్టాలని అఖిల భారత యాదవ మహాసభ జిల్లా గౌరవాధ్యక్షులు మేకల మల్లి బాబు యాదవ్ జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య జిల్లా యాదవ యువజన అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ డిమాండ్ చేశారు.సోమవారం నాడు జిల్లా పశు సంవర్ధక శాఖ జేడీ డాక్టర్ పురందర్ ను అఖిల భారత యాదవ మహాసభ నాయకులు గొర్రెల సమస్యలపై మరియు జబ్బుల నివారణ చర్యలు చేపట్టాలని వినతిపత్రం సమర్పించారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జీవాలకు సీజనల్ గా ముఖ్యంగా వర్షాకాలంలో వచ్చే నీలి నాలుక గొంతువాపు వ్యాధి చిటుకు వ్యాధి ఊపిరితిత్తుల నిమ్ము లాంటి అంటు వ్యాధులు ఎక్కువగా వచ్చి గొర్రెలు మరణించే పరిస్థితి ఉందని. దీనివలన గొర్రెల పెంపకం దారులు ఆర్థికంగా తీవ్రంగా నష్టపోయే అవకాశం ఉందని వీటిపై తక్షణమే అధికారులు స్పందించి చర్యలు చేపట్టాలని పెంపకం దారులు అమాయకత్వంతో తెలిసి తెలియక మందుల షాపులు వాళ్లు అధిక ధరలకు ఇచ్చిన మందుల్ని కొనుక్కొని తీవ్రంగా నష్టపోతు న్నారని అదేవిధంగా గొర్రెల పెంపకం దారులకు జబ్బులపై అవగాహన సదస్సులు ఏర్పాటు చేయాల ని నట్టల నివారణ మందులు వెంటనే పోయాలని తదితర సమస్యలపై వినతి పత్రం సమర్పించడం జరిగిందని నాయకులు తెలిపారు. జెడి పురంధర్ ఈ సమస్యలపై స్పందించి వారం రోజులలో డి వార్మింగ్ చేస్తామని అదేవిధంగా ప్రస్తుతం వ్యాధి నిరోధక వ్యాక్సిన్ను కార్యక్రమం నడుస్తుందని అవగాహన సదస్సులు కూడా ఏర్పాటు చేస్తామని తెలిపినట్లుగా వివరించారు. ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్ చేతుల నాగేశ్వరరావు మొరి మేకల కోటయ్య తోటేటి లింగరాజు వాకధాని కోటేశ్వరరావు వాకధాని వలరాజు బండారు ప్రభాకర్ కన్నెబోయిన రవి పల్లెబోయిన కోటేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## పాత పెన్షన్ విధానం అమలు చేయాలి

**సిపిఎస్ వద్దు, ఓ పి ఎస్ కావాలి....**

**సిపిఎస్ జిల్లా నాయకులు బడుగుల సైదులు**




కోదాడ అక్షిత ప్రతినిధి: సెప్టెంబర్ ఒకటి పెన్షన్ విద్రోహ దినం సందర్భంగా సోమవారం నాడు కోదాడ పట్టణంలోని జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో తెలంగాణ ఉద్యోగ ఉపాధ్యాయ జాయింట్ యాక్షన్ కమిటీ సారధ్యంలో ఉపాధ్యాయులు నల్ల బ్యాడ్జీలు , ప్లే కార్డులతో సిపిఎస్ కు వ్యతిరేకంగా నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. తెలంగాణ రాష్ట్ర సిపిఎస్ సంఘం సూర్యాపేట జిల్లా నాయకులు బడుగుల సైదులు పాల్గొని మాట్లాడినారు. మేనిఫెస్టోలో చెప్పిన విధంగా ప్రస్తుత ప్రభుత్వం భద్రత, భరోసా లేని సిపిఎస్ విధానాన్ని రద్దుచేసి పాత పెన్షన్ విధానాన్ని అమలు చేయాలని కోరారు. తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యోగులు, ఉపాధ్యాయులు సిపిఎస్ విధానాన్ని వ్యతిరేకిస్తూ దశలవారీగా వివిధ రూపాలలో నిరసన ,ఆందోళన కార్యక్రమాలు చేపడుతున్న పరిస్థితి దృష్ట్యా ప్రభుత్వం తక్షణమే ఉద్యోగుల భవిష్యత్ సంక్షేమం కోసం పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలన్నారు. పెన్షన్ ఉద్యోగుల హక్కు , అమలు చేయడం ప్రభుత్వాల బాధ్యతనీ తెలిపినారు. న్యాయబద్ధమైన పాత పెన్షన్ విధానాన్ని అందరికీ అమలు చేయాలని కోదాడ మండల విద్యాధికారి పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయులు ఎండి. సలీం షరీఫ్, ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు డి మార్కండేయ, ఓ పి ఎస్ ఉపాధ్యాయ మిత్రులు మద్దతు తెలియజేసినారు. కా ర్యక్రమంలో కోదాడ డివిజన్ సిపిఎస్ ఉపాధ్యాయులు జానకిరామ్, వేణు కుమార్, రవి, శ్రీనివాసరావు, అశోక్ గౌడ్, ఇందిర, విజయ, సురేష్,జానీ, ధర్మ, ఆదిల్, సందీప్ రెడ్డి పాల్గొన్నారు.

## గణేష్ నవరాత్రి ఉత్సవాలకు ప్రతి ఒక్కరు సహకరించాలి

**అన్నదానం పుణ్యకార్యం**

**మేడవరపు అశోక్ రావు రాధిక**



కోదాడ అక్షిత ప్రతినిధి: గణేష్ నవరాత్రి ఉత్సవాలకు హిందూ దేవాలయాలకు ప్రతి ఒక్కరూ సహకరించాలని అన్నదాత మేడవరపు అశోక్ రావు రాధిక లు అన్నారు ఉత్తమ్ పద్మావతి నగర్ డెవలప్మెంట్ వారి ఆధ్వర్యంలో గణేష్ ఉత్సవ కమిటీ గణేష్ నవరాత్రుల సందర్భంగా మహా అన్నదాన కార్యక్రమానికి దాతలుగా మేడవరపు అశోక్ రావు రాధిక దంపతుల వారి కుమారుడు ఆదిత్య సహకారంతో పెద్ద ఎత్తున అన్నదాన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఉత్తమ్ పద్మావతి నగర్ డెవలప్మెంట్ కమిటీ సభ్యులు మాట్లాడుతూ ప్రతి ఏటా వినాయక చవితికి స్థానిక ప్రజలు సహకారం మరువలేనిదని ఈ కార్యక్రమాన్ని ప్రతి యేటా నిర్వహిస్తున్నామని ముందు ముందు అందరి సహకారంతో పెద్ద ఎత్తున గణేష్ నవరాత్రి ఉత్సవాలు కొనసాగిస్తున్నామన్నారు. ఈ సందర్భంగా అన్న ప్రసాద వితరణ దాత మెడవరపు అశోక్ రావు దంపతులకు కమిటీ సభ్యులు కృతజ్ఞతలు తెలిపారు.ఈ కార్యక్రమంలో కమిటీ అధ్యక్షులు కొంపల్లి మంగయ్య, శ్రీనివాస్ గౌడ్, వంగవీటి సురేష్, కొంబు శ్రీను, కొంపల్లి , బాల్ రెడ్డి, నాగేశ్వరరావు, శ్రీనివాస్, సర్వయ్య, పాపారావు వార్డు ప్రజలు భక్తులు పాల్గొన్నారు.

# కాళేశ్వరం అవినీతిపై సిబిఐకి అప్పజెప్పడం హర్షణీయం

## మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న



**తుంగతుర్తి అక్షిత ప్రతినిధి:** కాళేశ్వరం అవినీతి తిమింగలాలపై ,ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి, సిబిఐకి అప్పజెప్పడం హర్షించదగ్గ విషయమని తుంగతుర్తి మార్కెట్ వైస్ చైర్మన్ చింతకుంట్ల వెంకన్న మాదిగ అన్నారు.

గత బి ఆర్ ఎస్ హయాంలో అప్పటి మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ హరీష్ రావు ఈటల రాజేందర్ సమక్షంలో కాళేశ్వరం నిర్మాణం ను ఆర్థికపరమైనటువంటి లోపాల కారణంగా కాళేశ్వరం నిర్మాణం చేయడం వల్ల కూలిపోయిందని ఆరోపించారు. కాళేశ్వరం ప్రాజెక్టు నిర్మాణ పనులపై విచారణ చేసిన పీసీ ఘోష్ కమిషన్ 80 వేల పుస్తకాలు చదివిన అపార మేధావి కేసీఆర్. ఇంజనీరింగ్లు శాస్త్రవేత్తల సలహాలు సూచనలు తీసుకోకుండా నిర్మాణ కారణంగా కూలిపోయినదని తేల్చి చెప్పినది. అయినా కూడా టిఆర్ఎస్ నాయకులు అజ్ఞానంగా, రోడ్లపైకి వచ్చి తమ నాయకుని అరెస్టును ఆపడం కోసం పసలేని ప్రసంగాలు చేస్తూ జబ్బలు ,చర్చుకోవడం ధర్నాలు రాస్తారోకాలు చేయడంవారి అజ్ఞానానికి నిదర్శనం అన్నారు. ఎమ్మెల్సీ కల్వకుంట్ల కవిత మాజీ ముఖ్యమంత్రి కల్వకుంట చంద్రశేఖర రావు కడిగిన ముఖ్యమని చెబుతూ, ఆనాడు మంత్రులుగా పని చేసిన హరీష్ రావు, సంతోష్ రావులు కాళేశ్వరం దొంగలని పేర్కొనడం హాట్ టాపిక్ గా మారింది. ఇకనైనా బిఆర్ఎస్ మంత్రులు ,ఎమ్మెల్యేలు, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పై తప్పుడు ప్రకటనలు చేయడం మానుకోవాలని హెచ్చరించారు .ఆరోపించారు కాళేశ్వరం మేడిగడ్డ తొమ్మిది శెట్టి ప్రాజెక్టుల రూపకల్పన .నిర్మాణ అనుమతులు నిరంతరం మార్చి అంచనా వేయాన్ని లక్షల కోట్ల రూపాయలు పెంచి. అవినీతిగా లక్షల కోట్ల రూపాయల సంపాదించుకోవడం జరిగిందని దుయ్యబట్టారు. ఇప్పటికే ఈ ప్రాంతవాసులు గత ఎన్నికల్లో మాజీ ఎమ్మెల్యే గాదరి కిషోర్ కు తగిన బుద్ధి చెప్పినారు. రాబోయే ఎన్నికల్లో కనీసం డిపాజిట్ కూడా రాదని ఎద్దేవ చేశారు.

# దాసరి ఆంజనేయులుకి కార్పొరేటర్ల సత్కారం ప్రశంసలు..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి:** శేరిలింగంపల్లి కార్పొరేటర్ రాగం నాగేందర్ యాదవ్ , పటాన్చెరు కార్పొరేటర్ మెట్టు కుమార్ యాదవ్ లు ఆంజనేయులు కుమారుడి గ్రాడ్యుయేషన్ ప్రోగ్రాంలో పాల్గొని అమెరికా నుండి తిరిగి వచ్చిన సందర్భంగా ఆయనకు శాలువాతో సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. రాగం నాగేందర్ యాదవ్ కార్పొరేటర్ మాట్లాడుతూ ప్రతి విద్యార్థి తల్లిదండ్రులు విద్యార్థుల పట్ల క్షుణ్ణంగా పరిశీలిస్తూ సన్మార్గంలో నడుచుకొనుటకు మార్గ నిర్దేశం చేయాల్సినది తల్లి తండ్రి బాధ్యత అయితే, గురువులు ఉన్నతమైన విద్యా బోధన చేస్తూ రేపటి భావి భారత పౌరులనుగా తీర్చిదిద్దే విధంగా విద్యారంగంలో గాని క్రీడారంగంలో గాని అన్ని రంగాలలో గాని మార్గ నిర్దేశం చేసి ఉన్నత శిఖరాలలో నిలబెడతారని తెలిపారు. ఆంజనేయులు కుమారుడు భరత్ కుమార్ హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ క్యాంపస్ స్కూల్ నుండి విద్యను ప్రారంభించి విద్యా అభ్యాసన్ని ప్రారంభించి కేంద్రియ విద్యాలయంలో పదవ తరగతి పూర్తి చేసి అమెరికాలో ప్రతిష్టాత్మకమైన టెక్సాస్ టెక్ యూనివర్సిటీ నుండి గ్రాడ్యుయేషన్ పట్టా పొందడం చాలా గర్వంగా ఉందని కార్పొరేటర్ తెలిపారు.



ప్రతిష్టాత్మకం.. టెక్సాస్ టెక్ యూనివర్సిటీ అమెరికా పుత్రోత్సవంతో ఆనందపరవశం చెందామని ఆంజనేయులు ఆనందాన్ని వ్యక్తం చేశారు. శేరిలింగంపల్లికి చెందిన దాసరి ఆంజనేయులు పెద్ద కుమారుడు దాసరి భరత్ కుమార్ అమెరికాలోని టెక్సాస్ టెక్ యూనివర్సిటీ నుండి గ్రాడ్యుయేషన్ పట్టాను అందుకున్నారు. యూనివర్సిటీలో జరిగిన గ్రాడ్యుయేషన్ కార్యక్రమానికి హాజరవడం చాలా సంతోషదాయకంగా ఉందని తెలిపారు.

భరత్ కుమార్ తండ్రి మాట్లాడుతూ నీ చిట్టి చేతిని పట్టుకోవడం నుండి నువ్వు డిగ్రీ పట్టుకోవడం వరకుచూశాను. ఎంతో గొప్ప ప్రయాణం అది. నువ్వు చాలా కష్టపడ్డావు. ఎంతో ఎదిగావు. మేమందరం గర్వపడేలా చేశావు అంటూ సంతోషంతో పేర్కొన్నారు. నీకు మేము అమ్మానాన్నగా అయినందున ఎంతో గర్వపడుతున్నామని భావోద్వేగంతో సంతోషం వ్యక్తం చేశారు. పట్టుదల, అంకితభావం, కష్టపడేతత్వం, ఉంటే చాలు ఉన్నత శిఖరాలను అధిరోహించవచ్చని నిరూపించారు.

యూఎస్ఏ లో చదివి పట్టభద్రుడుగా అవ్వడంతోపాటు డిస్టిక్షన్ లో ఉత్తీర్ణత సాధించడం మాకు ఎంతో గర్వకారణమయ్యావు. భరత్ కుమార్ నీకు అభినందనములు. ఆ దేవుడి ఆశీస్సులు నీపై ఎల్లవేళలా ఉండాలని కోరుకుంటున్నాము. శేరిలింగంపల్లి నుండి అమెరికా టెక్సాస్ టెక్ యూనివర్సిటీ దాకా సాగిన భరత్ కుమార్ విజయ ప్రస్థానం తెలిసిన యూనివర్సిటీ ఫ్యాకల్టీ, విద్యార్థులు చేసిన హర్షద్వానాలతో ఆడిటోరియం మార్మోగింది. నాకు మార్గ నిర్దేశం చేసి సన్మార్గంలో నడిపిన అమ్మా నాన్నకు, నన్ను ప్రొఫెసర్ పల్లే రామారావు సార్ లాగా అవ్వాలని దైవసమానులైన డాక్టర్ రేఖ పల్లె రామారావు మేడం ఆశీర్వదిస్తూ ఆశీస్సులు అందించినందుకు, ప్రొఫెసర్ కల్లూరి సుబ్బారావు లాగా అవ్వాలని దైవసమానులైన డాక్టర్ కల్లూరి కామేశ్వరి దేవి మేడం ఆశీర్వదిస్తూ ఆశీస్సులు అందించినందుకు, ఉన్నతంగా తీర్చిదిద్దిన ప్రతిఒక్క నా ఉపాధ్యాయులకు పాదాభివందనములు ధన్యవాదములు అని భరత్ కుమార్ తెలియజేసినారు అని తండ్రి ఆంజనేయులు ఈ సందర్భంగా తెలిపారు. ఈ కార్యక్రమంలో వారితో పాటుగా రాష్ట్ర యువజన నాయకులు, రాన్స్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ మేనేజింగ్ డైరెక్టర్ రాగం అనిరుధ్ యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# లేడీస్ వెల్ఫేర్ అసోసియేషన్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం..



**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి సెప్టెంబర్ 1:** చందానగర్ హుడా కాలనీలో గత 20 సంవత్సరాలుగా వినాయక మండపం లేడీస్ వెల్ఫేర్ అసోసియేషన్ వారు వినాయక చవితి సందర్భంగా ప్రతి ఏటా అత్యంత వైభవంగా విశేష పూజలు చేయుచున్నారు ఈ సంవత్సరం కూడా గణేశుడిని స్థాపించి కుంకుమార్చన, ఇతర పూజలు నిర్వహించి ప్రజలందరూ సుఖ సంతోషాలతో వర్ధిల్లాలని మనస్ఫూర్తిగా పూజించి ఈ కార్యక్రమంలో భాగంగా సోమవారం నాడు స్వామివారి అందు అన్న ప్రసాదాలు నిర్వహించి దాదాపు 1000 మందికి అన్న ప్రసాదం అందించడం జరిగింది అన్నప్రసాదానికి విచ్చేసిన ప్రతి ఒక్కరికి అసోసియేషన్ వారు కృతజ్ఞతలు తెలిపారు ఈ కార్యక్రమంలో కుసుమ కుమారి, విజయ కుమారి, అలివేలు, కేరళ కుమారి సుజాత ఉమా యామిని తదితరులు పాల్గొన్నారు.

# నిజమైన ఉద్యమకారుల వేదిక తెలంగాణ జన సమితి

## ఖమ్మం జిల్లాలో టీజేఎస్ పార్టీలో చేరికల జోరు





**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం జిల్లా ముదిగొండ మండలం వన వారి కృష్ణాపురంలో పరికపల్లి ఎల్లయ్య గౌడ్ నాయకత్వంలో 10 కుటుంబాలు తెలంగాణ జన సమితిలో పార్టీలో చేరారు. ఈ చేరిక సందర్భంగా తెలంగాణ జన సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ఉమ్మడి ఖమ్మం జిల్లా ఇంచార్జ్ గోపగాని శంకర్రావు జిల్లా పార్టీ అడక్ కమిటీ ప్రధాన కార్యదర్శి బట్టు రాజేందర్ నాయక్ సమక్షంలో తెలంగాణ జన సమితి తీర్థం పుచ్చుకున్నారు. పార్టీలో చేరిన వారందరికీ గోపగాని శంకర్రావు పార్టీ కండవాలు కప్పి వారిని పార్టీలు ఆహ్వానించారు. త్వరలో మండలంలోని పలు గ్రామాల్లో పర్యటించి పార్టీ మండల కమిటీని ఏర్పాటు చేస్తామన్నారు. వచ్చే సోమవారం మండల తాసిల్దార్ కార్యాలయంలో అపరిచితంగా ప్రజా సమస్యల పరిష్కారానికి కోరుతూ పార్టీ తరఫున వినతిపత్రాలు అధికారులకు అందజేస్తాం తెలంగాణ ఉద్యమకారులు పలు సమస్యలతో సతమతమవుతున్న తరుణంలో ప్రొఫెసర్ కోదండరాం సారాధ్యంలో ముఖ్యమంత్రి కి విన్నవించి వాటి సాధన కోసం మా పార్టీ వంతు నా కృషి చేస్తాం అని చెప్పారు.

# ప్రజా సమస్యలు పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలం

## సిపిఎం జిల్లా కార్యదర్శి ఎండి జహంగీర్

### సమస్యలు పరిష్కరించాలనితహసిల్దార్ వినతిపత్రం



**అడ్డగూడూరు, అక్షిత ప్రతినిధి:** ప్రజా సమస్యలు పరిష్కరించడం లో ప్రభుత్వం విఫలమైందని యాదాద్రి భువనగిరి జిల్లా సిపిఎం కార్యదర్శి ఎండి జహంగీర్ అన్నారు. సోమవారం అడ్డగూడూరు తహసిల్దార్ కార్యాలయం ముందు సిపిఎం మండల కమిటీ ఆధ్వర్యంలో ధర్నా కార్యక్రమం నిర్వహించారు. అనంతరం అడ్డగూడూరు మండలంలోని ఉన్న సమస్యలను పరిష్కరించాలని తహశీల్దార్ శేషగిరిరావు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సిపిఎం జిల్లా కార్యదర్శి యం. డి జహంగీర్ మాట్లాడుతూ.. మండల కేంద్రంలో ప్రధానంగా ఉన్నటువంటి చౌళ్ల రామారం నుంచి గురిజాల వరకు వెళ్లే ప్రధాన రహదారి పనులను మధ్యంతరంగా బంద్ చేసి ప్రజలకు అసౌకర్యంగా ఎందుకు చేస్తున్నారో అధికారులు సమాధానం చెప్పాల్సిన అవసరం ఉందన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు మటూరి బాలరాజు,జిల్లా కమిటీ సభ్యులు బొల్లు యాదగిరి,సీపీఎం జిల్లా కమిటీ సభ్యులు గుండు వెంకటనర్స,సీపీఎం అడ్డగుడూర్ మండల కార్యదర్శి బుర్రు అనిల్ కుమార్, మండల కమిటీ సభ్యులు వళ్ళంబట్ల శ్రీనివాసరావు, శీలం శ్రీను,చిత్తలూరి మల్లయ్య,మాధను థామస్ తదితరులు పాల్గొన్నారు.

# అడ్డ గూడూరులో యూరియా కొరకు బారులు తీరిన రైతులు



**అడ్డగూడూరు అక్షిత ప్రతినిధి :** యాదాద్రి భువనగిరి జిల్లా అడ్డగూడూరు మండలం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘం వద్ద ఉదయం నుంచే యూరియా కోసం రైతులు బారులు తీరారు. గత వారం నుంచి యూరియా లేకపోవడంతో రైతులు చాలా ఇబ్బందులు పడుతున్నారు. మంగళవారం అడ్డ గూడూరు ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘానికి యూరియా రావడంతో ఒకేసారి వందల కొద్ది మంది రైతులు సహకార సంఘానికి తరలివచ్చారు. రైతులు ఎక్కువ మంది రావడంతో పోలీసుల బందోబస్తు నడుమ యూరియా పంపిణీ చేశారు. ఒక రైతుకు రెండు బస్తాల యూరియా ఇవ్వడం జరిగింది. వ్యవసాయ అధికారులు వివరాలను అడగగా యూరియా కొరత ఉండడంతో సంఘానికి 260 బస్తాలు వచ్చిందని ఒక రైతుకు రెండు బస్తాలు ఇస్తున్నామన్నారు. ఈ సందర్భంగా పలువురు రైతులు మాట్లాడుతూ.. ఒక్క రైతుకు రెండు బస్తాలు ఇవ్వడంపై సొసైటీ నిర్వాహకులపై రైతులు ఆగ్రహం వ్యక్తం చేశారు. కేవలం రెండు బస్తాల యూరియా ఎక్కడ సరిపోతుందని, సరిపోయినన్ని యూరియా బస్తాలు ఇవ్వాలని రైతులు డిమాండ్ చేశారు.

# ప్రజాధనం దుర్వినియోగం అయ్యిందా??

## చైల్డ్ వెల్ఫేర్ కమిటీల్లో నిధుల దుర్వినియోగంలో నిజమెంత

## విజిలెన్స్ నివేదికపై స్పందన ఏది? చట్టం ఏం చెబుతోంది

## ఎన్ని చోట్ల పనిచేస్తే అన్నిచోట్ల వేతనం చెల్లిస్తారా




Details of the Sittings Vs Payments of the Child Welfare Committee (CWC) for the year 2021, 2022 & 2023

| S No | Year | Name | Designation | HANUMAKONDA No of sittings | HANUMAKONDA Total amount | BHUPALPALLY No of sittings | BHUPALPALLY Total amount | No of Sittings claimed twice | Excess amount claimed | Remarks |
|---|---|---|---|---|---|---|---|---|---|---|
| 1 | 2021 | Shri A.Anil Chander Rao | Chairperson | 168 | 261000 | 0 | 0 | 0 | 0 | |
| 2 | | Shri P.Sudhakar | Member | 168 | 261000 | 33 | 49500 | 27 | 40500 | 27 sittings are claimed with same dates in both Districts. Only 6 Sittings are unique/ permissible. |
| 3 | | Shri K.Damoder | Member | 168 | 261000 | 33 | 49500 | 27 | 40500 | |
| 4 | | Shri Rajendra Prasad | Member | 168 | 261000 | 0 | 0 | 0 | 0 | |
| 5 | | Smt.P.Hymavathi | Member | 168 | 261000 | 0 | 0 | 0 | 0 | |
| | SUB TOTAL | | | 840 | 1305000 | 66 | 99000 | 54 | 81000 | |
| 1 | 2022 | Shri A.Anil Chander Rao | Chairperson | 240 | 410000 | 103 | 169500 | 103 | 169500 | Eligible sittings (20 sittingsx12 months = 240) claimed in Hanumakonda District. Hence, all the sittings for Bhupalpally District are claimed twice. |
| 2 | | Shri P.Sudhakar | Member | 240 | 410000 | 114 | 186000 | 114 | 186000 | |
| 3 | | Shri K.Damoder | Member | 240 | 410000 | 113 | 184500 | 113 | 184500 | |
| 4 | | Shri Rajendra Prasad | Member | 240 | 410000 | 107 | 175500 | 107 | 175500 | |
| 5 | | Smt.P.Hymavathi | Member | 240 | 410000 | 104 | 171000 | 104 | 171000 | |
| | SUB TOTAL | | | 1200 | 2050000 | 541 | 886500 | 541 | 886500 | |
| 1 | 2023 | Shri A.Anil Chander Rao | Chairperson | 240 | 480000 | 124 | 248000 | 124 | 248000 | Eligible sittings (20 sittingsx12 months = 240) claimed in Hanumakonda District. Hence, all the sittings for Bhupalpally District are claimed twice. |
| 2 | | Shri P.Sudhakar | Member | 240 | 480000 | 125 | 250000 | 125 | 250000 | |
| 3 | | Shri K.Damoder | Member | 240 | 480000 | 125 | 250000 | 125 | 250000 | |
| 4 | | Shri Rajendra Prasad | Member | 240 | 480000 | 125 | 250000 | 125 | 250000 | |
| 5 | | Smt.P.Hymavathi | Member | 240 | 480000 | 125 | 250000 | 125 | 250000 | |
| | SUB TOTAL | | | 1200 | 2400000 | 624 | 1248000 | 624 | 1248000 | |
| 1 | 2021-2023 | Shri A.Anil Chander Rao | Chairperson | 648 | 1151000 | 227 | 417500 | 227 | 417500 | Total an amount of Rs.22,15,500/- is claimed twice. |
| 2 | | Shri P.Sudhakar | Member | 648 | 1151000 | 272 | 485500 | 266 | 476500 | |
| 3 | | Shri K.Damoder | Member | 648 | 1151000 | 271 | 484000 | 265 | 475000 | |
| 4 | | Shri Rajendra Prasad | Member | 648 | 1151000 | 232 | 425500 | 232 | 425500 | |
| 5 | | Smt.P.Hymavathi | Member | 648 | 1151000 | 229 | 421000 | 229 | 421000 | |
| | GRAND TOTAL | | | 3240 | 5755000 | 1231 | 2233500 | 1219 | 2215500 | |

**వరంగల్, అక్షిత బ్యూరో:** తెలంగాణ రాష్ట్రంలో ఉమెన్ అండ్ చైల్డ్ వెల్ఫేర్ డిపార్ట్మెంట్లో 2021 నుంచి 2023 వరకు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ పర్సన్, సభ్యులు వారు పనిచేస్తున్న పనిలో భాగంగా నెలలో 20 సిట్టింగ్స్ ఉంటాయని జే జె ఆక్ట్ చెపుతున్నది. దానికిగాను వారికి ప్రభుత్వం సిట్టింగ్ ఛార్జీలు చెల్లిస్తుంది. అలా కాకుండా ఇంకా ఎక్కడైనా ప్రభుత్వం అదనపు బాధ్యతలు ఇచ్చి పని చేయమని ఆదేశాలు ఇచ్చినప్పుడు ఎక్కడ నైనా ఒక్క దగ్గర మాత్రమే సిట్టింగ్ ఛార్జీలు తీసుకోవాలనీ చట్టం చెప్పుతుంది కాని తెలంగాణలో నీ 33 జిల్లాలలో అత్యధికంగా చీటింగ్ చార్జెస్ క్లెయిమ్ చేసిన గణత హన్మకొండ సి డబ్ల్యుసి సబ్యులదని మిగతా జిల్లాల సీ డబ్ల్యు సి సభ్యులు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. ఈ అధిక మొత్తం 22,15,500 22 లక్షల 15 వేల ఐదు వందల రూపాయలు అదనంగా సిట్టింగ్ చార్జీలు ఎలా తీసుకుంటారని విజిలెన్స్ను ఆశ్రయించగా విజిలెన్స్ డిపార్టుమెంటు పూర్తిస్థాయిలో విచారణ జరిపి వారు అదనంగా తీసుకున్న 22 లక్షల 15,500 తిరిగి వసూలు చేసి వారి మీద చట్టపరమైన చర్యలు తీసుకోవాలని విచారణ నివేదిక ప్రభుత్వానికి సమర్పించిన తర్వాత కానీ సమాజానికి తెలియలేదు.

అయితే ఈ క్రమంలో ఉమ్మడి వరంగల్ జిల్లాలో పనిచేస్తున్న కమిటీ సభ్యులు భూపాలపల్లి జిల్లాలో కూడా అదనపు బాధ్యతలు నిర్వర్తించారు. అక్కడ పనిచేసినటువంటి చైర్ పర్సన్ ను పలు కారణాలవల్ల బాధ్యతల నుంచి తప్పించడంతో వీరిని ఇన్చార్జిలుగా నియమించారు. ఈ క్రమంలో హనుమకొండ,కు పూర్తిగా భూపాలపల్లి ఇన్చార్జిలుగా వ్యవహరిస్తున్న సభ్యులు పనిచేస్తున్న చోట ఇన్చార్జిగా ఉన్నచోట ఒకే రోజు రెండు దిక్కుల సిట్టింగ్ చార్జీలు క్లైమ్ చేసినట్లు వీరిపై అనుమానం వచ్చి స్థానిక వ్యక్తులు సంబంధిత శాఖ అధికారులకు మరియు విజిలెన్స్ వారికి ఫిర్యాదు చేయగా వీరి మీద ఎంక్వైరీ నిర్వహించారు.

ఈ సందర్భంలో ఎంక్వయిరీ అనంతరం వీరిపైన అదనంగా క్లెయిమ్ చేసుకున్న ఆధారాలు ఆయ శాఖ నుంచి బయటికి వచ్చాయి. అందులో ఎంతెంత క్లైమ్ చేసుకున్నారు. ఎన్ని సెట్టింగ్స్ ఎక్కడెక్కడ పాల్గొన్నారు. అలాగే రెండు చోట్ల ఎలా క్లెయిమ్ చేసుకున్నారనే విషయాలను ఆ శాఖ అధికారులు వెల్లడించారు. అయితే ఈ విధానం ఇలా ఉండగా ప్రభుత్వ నిఘావర్గాల విచారణలో ఉన్నందున గతం లో ఈ సిడబ్ల్యుసి సిటింగ్ చార్జీలను దాదాపుగా 11 నెలల నుండి సంబంధిత అధికారులు ఆపడం జరిగింది కానీ

ఈ మధ్యలో హనుమకొండ బాల రక్షాబంధన్ కోఆర్డినేటర్ గా బాధ్యతలు చేపట్టిన అవంతి అనతి కాలంలోనే పెండింగ్లో ఉన్న సిట్టింగ్ చార్జీలను ఇప్పించడంలో అనుమానాలు వ్యక్తమవుతున్నాయి అంతేకాకుండా ఈ సి డబ్ల్యూ సి విచారణ విషయము ప్రస్తుత బీఆర్సి కోఆర్డినేటర్ అవంతి దృష్టిలో కూడా ఉన్నప్పటికీ విచారణ జరుగుతున్న క్రమంలోనే వీరి నిర్ణీత సమయం అయిపోయినప్పటికీ విచారణలో విషయాలు బయటకు రాకముందే వారు ఇన్చార్జిగా పనిచేస్తున్న క్లయములను కూడా సదరు పి ఆర్ బి వారికి చెల్లించినట్లు తెలుస్తుంది.

ప్రభుత్వం విచారణ చేస్తున్న సందర్భంలో ఇన్చార్జిలుగా ఉన్నవారికి విచారణ పూర్తిగాకముందే అధికారి సిటింగ్ చార్జీలు చెల్లించడం పై సర్వత్రా అనుమానాలు వ్యక్తమవుతున్నాయి. ఒక్కో సభ్యుని పైన నాలుగు లక్షల పైన అదనంగా క్లైములు తీసుకున్నట్లు నిర్ధారణ అయ్యే క్రమంలో వారి నుంచి ఆర్ఆర్ ఆక్ట్ ప్రకారం అదనంగా తీసుకున్న డబ్బులను రికవర్ చేస్తూ వారి పైన చట్టరీత్యా చర్యలు తీసుకోవలసిన అధికారి వారికి అదనంగా క్లైములు చెల్లించడం పట్ల ఎవరి వాటా ఎంత అనేది అనుమానాస్పదంగా గోచరిస్తున్నది. ఇటువంటి సందర్భంలో రాష్ట్రంలో జరిగిన ఆర్థిక దోపిడి పై పూర్తిస్థాయి విచారణ జరిపించి వారి నుంచి రెవెన్యూ రికవరీ ఆక్ట్ ప్రకారం డబ్బులు రికవరీ చేసి చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని భవిష్యత్తులో ఇటువంటి పొరపాట్లు జరగకుండా ఆయా శాఖ అధికారులకు పటిష్టమైన ఆదేశాలు జారీ చేయాలని ఇందులో అధికారులు ఉంటే వారిపై కూడా చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సమాజ హితులు కోరుతున్నారు.

ఇదే విషయమై బాల రక్షా భవన్ ప్రస్తుత కోఆర్డినేటర్ అవంతిని (అక్షిత జాతీయ తెలుగు దినపత్రిక) చరవాణి ద్వారా సంప్రదిస్తే స్పందించలేదు.

ఆరోపణలు ఎదుర్కొంటున్న హనుమకొండ చైర్పర్సన్ అన్నమనేని అనిల్ చందర్రావు, సభ్యుడు డాక్టర్ పరికి సుధాకర్ లను (అక్షిత వరంగల్ బ్యూరో చీఫ్) చరవాణి ద్వారా సంప్రదించగా వారు స్పందిస్తూ తామేమి అధిక క్లైములు పెట్టుకోలేదని అదనంగా డబ్బులు ఏమి తీసుకోలేదని తాము చేసిన పనికి మాత్రమే బిల్లులు తీసుకున్నామని తెలిపారు.తాము అదనంగా చేసిన పనికి మాత్రమే అక్కడి జిల్లా కలెక్టర్ జిల్లా సంక్షేమ అధికారి సంబంధిత శాఖ అధికారులు ఆపరేషన్ ముస్కాన్ ఇతర కార్యక్రమాల్లో సేవలందించినందుకు తాము పెట్టిన రవాణా,భోజన ఖర్చులకు మాత్రమే వారి అనుమతితో బిల్లులు పెట్టుకున్నామని అవి మాత్రమే తీసుకున్నామని భూపాలపల్లికి ఇన్చార్జిగా పనిచేసిన హనుమకొండ చైల్డ్ వెల్ఫేర్ కమిటీ తెలిపింది. ఒకవేళ తాము తప్పు చేసినట్లయితే తాము తీసుకున్న డబ్బులు చెల్లించింది అధికారులే అని తాము పనిచేసేది హనుమకొండ జిల్లా అని భూపాలపల్లి అధికారులకు కూడా తెలుసునని అధికారులు తమ సేవలకు చెల్లించిన డబ్బు తాము అక్రమంగా తీసుకున్నట్లు ఎలా అవుతుందని వారు అంటున్నారు. ప్రస్తుతానికి గత ఆరు మాసాల నుండి రెండు చోట్ల పనిచేస్తున్న అదనపు చెల్లింపులు చేయడం లేదని సదరు కమిటీ సభ్యులు పేర్కొన్నారు. ఇది ఇలా ఉంటే రాష్ట్రవ్యాప్తంగా ఉన్నటువంటి మరికొన్ని జిల్లాల్లో సైతం టీఏ,డీఏ,లు అదనంగా చెల్లించినట్లుగా ఆరోపణలు వస్తున్నాయి. వీటిపట్ల కూడా విచారణ కొనసాగుతుంది. ఒకవేళ వీటిలో నిధుల దుర్వినియోగం జరిగితే అది అధికారులా,లేదా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ సభ్యుల అనే విషయాలను న్యాయవిచారణ చేసి సత్వరమే పరిష్కార మార్గాలు కనుగొని కొత్త కమిటీలు రాకముందే ఈ విషయం పట్ల న్యాయ విచారణ పూర్తి కావాలని సామాన్య పౌరులు కోరుతున్నారు.

# అంగన్వాడి కేంద్రంలో పోషకాహార వారోత్సవాలు

## అందరూ ఆరోగ్యంగా ఉన్నప్పుడే దేశం అభివృద్ధి చెందుతుంది" - రమాదేవి

**వనపర్తి అక్షర ప్రతినిధి :** వనపర్తి జిల్లా పెద్దమందడి మండలం అల్వాల గ్రామంలోనీ అంగన్వాడీ కేంద్రంలో సోమవారం పోషకాహార వారోత్సవాలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో గర్భిణీ స్త్రీలు, పాలిచ్చే తల్లులు, 0 నుంచి 5 సంవత్సరాల చిన్నారులు, 15 నుంచి 45 సంవత్సరాల మహిళలు పాల్గొన్నారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్ రమాదేవి మాట్లాడుతూ, మహిళలు రక్తహీనతకు ఎక్కువగా గురయ్యే అవకాశం ఉందని తెలిపారు. అందువల్ల



పోషకాలు సమృద్ధిగా లభించే ఆహారం తప్పనిసరిగా తీసుకోవాలని సూచించారు. "ప్రతి ఒక్కరూ ఆరోగ్యంగా ఉంటేనే భారతదేశం అభివృద్ధి సాధిస్తుంది" అని రమాదేవి అన్నారు.

# పంచాయతీ రాజ్ చట్టానికి తిలోదకాలు

**అక్రమ నిర్మాణాలకు ఇంటి నెంబర్లు**

**2023 లో మొదలైన జి ప్లస్ టు భవనానికి 2016 నుండి ఆన్లైన్లో పన్ను చెల్లింపులు ప్రత్యక్షం**

**మాకు తెలియదంటే మాకు తెలియదని బుకాయిస్తున్న పంచాయతీ కార్యదర్శులు**



**భద్రాద్రి కొత్తగూడెం / అక్షిత ప్రతినిధి:** ఏజెన్సీ ప్రాంతమైన భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలో అనుమతులు లేకుండా యథేచ్ఛగా జి ప్లస్ టు నిర్మాణాలు సాగిస్తున్నారు. మారుమూల పల్లెల్లో సైతం అనుమతి లేని బహుళ అంతస్థుల నిర్మాణాలు జోరందుకున్నాయి. అడ్డగోలు నిర్మాణాలు కొనసాగిస్తున్నా మండల పరిషత్ అధికారులు పట్టనట్టే వ్యవహరిస్తున్నారు. కొంతమంది ప్రభుత్వ అధికారులకు మామూళ్లు సమర్పిస్తే ఇష్టానుసారంగా నిర్మాణాలు చేపట్టినా పట్టించుకోరన్న ఆరోపణలు వినిపిస్తున్నాయి. దీనికి తగ్గట్లే అక్రమ నిర్మాణాల జోలికి వెళ్లకుండా అధికారులు చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నారు. భద్రాద్రి కొత్తగూడెం జిల్లా టేకులపల్లి మండలంలోని మారుమూల గ్రామమైన బోడు గ్రామంలో నిబంధనలను ఖాతరు చేయని ఇద్దరు వ్యాపారులు బహుళ అంతస్థుల భవనాలను అనుమతులు పొందకుండానే నిర్మిస్తున్నారు. దీంతో పన్ను రూపంలో ప్రభుత్వానికి రావలసిన లక్షలాది రూపాయల ఆదాయానికి గండి పడుతోంది. అధికారులకు మామూళ్లు ఇవ్వడం వల్లే వారు పట్టించుకోవడం లేదన్న ఆరోపణలు ఉన్నాయి. గ్రామ పంచాయతీ పరిధిలో నిబంధనలకు విరుద్ధంగా బహుళ అంతస్థుల భవనాలు నిర్మిస్తున్నా అక్రమ నిర్మాణాలపై రెవెన్యూ, పంచాయతీ రాజ్ అధికారులు నిమ్మకు నీరెత్తినట్లు చూస్తున్నారు. ఏజెన్సీ ప్రాంతాల్లో 1/70, ఎల్.టి.ఆర్ చట్టాలకు విరుద్ధంగా భూములు కొనుగోలు చేయడమే కాకుండా అందులో బహుళ అంతస్థుల నిర్మాణాలు చేపట్టినా పట్టించుకునే నాథుడే లేకుండా పోయాడు. దీనికి పంచాయితీ కార్యదర్శుల అవినీతి తోడై అనర్హులైన గిరిజనేతరులు నిర్మిస్తున్న జి ప్లస్ టు భవనానికి ఇంటి నెంబరు సైతం కేటాయించారు.

**అడిగేవారు లేక యథేచ్ఛగా అక్రమ నిర్మాణాలు**

టేకులపల్లి మండలం బోడు గ్రామంలో వడ్డీ వ్యాపారులైన ఇద్దరు అన్నదమ్ములలో ఒకరు గ్రామ పంచాయితీ కార్యాలయ భవనానికి ఆనుకుని గ్రామ పంచాయతీ స్థలాన్ని సైతం కొంతమేర ఆక్రమించి మరీ జి ప్లస్ టు భవన నిర్మాణం చేపట్టగా మరొకరు అదే గ్రామంలో గ్రామ పంచాయితీ కార్యాలయానికి ఫర్లాంగు దూరంలో అనుమతులు లేకుండా భారీ భవన నిర్మాణం చేపట్టాడు. ఈ రెండు భారీ భవనాలకు ఎలాంటి అనుమతులు లేకపోవడమే కాకుండా ఏజెన్సీ ప్రాంతంలోని 1/70 నిబంధనలకు విరుద్ధంగా అదే గ్రామానికి చెందిన గిరిజనేతరుల నుండి స్థలాన్ని అతి తక్కువ రేటుకు కొనుగోలు చేసినట్లు తెలుస్తోంది. అగ్ర వర్ణానికి చెందిన వారు కావడంతో పాటు ఇద్దరు అన్నదమ్ములు వడ్డీ




వ్యాపారులు కావడం దీనికి తోడు ఇద్దరు అన్నదమ్ములలో ఒకరు గ్రామ పంచాయితీలో వార్డు మెంబరు కూడా కావడంతో సామాజికంగా, ఆర్థికంగా, రాజకీయంగానూ వీరికి ఎదురు లేకుండా పంచాయితీ పరిధిలో వీరు ఆడిందే ఆట పాడిందే పాట తరహాలో పరిస్థితి తయారైంది. నిర్మాణానికి అడ్డుగా ఉందని గ్రామ పంచాయతీ భవనం యొక్క సన్సెడ్ ను కొంతమేర ధ్వంసం చేసి మరీ ఈ భారీ భవంతిని నిర్మిస్తున్నారని, గ్రామ పంచాయితీలో నీటి సరఫరా కోసం నిర్మించిన వాటర్ ట్యాంకు నింపడానికి, తిరిగి గ్రామంలోకి వెళ్ళే రెండు పైప్ లైన్లు కూడా ఈ భారీ భవనం క్రిందనే ఉన్నాయని పేరు చెప్పడానికి ఇష్టపడని గ్రామస్తుడొకరు అక్షిత న్యూస్ కు తెలిపారు.

**ఇంటి నెంబర్లిచ్చి మాకేం తెలియదంటూ బుకాయింపు**

ఎలాంటి అనుమతులు లేకుండా భారీ స్థాయిలో రెండు భవనాలు నిర్మిస్తున్నా స్థానిక గ్రామ పంచాయతీ కార్యదర్శి మాత్రం ఉలుకు పలుకు లేకుండా చూసి చూడనట్లు వ్యవహరిస్తున్నాడు. అంతే కాకుండా 2023 లో నిర్మాణం చేపట్టిన ఈ రెండు భవనాలకు 2016



నుండి పన్ను చెల్లిస్తున్నట్లు పంచాయితీ రాజ్ శాఖ వారి వెబ్ సైట్లో నమోదు చేయడం గమనార్హం. బోడు గ్రామంలోని గ్రామ పంచాయితీ కార్యాలయం ప్రక్కన ఉన్న స్థలం అదే గ్రామానికి చెందిన గిరిజనేతరులకు సంబంధించినది. 2020 సంవత్సరం వరకు కూడా ఈ స్థలంలో ఎలాంటి నిర్మాణం లేదు. సదరు భారీ భవన నిర్మాణం చేస్తున్న వ్యక్తి ఈ స్థలాన్ని కొనుగోలు చేయక ముందు ఈ స్థలాన్ని గడ్డివాము కొరకు ఉపయోగించేవారు. దీనికి ముందు గాని తరువాత గాని 2023 వరకు ఎలాంటి నిర్మాణాలు లేవు. కానీ 2016 నుండే పన్నులు వసూలు చేసినట్లు ఆన్లైన్ చూపించడం విశేషం. దీనిపై గతంలో పని చేసిన పంచాయితీ కార్యదర్శి రేళ్ళ బాలకృష్ణ ను ఈ విషయమై వివరణ కోరగా తనకేమీ సంబంధం లేదని నేను బోడు గ్రామంలో పనిచేసిన కాలంలో ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని తెలిపారు. మీ హయంలోనే నిర్మాణాలు ప్రారంభిస్తున్నప్పుడు ఎలాంటి చర్యలు తీసుకున్నారన్న ప్రశ్నకు సమాధానం దాటవేసి తనకేమీ తెలియదని ముక్తాయించారు. ప్రస్తుతం బోడు గ్రామ పంచాయితీ కార్యదర్శిగా విధులు నిర్వహిస్తున్న లక్ష్మణ్ కూడా గ్రామంలో నిర్మిస్తున్న భారీ భవనాలకు ఎలాంటి అనుమతులు లేవని చెప్తూనే, తాను ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని పునరుద్ఘాటించారు. కాని పంచాయితీ రాజ్ శాఖ వారి వెబ్ సైట్లో ఇంటి నంబరు 1- 126 ఇంటి నంబరు తేరాల రమేష్ బాబు పేరుతో నమోదు కాబడి, 2016 సంవత్సరం నుండి పన్ను చెల్లింపులు జరుపుతున్నట్లు బుక్ నంబరు, రశీదు నెంబర్లతో సహా దర్శనమిస్తున్నాయి. అంతేకాకుండా ఇతని అన్న తేరాల రాజేశ్వర రావు కు కూడా అండర్ కన్స్ట్రక్షన్ కింద ఇంటి పన్ను మంజూరైనట్లు తెలుస్తోంది. సామాన్య ప్రజలు ఇంటి నెంబరు కోసం సర్పంచ్, పంచాయితీ కార్యదర్శుల చుట్టూ ప్రదక్షిణలు చేసినా రాని ఇంటి పన్ను బడా బాబులకు మాత్రం ప్రభుత్వ నిబంధనలు తోసిరాజని ఆన్లైన్లో సైతం నమోదు అవుతున్నాయి. అందుకే పంచాయితీ రాజ్ శాఖ అధికారులకు ఎలాంటి ముడుపులు అందకుండానే ఇంత ఘనకార్యం చేశారా అంటే సమాధానం వెతకాల్సిన అవసరం లేదేమో.

## ప్రజావాణి దరఖాస్తులను త్వరితగతిన పరిష్కరించాలి



**సూర్యాపేట టౌన్, సెప్టెంబర్ 01, అక్షిత న్యూస్:** ప్రజల నుంచి అర్జీలను స్వీకరించిన అనంతరం సంబంధిత అధికారులు వాటిని పరిశీలించి అర్హతమేర త్వరితగతిన పరిష్కరించాలని కలెక్టర్ తేజస్ నందలాల్ పవార్ అన్నారు. సోమవారం కలెక్టరేట్ కార్యాలయంలో గ్రీవెన్స్ డే సందర్భంగా ప్రజల నుంచి అర్జీలను స్వీకరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ..... దరఖాస్తులను పెండింగ్ లో లేకుండా చూడాలన్నారు. భూములకు సంబంధించి 41 ఫిర్యాదులు, ఎంపీడీవోలకు 13,మున్సిపల్ కమిషనర్లకి 8, ఇతర అధికారులకు 14 ఫిర్యాదులు ,మొత్తం 76 ఫిర్యాదులు వచ్చాయి .వీటన్నింటిని సంబంధిత శాఖల అధికారులకు పంపడం జరిగిందని, జాగ్రత్తగా అన్నిటిని పరిశీలించి జాప్యం లేకుండా వేగంగా పరిష్కరించేందుకు అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ సూచించారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ పిడి వివి అప్పారావు, డిపి ఓ యాదగిరి, డి ఏ ఓ శ్రీధర్ రెడ్డి, డి సీ ఓ పద్మ, డి ఈ ఓ అశోక్, డి ఎం హెచ్ ఓ చంద్రశేఖర్, డి ఎస్ ఓ మోహన్ బాబు,ఈ డి ఎస్ సీ కార్పొరేషన్ శ్రీనివాస్ నాయక్, సంక్షేమ అధికారులు శంకర్, దయానందరాణి,పరిపాలన అధికారి సుదర్శన్ రెడ్డి, సూపరిండెంట్లు సాయి గౌడ్,సంతోష్ కిరణ్, శ్రీనివాసరాజ్, శ్రీలత రెడ్డి,అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

## మందుబాబులకు అడ్డాగా మండల విద్యాశాఖ కార్యాలయం




**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి:** నేరేడుచర్ల మండల కేంద్రంలోని మండల విద్యాశాఖ కార్యాలయం ఆవరణ మందుబాబులకు అడ్డాగా మారింది. కార్యాలయానికి రక్షణ గోడ లేకపోవడం తో మందుబాబులు యదేచ్ఛగా రాత్రి వేళల్లో, సెలవు దినాల్లో తమ ఆవాసంగా ఏర్పాటు చేసుకొని, తాగిన బాటిలతో,తెచ్చుకున్న తినుబండారాలతో చిందరవందర చేసి,వెళుతూ వస్తున్నారు.

ఆగష్టు 31న ఆదివారం కావడంతో మందుబాబుల సొంత అడ్డాగా మారిపోయింది.

ఈ కార్యాలయానికి అనుకొని పోలీస్ క్వార్టర్స్ కూత వేటు దూరంలో పోలీస్ స్టేషన్ ఉన్న మందుబాబులు డోంట్ కేర్ అన్నట్లుగా వ్యవహరిస్తూ వస్తున్నారు. సోమవారం ఉదయం కార్యాలయం తెరిచేందుకు వచ్చిన సిబ్బంది తరచూ ఇలా ఉండడంతో మండల ఎంఈఓ పోలీస్ అధికారికి ఫిర్యాదు చేశారు. ప్రభుత్వం మందుబాబుల కోసం నిర్ణీత స్థలాలు ఏర్పాటు చేసినప్పటికీ ఇదేచ్ఛగా ఎక్కడపడితే అక్కడ ముఖ్యంగా ప్రభుత్వ పాఠశాలలు, కళాశాలలు,కార్యాలయాలు, ఇతర ప్రైవేట్ ప్రాంతాలలో ఇలాంటి తంతు నడపకుండా చూడాలని ప్రజలు కోరుతున్నారు.



## మక్తా హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో అన్నదాన కార్యక్రమం..

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి..** మియాపూర్ డివిజన్ పరిధిలోని మక్తా గ్రామంలో 1983 నుండి ప్రారంభం అయిన విఘ్నేశ్వర స్వామి నవరాత్రుల ఉత్సవాలని మక్తా యూత్ అసోసియేషన్ సభ్యులు ప్రతి సంవత్సరం వేడుకగా గణపతి నవరాత్రుల ఉత్సవాలు జరుపుతూ వస్తున్న పరంపరలో సోమవారం రోజున మక్తా లో గణేశుని మండపం వద్ద మహా అన్నదాన కార్యక్రమం ను నిర్వహించారు. అన్న వితరణ దాత శ్రీ కనక దుర్గా కాళీ మాతా ఆలయ ప్రధాన అర్చకులు మాన్య సందీప్ మహరాజ్ చే అన్నదానంను నిర్వహించారు. అనంతరం నిర్వాహకులు, సందీప్ మహరాజ్, శ్రావణ్ నాయుడు



లను శాలువా లతో సత్కరించి స్వామి వారి ఆశీస్సులు వారి కుటుంబ సభ్యులకు ఉండాలి ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో దయానంద్ ముదిరాజ్, గణేశ్ ముదిరాజ్, తండ రాము గౌడ్, జజేరావ్ శ్రీనివాస్, కొంచె శివరాజ్, జర్నలిస్ట్ రాజు, రాము తదితరులు పాల్గొన్నారు.

## రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలని డిమాండ్

**బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్**



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** కాంగ్రెస్ ప్రభుత్వం అర్హులైన యువతకు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి రుణాల కోసం ఎస్సీ, ఎస్టీ, బిసి, మైనార్టీ, క్రిష్టియన్, యంబిసి, ఈడబ్లూఎస్ వర్గాల నుంచి దరఖాస్తు చేసుకున్న వారికి రాజీవ్ యువ వికాసం పథకం అమలు చేయాలని బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు ఏర్పుల మహేష్ డిమాండ్ చేశారు. కొమురవెల్లి మండలం నుంచి 1015 దరఖాస్తులు చేసుకున్న ఇప్పటి వరకు ఒక రూపాయి కూడా విడుదల చేయకపోవడం విడ్డూరంగా ఉందన్నారు. కేటగిరి వారీగా విభజించి యువతకు, నిరుద్యోగులకు స్వయం ఉపాధి రుణాలు 50 వేల నుంచి 4 లక్షల వరకు రాయితీ రుణాలను ఎస్సీ, ఎస్టీ, ఈబిసి, యంబిసి, మైనార్టీ, ఈడబ్లూఎస్, క్రిష్టియన్, వర్గాలకు మోసపూరితమైన హామీ ఇచ్చి మర్చిపోయారు అని విమర్శించారు. రాజీవ్ యువ వికాసం పథకం రుణాలు అందజేయడం అప్పుడూ, ఇప్పుడూ అంటూ ఆర్భాటాలు చేయడం తప్ప అమలు చేయడం లేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పాటు అయిన వెంటనే యూత్ కమిషన్ ఏర్పాటు చేసి 10 లక్షల వరకు వడ్డీ లేని రుణాలు ఇస్తామని హామీ ఇచ్చారు.అని,నిరుద్యోగ యువతకు కూడా 4,000 నిరుద్యోగ భృతి ఇవ్వలేని అసమర్థత పాలన చేస్తున్నారు అని గుర్తు చేశారు. ఈ కార్యక్రమంలో చదరపల్లి నర్సింగరావు, గజ్జె వెంకటేష్, నవీన్, నరేందర్ తదితరులు పాల్గొన్నారు.

## పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మహా అన్నదానం

**సుమారు 1000 మంది భక్తులు హాజరు**



**ఖమ్మం/అక్షిత బ్యూరో :** ఖమ్మం నగరంలోని శాంతినగర్ ఏరియాలో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ వారిచే నిర్వహించబడుతున్న శ్రీ గణేష్ ఉత్సవాల్లో భాగంగా సమాజ సేవకులు పల్లా కిరణ్ కుమార్ ఆధ్వర్యంలో మహా అన్నదాన కార్యక్రమం నిర్వహించారు.పల్లా కిరణ్ స్వయంగా పాల్గొని అన్న ప్రసాద వితరణను ప్రారంభించారు.ఈ సందర్భంగా పల్లా కిరణ్ మాట్లాడుతూ అన్నదానం చేయడం నాకు ఎంతగానో ఇష్టమన్నారు. అన్నదాన కార్యక్రమంలో పెద్దఎత్తున పాల్గొని అన్నప్రసాదాలు స్వీకరించడం నాకు ఎంతగానో సంతోషాన్ని కలిగించిందన్నారు.ఈ అన్నదాన కార్యక్రమంలో సుమారు 1000 మంది భక్తులకు అన్న ప్రసాద వితరణ నిర్వహించారు.ఈ కార్యక్రమంలో శ్రీ సాయి గణేష్ ఉత్సవ కమిటీ సభ్యులు ముఖ్యులు తదితరులు పాల్గొని విజయవంతం చేశారు.

## ఖమ్మం ఐడిఓసి వద్ద టిజిఇజెఎసి ఆధ్వర్యంలో

# పెన్షన్ విద్రోహ దినోత్సవం

**ఖమ్మం/అక్షిత బ్యూరో :** 2025 సెప్టెంబర్ 1 న తెలంగాణ ప్రభుత్వ ఉద్యోగుల జాయింట్ యాక్షన్ కమిటీ (టిజిఇజెఎసి) ఆధ్వర్యంలో ఖమ్మం జిల్లాలోని ఇంటిగ్రేటెడ్ డిస్ట్రిక్ట్ ఆఫీసెస్ కాంప్లెక్స్ (ఐడిఓసి) వద్ద పెన్షన్ విద్రోహ దినోత్సవం కార్యక్రమానికి ఉద్యోగులు పెద్ద ఎత్తున తరలివచ్చారు.

ఈ కార్యక్రమంలో జిల్లా వ్యాప్తంగా గెజిటెడ్ నాన్–గెజిటెడ్ ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు పెద్ద సంఖ్యలో పాల్గొని కాంట్రిబ్యూటరీ పెన్షన్ స్కీమ్ (సిపిఎస్) రద్దు చేసి పాత పెన్షన్ స్కీమ్ (ఓపిఎస్) పునరుద్ధరణకు డిమాండ్ చేశారు.నిరసనకారులు సిపిఎస్‌కు వ్యతిరేకంగా నినాదాలు చేస్తూ కొత్త పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను తెలియజేశారు. టిజిఇజెఎసి చైర్మన్ గుంటుపల్లి శ్రీనివాసరావు మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు వెంటనే పాత పెన్షన్ విధానాన్ని పునరుద్ధరించాలని డిమాండ్ చేశారు. కొత్త పెన్షన్ విధానం వల్ల ఉద్యోగులు పెన్షనర్లు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని ప్రభుత్వం వెంటనే ఈ సమస్యలను పరిష్కరించాలని ఆయన అన్నారు.ప్రభుత్వం తమ హామీలను అమలు చేయకపోతే రాష్ట్ర జేఏసి కమిటీ రూపొందించిన కార్యాచరణ మేరకు ఉద్యోగులు ఉద్యమ బాట పట్టి ఉద్యమాన్ని మరింత తీవ్రతరం చేస్తారని



గుంటుపల్లి శ్రీనివాసరావు



హెచ్చరించారు.ఉద్యోగులు ఉపాధ్యాయులు పెన్షనర్లు తమ న్యాయమైన పెన్షన్ హక్కుల కోసం కొనసాగుతున్న ఈ ఉద్యమానికి మద్దతు ఇచ్చి, దీనిని విజయవంతం చేయాలని టిజిఇజెఎసి నాయకులు విజ్ఞప్తి చేశారు.ఈ కార్యక్రమంలో టిజిఓ సెక్రటరీ మోదుగు వేలాద్రి రెవిన్యూ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు తుంబూరు సునీల్ రెడ్డి పంచాయతీరాజ్ ఉద్యోగుల సంఘం నాయకుడు మల్లెల రవీంద్ర ప్రసాద్ యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి పారుపల్లి నాగేశ్వరరావు అధ్యక్షులు రంజాన్ తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షులు కళ్యాణం కృష్ణయ్య, కార్యదర్శి సుబ్బయ్య ఫణి రాజ్ స్టేట్ గవర్నమెంట్ పెన్షనర్స్ అసోసియేషన్ అధ్యక్షులు పరిశ పుల్లయ్య రవి కుమార్ ఆల్ పెన్షనర్స్ యూనియన్ ప్రధాన కార్యదర్శి కళ్యాణం నాగేశ్వరరావు కార్యదర్శి బి గోపీచంద్ టిఎన్జీవోస్ యూనియన్ జిల్లా కార్యదర్శి కొణిదెన శ్రీనివాస్ టీఎన్జీవోస్ రాష్ట్ర కార్యదర్శిలు జెడ్ ఎస్ జైపాల్ గంగవరపు బాలకృష్ణ టీజీవో హౌస్ బిల్లింగ్ సొసైటీ కార్యదర్శి డాక్టర్ పి విజయ్ కుమార్ జిల్లా ట్రెజరర్ శేషు ప్రసాద్ జిల్లా కార్యవర్గ సభ్యులు మల్లెల రవీంద్ర ప్రసాద్ సూరంపల్లి రాంబాబు శ్రీనివాసరావు మధు పంచాయతీరాజ్ మినిస్టర్ సంఘం జిల్లా అధ్యక్షులు ఎం రాజేష్ ఖమ్మం జిల్లా సిపిఎస్ ఉద్యోగుల సంఘం అధ్యక్షులు చంద్రకంటి శశిధర్ ఏపీటీఎఫ్ రాష్ట్ర బాధ్యులు విజయ్ జిల్లా బాధ్యులు నాగేశ్వరరావు వెంగళరావు మనోహర్ రాజు టీఎన్జీవో మాజీ అధ్యక్షులు పొట్ట పెంజర రామయ్య టీఎన్జీవో జిల్లా ట్రెజరర్ వెంకన్న జిల్లా కార్యవర్గ సభ్యులు తాళ్లూరి శ్రీకాంత్ దుర్గాప్రసాద్ ఎర్ర రమేష్ పెద్దినేని రాధాకృష్ణ మహిళా నాయకురాలు లలిత కుమారి రాధారెడ్డి విజయ సుమారుగా 300 మంది ఉద్యోగులు ఈ విద్రోహ దినంలో పాల్గొన్నారు.

## విద్యార్థిని విద్యార్థులకు పోలీసు చట్టాల గురించి అవగాహన



**కొమురవెల్లి అక్షిత న్యూస్:** నాగపురి జిల్లా పరిషత్ హై స్కూల్ విద్యార్థినీ విద్యార్థులకు మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, సైబర్ నేరాల గురించి, గుడ్ టచ్ బాడ్ టచ్, గంజాయి ఇతర మత్తు పదార్థాలు, ఈవిటీజింగ్ నూతన చట్టాల గురించి అవగాహన కల్పించిన కొమురవెల్లి ఎస్ఐ రాజు, హుస్నాబాద్ షీటీమ్ బృందం.అపరిచిత వ్యక్తుల మాటలు నమ్మి మోసపోయి జీవితాలునాశనంచేసుకోవద్దు.ఎవరైనా వేధిస్తే వెంటనే డయల్ 100 కు లేదా పోలీసులకు సమాచారం అందించాలి.సైబర్ నేరాల పట్ల మీరు మీ కుటుంబ సభ్యులు అప్రమత్తంగా ఉండాలి.

కొమురవెల్లి ఎస్ఐ రాజు మాట్లాడుతూకమ్యూనిటీ పోలీసింగ్ లో భాగంగా మహిళల రక్షణకు పోలీస్ కమిషనర్ మేడమ్ ఆదేశానుసారం ప్రత్యేక షెడ్యూల్లో భాగంగాసోమవారం కార్యక్రమం నిర్వహించడం జరిగింది అని అన్నారు.సోషల్ మీడియా, మహిళల రక్షణకు ఉన్న చట్టాల గురించి, మానవ అక్రమరవాణా,బాల్యవివాహాలు, బాల కార్మికుల పనిచేసే చోట వేధింపులు,గుడ్ టచ్ బాడ్ టచ్, ట్రాఫిక్ నిబంధనలు రోడ్డు నిబంధనలు, సైబర్ నేరాలు సైబర్ బెదిరింపులు, మైనర్ డ్రైవింగ్,అపరిచిత వ్యక్తుల పట్ల ఉండవలసిన జాగ్రత్త చర్యలు తదితర అంశాల గురించి అవగాహన కల్పించడం జరిగింది.ఎవరన్నా అవహేళనచేసినట్లుమాట్లాడినా అసభ్యకరంగా మాట్లాడిన ఇలాంటివేధింపులకుగురిచేసిన వెంటనే డయల్ 100, లేదా సిద్దిపేట షీటీమ్ నెంబర్ 8712667434 కాల్ చేసి సమాచారం అందించాలని సూచించారు. సమాచార అందించిన వారి పేర్లు గోప్యంగా ఉంచడం జరుగుతుందన్నారు.

ఈ కార్యక్రమంలో స్కూల్ హెడ్మాస్టర్ అంజయ్య, మరియు ఉపాధ్యాయులు, హుస్నాబాద్ షీటీమ్ బృందం, ఏఎస్ఐ సదయ్య , మహిళా కానిస్టేబుళ్లు ప్రశాంతి, స్వప్న, కానిస్టేబుల్ కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

## యూరియా సరఫరాలో

# ప్రభుత్వం పూర్తిగా వైఫల్యం

**యూరియా కొరతతో రైతులు ఇబ్బందులు, ప్రభుత్వం యుద్ధ ప్రాతిపదికన యూరియాను సరఫరా చేయాలి**

**కర్ణం నరసయ్య**



**నేరేడుచర్ల అక్షిత ప్రతినిధి:** యూరియా కొరతతో రైతులు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారని,యూరియా సరఫరా చేయడంలో ప్రభుత్వం పూర్తిగా వైపల్యం చెందిందని బిఆర్ఎస్ నాయకులు, బక్కయ్య గూడెం మాజీ ఉప సర్పంచ్ కర్ణం నర్సయ్య ఆరోపించారు. సోమవారం నాడు విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సూర్యాపేట జిల్లా, నేరేడుచర్ల మండల పరిధిలోని పిఎసిఎస్ సొసైటీలో యూరియా కోసం రైతులు బారులు తీరుతున్నారని అన్నారు. లైన్లో ఉన్న రైతులకు కావలసిన యూరియా అందించకుండా,మొక్కుబడిగా ఇస్తూ, చేతులు దులుపుకుంటున్నారని, వ్యవసాయ అధికారులు యూరియా పై అవగాహన కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని తెలిపారు. మొదటి నుండి ఇబ్బందులు వస్తాయని తెలిసి కూడా ప్రభుత్వం సరైన దిశా నిర్దేశం చేయకపోవడం దారుణం అన్నారు. ఇప్పటికైనా రైతులు ఇబ్బందులు పడకుండా ప్రభుత్వం సత్వర చర్యలు తీసుకొని, యుద్ధ ప్రాతిపదికన యూరియాను అందించే విధంగా చర్యలు తీసుకోవాలని కోరారు. లేనిపక్షంలో రైతుల ఉసురు తగులుతుందని ప్రభుత్వానికి హెచ్చరించారు.